

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

23-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 173 పేజీలు : 10+4 వెల : 8.00



అమెరికాలో బియ్యం కొరత అల్లాడుతున్న ఇండియన్లు 5లో

డా॥ నటేశ్వర శర్మకు దాశారథి పురస్కారం 7లో


## వసతి గృహాల్లో డైట్ ఛార్జీలు హెచ్చింపు

హాస్టల్ విద్యార్థులకు సిఎం వరాలు

3 నుంచి 7వ తరగతి దాకా రూ.1200

8 నుంచి 10వ తరగతి దాకా రూ. 1400

11 నుంచి పిజి దాకా రూ.1875

**ప్రభాతవార్తప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 22:** రాష్ట్రంలోని అన్ని రకాల గురుకులాల సహా పలు శాఖలకు అనుబంధంగా నడుస్తున్న హాస్టళ్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరోసారి మాణవీయ కోణంలో నిర్ణయం తీసుకున్నారు. గురుకుల హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మరింత నాణ్యమైన ≫2

# దివ్యాంగుల పెన్షన్ 1000 పెంపు


శనివారం సిఎం కెసిఆర్‌ను కలుసుకొని కృతజ్ఞతలు తెలుపుతున్న దివ్యాంగులు

రూ.4,016కి పెంచుతూ ఉత్తర్వులు జారీ

**ఈనెల నుంచే అమలు**

రాష్ట్రంలో 5 లక్షలకు పైగా ఉన్న దివ్యాంగులకు లబ్ధి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై22:** దేశానికే ఆదర్శంగా మానవీయకోణంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాలనలో తెలంగాణ రాష్ట్రం మరో చారిత్రక ఘట్టానికి వేదికగా నిలిచింది. ఆసరా అవసరమైన దివ్యాంగులకు నేనున్నాంటూ ఆర్థిక భరోసాగా అందిస్తున్న మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం మరింతగా పెంచింది. ఈ మేరకు దివ్యాంగుల పింఛన్‌ను రూ.1000 పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి నెలా రూ.3,016 పెన్షన్‌ను అందుకుంటున్న దివ్యాంగులు.. ఈ పెంపుతో రూ.4,016పెన్షన్‌ను అందుకోబోతున్నారు. ఈనెల నుంచి అమలులోకి వస్తుందని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. దీని ప్రకారం రాష్ట్రంలో 5 లక్షలకు పైగా దివ్యాంగ పించనర్లు లబ్ధి పొందనున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. దివ్యాంగుల పింఛన్లు పెంచడం పట్ల ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు ≫2



# తల నరికారు.. మొండెం వేలాడదీశారు

## మణిపూర్‌లో మరో ఘోరం

ఆలస్యంగా వెలుగు చూసిన విడియో

భారీ బందోబస్తు ఉన్నా ఆగని విధ్వంసాలు, గృహదహనాలు

రెండు తెగల మధ్య ఇంకా సంకుల సమరం

మహిళ వివస్త్ర ఘటన కేసులో ఐదో వ్యక్తి అరెస్టు

**ఇరాల్, జులై 22:** మణిపూర్‌లో గత మేనెల 4వ తేదీ జరిగిన మహిళల నగ్నపెరేడ్‌కు సంబంధించి ఐదో నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. 19 ఏళ్లయువకుడిని మరొకడిని ఈ సందర్భంగా అదుపులోకి తీసుకుని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. అంతకుముందు నలుగురిని అరెస్టుచేసిన పోలీసులు తాజాగాశనివారం ఐదో వ్యక్తిని కూడా అరెస్టుచేసారు. వీరిని కోర్టుకు హాజరుపరచగా 11 రోజులు రిమాండ్ విధించారు. మేనెలలోనే మరికొన్ని మహిళలపై లైంగిక హింసజరిగినట్లు ≫2

బెంగాల్‌లోను మణిపూర్ తరహా నగ్న పెరేడ్ 2లో


# జలకళలాడుతున్న ప్రాజెక్టులు

జోరువానలతో పెరిగిన నీటి మట్టాలు

ఎస్సారెస్పీకి 4 రోజుల్లో 20 టిఎంసిల నీరు రాక

నిజాం సాగర్‌కు 34,588 క్యూసెక్కుల వరద

శ్రీపాద ఎల్లంపల్లి, సింగూరు ప్రాజెక్టుకూ భారీ వరద


గేట్లు తెరిచిన నిజాం సాగర్


పెన్‌గంగ వరద ఉధృతి

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త:** నైరుతిరుతుపవనాలు ముఖంచాటేసినా అన్యూహంగా వాతావర్ణంలో జరిగిన మార్పులతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ జిల్లాలో కుంటలు, చెరువులు,చెక్‌డ్యాంలకు జలకళ వచ్చింది. చెక్ డ్యాంలు నిండటంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి దాని ఉపనదులలో నీరు నిండటంతో భారీ, మధ్యంతర,చిన్ననీటి ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసే పరిస్థితి ఏర్పడింది. భద్రాచలంలో మొదటి ప్రమాదహెచ్చరికను వరద ప్రవాహం తగ్గడంతో విరమించుకున్నారు, శనివారం సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో 38.91 అడుగులలో ఎత్తులలో నీరు భద్రాచలంలో ప్రవహిస్తున్నది. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో ఎగవనుంచి నాలుగు రోజుల్లోనే 20 టిఎంసిల నీరు వరద వచ్చింది. ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజిలో వుండటంతో ముప్కాల్ పంపుహౌజ్ ద్వారా కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా భర్తీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం ఎస్సారెస్పీకి ఎగువనుంచి వరద ప్రారంభం కాగానే రివర్స్ పంపింగ్ నిలిపివేశారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలో గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 90 టిఎంసిలకు గాను 52 టిఎంసిలు నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరింది. ఒక లక్షా యాభైవేల క్యూసెక్కుల నీరు ఎగువనుంచి వచ్చి చేరుతున్నది. ఇదే విధంగా నీటి ప్రవాహం కొనసాగితే ఆగస్టు మొదటి వారం వరకు ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టంతో నిండగలదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిజామ్‌సాగర్ ప్రాజెక్టుకు 34,588 క్యూసెక్కుల నీటి వరద వస్తున్నది. ప్రాజెక్టులో 17.802 టి ఎం సి ల నీరు నింపి నిలువచేసే సామర్థ్యం వుంది. అయితే ఇక్కడ పది టిఎంసిల నీరు మాత్రమే ప్రస్తుతం వరద రూపంలో వచ్చి చేరుకుంది.మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 85గేట్లు ఎత్తి 7,10,250 క్యూసెక్కుల నీరు కిందికివదులుతున్నారు. ప్రాజెక్టులోకి 6,10,250 క్యూసెక్కుల నీరు వరదగా వస్తున్నది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 20.175 టిఎంసి లనీటి నిల్వ సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం 17.758 టిఎంసిలు నీరు అందులో వుంది. ఇక్కడి నుంచి లక్షా 78వేల కూసెక్కులనీరు గోదావరిలోకి వదులుతున్నారు. కడెం కు 65వేల వరద వస్తున్నది. కడెం నుంచి దిగువకు 78వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. 700 అడుగుల గరిష్ట నీటి మట్టం కాగా కడెంలో 687.5 అడుగుల ఎత్తులో నీరు వుంది. మూసి నదికి ప్రవాహం కొనసాగుతున్నది రెండడుగులు మేరకు ఆరుగేట్లు ఎత్తి 7759 క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు, ప్రస్తుతం 3,70 టిఎంసిల నీరు ప్రాజెక్టులో వుంది. పూర్తినీటినిల్వసామర్థ్యం 4.46 టిఎంసిలు. సంగారెడ్డి జిల్లాలోని సింగూర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది, సింగూర్ ప్రాజెక్టులో 20.564 అడుగుల నీరు ప్రస్తుతం వచ్చిచేరింది. దీని పూర్తి సామర్థ్యం 29.917 టిఎంసిలు. హిమాయత్ సాగర్ ఆరు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు, రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ సర్వీసు రోడ్డుపై రాకపోకలను నిలిపివేశారు. హిమాయత్ సాగర్‌కు 1600 క్యూసెక్కుల నీరు వరద రూపంలో వస్తున్నది. 2750 ఔట్‌ఫ్లో వుంది. ఉస్మాన్‌సాగర్ జలాశయంలో గరిష్టంగా1790 అడుగులో నీరు నిలిపి వుంచే సామర్థ్యం కలదు అయితే ఇక్కడ 1785.5 అడుగులలోనీరు వచ్చి ≫2

3 రోజుల పాటు భారీ వర్షాలు 7లో



## కొత్త సిజెగా అలోక్ నేడు ప్రమాణం

రాజ్‌భవన్‌కు సిఎం కెసిఆర్, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 22:** తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే రాజ్‌భవన్‌లో ఆదివారంనాడు ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు. ఉదయం 11 గంటలకు రాజ్‌భ వన్‌లో ప్రధాన న్యాయమూర్తి ఆరాధే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకా రోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యేందుకు రాజభవన్‌కు వెళ్లనున్నారు. చాలారోజుల తర్వాత సిఎం కెసిఆర్ రాజ్‌భవన్‌కు వెళ్లడం గమనార్హం. చాలా కాలంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు, కెసిఆర్ సర్కార్ మధ్య దూరం పెరిగింది. ≫2

## తెలంగాణ రాష్ట్రంలో 100 రోజుల కార్యాచరణపై బిజెపి కసరత్తు

ఎన్నికల నిర్వహణ కోసం 22 కమిటీల ఏర్పాటు 7లో


శనివారం హైదరాబాద్‌లో ఉద్యోగ నియామకపు పత్రాలను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

# ఏకకాలంలో భారీగా నియామకాలు

రోజ్‌గార్ మేళాలో యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తల్లిదండ్రులు గర్వించేలా దేశం కోసం పనిచేయాలని మంత్రి సూచన

**హైదరాబాద్ (మెట్టుగూడ), జులై 22 ప్రభాతవార్త:** తల్లి తండ్రులు గర్వించేలా దేశం కోసం పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు నిచ్చారు. సికింద్రాబాద్ రైల్ కళారంగ్‌లో శనివారం 7వ రోజ్ గార్ మేళా కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇప్పటి వరకు 5లక్షలకు పైగా యువకులకు అపాయింట్ మెంట్ లెటర్లు అందజేయడం ఇదే దేశంలో తొలిసారి అన్నారు. ఏకకాలంలో ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాల భర్తీ చేపట్టడం ఇదే తొలిసారి కావడం గర్వంగా ఉందన్నారు. అపాయింట్ మెంట్ లెటర్లు అందుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలన్నారు. యూత్ జనాగా కల్గిన మనదేశంగా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. యువత మేధస్సు ద్వార రానున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసించేలా భారత్ తయారు కానుందన్నారు. ప్రధాని మోది ఆలోచనలకు తగ్గట్టుగానే 9ఏళ్లుగా ఒక్కక్కటిగా ≫2



## అజారుద్దీన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు

'సుప్రీం'లో ఎదురు దెబ్బ

**హైదరాబాద్,జులై 22 ప్రభాతవార్త:** టీమ్ ఇండియా టెస్ట్ క్రికెట్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దిన్ కు సుప్రీంకోర్టులో శనివారం ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు జారీచేసిన కోర్టు ధిక్కరణ నోటీసులు సవాల్ చేస్తూ అజహరుద్దిన్ దాఖలు చేసిన పిటీషన్ విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇది కేవలం ధిక్కరణ నోటిసును వ్యతిరేకిస్తూ చేసిన అభ్యర్థన మాత్రమేనని, ఈ దశలో తాము పిటీషన్ విచారణకు స్వీకరించలేమని స్పష్టంచేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ≫2

# నిరుద్యోగులపై చైనా చీటర్ల వల

లక్షలాది మంది నిరుద్యోగుల నుంచి రూ.712 కోట్లు లూటీ

భారత్ నుంచి దుబాయ్ మీదుగా చైనాకు తరలింపు

తొమ్మిది మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

పలు బ్యాంకు ఖాతాల్లోని రూ. 10 కోట్లు పైగా నగదు జప్తు


నిందితుల వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న కమిషనర్ ఆనంద్

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** భారత్‌పై చైనా కుట్రలు ఆగడం లేదు. ఇప్పటికే సరిహద్దుల్లో నిత్యం ఘర్షణలకు దిగుతుండడంతో పాటు రుణ యాప్‌ల పేరిట అమాయకులను అప్పుల పేరిట లూటీ చేస్తున్న చైనా తాజాగా భారత్‌లోని నిరుద్యోగులను పెట్టుబడుల పేరిట మరోసారి దగా చేస్తున్న వైనం వెలుగు చూసింది. ఈసారి ఏకంగా పెట్టుబడుల పేరిట లక్షలాది మందిని 712 కోట్ల రూపాయలను నిలువునా ముంచి ఆ డబ్బులను దుబాయ్ మీదుగా క్రిప్టో కరెన్సీ రూపంలో చైనీయులు తమ దేశానికి తరలించారు. నగరంలోని చిక్కడపల్లికి చెందిన ఓ యువకుడు 28 లక్షల రూపాయలు ఇదే తరహాలో మోసపోయి దీనిపై సైబర్ పోలీసులను ఆశ్రయించగా ఈ ఫిర్యాదుపై విచారించిన సైబర్ క్రైం పోలీసులు చైనీయుల గోల్‌మాల్ వ్యవహారాన్ని రట్టు చేశారు. ఈ సందర్భంగా ముంబాయి, హైదరాబాద్, అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న తొమ్మిది మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు దేశ వ్యాప్తంగా పలు బ్యాంకుల్లో నిందితుల తరపున వున్న పది కోట్ల రూపాయలకు పైగా న గదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ శనివారం మీడియాకు వెల్లడించారు. భారత్‌లో చైనా మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపారు. ఇప్పటికే అనేకరకాల మోసాలకు పాల్పడుతున్న చైనీయులు తాజాగా నిరుద్యోగులను టార్గెట్ చేసి పెట్టుబడుల పేరిట వారిని నిండా ముంచడం ఈ కొత్త మోసంలో హైలైట్. వెబ్‌సైట్, మోసకారి యాప్‌లతో నిరుద్యోగులను ఎంచుకుని వారి నుంచి వెయ్యి రూపాయల నుంచి లక్షలాది రూపాయల పెట్టుబడులు స్వీకరించి ఆనక వారికి లాభాలు కంప్యూటర్లలో ఆన్‌లైన్‌లో చూపుతూ వాటిని తీసుకునే అవకాశం ఇవ్వకుండా మరింత పెట్టు బడులు తేవాలని ఆశచూపి ఆ తరువాత మొత్తానికి ఎగనామం పెట్టడం ఇందులో మరో విశేషం. ఈ గోల్‌మాల్ రాకెట్‌లో చైనాకు చెందిన లీ యు గావంజో హౌ, నాన్ యె,కెవిన్ జున్‌లుకీలకంగా వ్యవహరించారు.ఈ ముగ్గురు ≫2



మాల్దాలోని బమన్‌గోలా మార్కెట్‌లో మహిళలను వివస్త్రలను చేసి కొడుతున్న దృశ్యం

# బెంగాల్‌లోను మణిపూర్ తరహా నగ్న పెరేడ్

**కోల్‌కత్తా, జులై 22:** మణిపూర్ తరహాలోనే ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి చెప్పులతో కొడుతున్న విడియో ఇపుడు బెంగాల్‌ను కుదిపేస్తోంది. ఈ విడియో బిజెపి ఐటిసెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ ట్వీట్‌చేస్తూ ప్రభుత్వంపై విమర్శలుచేసారు. అయితే అధికార టిఎంసి ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రజల దృష్టి మరల్చేందుకే బిజెపి కొత్త నాటకానికి తెరతీసిందని ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లో హింస కొనసాగుతోందని, మాల్దాలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి దారుణంగా హింసించారని ఆరోపించారు. అక్కడే ఉన్న పోలీసులు చేష్టలుడిగి చూసారే తప్ప కనీసం అడ్డుకోలేదు. జులై 19న ఈ ఘటన జరిగిందని అమిత్ మాలవీయ ట్వీట్‌చేసారు. ఈ ఘటన తన రాష్ట్రంలో జరిగింది కాబట్టే మమతా బెనర్జీ స్పందించలేదని అన్నారు. అమిత్ మాలవీయ ఆరోపణలను రాష్ట్ర మంత్రి శశి పంజా ఖండించారు. మార్కెట్‌లో దొంగతనంచేసారన్న ఆరోపణలపై ఇద్దరు మహిళలపై స్థానికులు దాడిచేసారని చెప్పారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారు అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. బిజెపి కావాలనే ఈఘటనపై రాజకీయం చేస్తోందన్నారు. మాల్దాలోని బమన్‌గోలా మార్కెట్ లో ఈఘటన చోటుచేసుకుంది. దొంగతనంచేసారన్న సాకుతో వారిపై ఈ దాడిజరిగిందని తెలిపారు. ఈఘటనను సుమోటోగా స్వీకరించి దర్యాప్తుచేస్తున్నామని ఈకేసులో ఇప్పటికే ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

దర్యాప్తుజరుగుతోందని త్వరలో అన్ని అంశాలు వెల్లడిసామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి తీవ్రంగా ఖండాఇంచారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన బిజెపి అభ్యర్థినిని సైతం మణిపూర్‌తరహాలో దుస్తులు విప్పి ఊరేగించారంటూ బిజెపి ఎంపి లాకెట్‌ఛటర్జీ మీడియా మీట్‌లో కన్నీటిపర్యంతం అయ్యారు. ఆమరుసటిరోజే బెంగాల్‌లో ఈసంఘటన జరిగింది.

## డైట్ ఛార్జిలు హెచ్చింపు

భోజనం వసతులను అందించేందుకు ప్రస్తుతం అందిస్తున్న డైట్ చార్జీలను పెంచుతూ సంబంధిత ఫైలు మీద శనివారంనాడు సచివాలయంలో తన ఛాంబర్‌లో సిఎం కెసిఆర్ సంతకం చేశారు. పెరిగిన డైట్ చార్జీలు జూలై నెల నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మేరకు పెరిగిన డైట్ చార్జీల వివరాలు- 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం నెలకు అందిస్తున్న రూ.950ల డైట్ చార్జీలు రూ.1200ల వరకు పెరిగాయి. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం నెలకు అందిస్తున్న డైట్ చార్జీలు రూ.1100 నుంచి రూ. 1400ల వరకు పెరిగాయి. 11వ తరగతి నుంచి పీజీ దాకా చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం నెలకు అందిస్తున్న డైట్ చార్జీలు రూ.1500 నుంచి రూ.1875ల వరకు పెరిగాయి. డైట్ చార్జీల పెరుగుదల కోసం సిఎం కెసిఆర్ మంత్రుల సబ్ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. కసరత్తు అనంతరం సిఎం కెసిఆర్‌కు సబ్ కమిటీ నివేదిక సమర్పించింది. నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచింది. పెరిగిన డైట్ చార్జీల ద్వారా... ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ గురుకులాలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలు తదితర మొత్తం గురుకులాల్లోని దాదాపు 7 లక్షల 50వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. ప్రస్తుతం అందిస్తున్న చార్జీలకు అదనంగా 26శాతం చార్జీలు పెరిగాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఏడాదికి దాదాపు మరో 237.24 కోట్ల రూపాయల మేరకు అదనపు భారం పడనున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై పడే అదనపు భారాన్ని లెక్కచేయకుండా రాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సన్నబియ్యంతో అన్నం పెడుతూ వారికి నాణ్యమైన విద్యతో పాటు చక్కటి భోజనాన్ని కూడా ఇప్పటికే అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు మరింత గొప్పగా భోజన వసతులను కల్పించేందుకు అందుకు అనుగుణంగా చార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని సిఎం స్పష్టం చేశారు. డైట్ చార్జీలు పెంచుతూ ఫైలుపై సంతకం చేసిన సందర్భంగా గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జలకళలాడుతున్న ప్రాజెక్టులు

చేరింది. పోచారం, కౌసాల్‌నాల, సింగీతం, కళ్యాణి, స్వర్ణ, సాత్నాల ప్రాజెక్టులు నిండు కుండలా మారినాయి. తెలంగాణ వ్యాప్తంగా 23వేల చెరువులు నిండి అలుగురు పారుతున్నాయి. 13వేల చెరువుల్లోకి 73శాతం నీరు చేరుకొంది. నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలోనే 150 చెరువులు మత్తడి దుముకుతున్నాయి.

## బాలకార్మికులను రక్షించిన ఆర్.పి.ఎఫ్ సిబ్బంది

**కంటోన్మెంట్, జూలై 22 ప్రభాతవార్త:** దానాపూర్ ఎక్స్ ప్రెస్‌లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన 19 మంది బాల కార్మికులను రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) సిబ్బంది రక్షించారు. హైదరాబాద్‌లోని వివిధ పరిశ్రమల్లో పనిచేసేందుకు రైల్లో వచ్చిన బాలకార్మికులను పోలీసులు గుర్తించారు. బాలకార్మికులను వివిధ పరిశ్రమల్లో చేర్పించుకునేందుకు అక్రమంగా బాలకార్మికులను తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆర్.పి.ఎఫ్ పోలీసులు వారిని కాపాడారు. అదే విధంగా అక్రమంగా బాలకార్మికులను రైల్‌లో తరలిస్తున్న 10 మంది మధ్యవర్తులను అదుపులోకి తీసుకున్నారు. బాలకార్మికులను చైల్డ్ హోంకు తరలించినట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు.

## భారీగా నియామకాలు

వ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్నామని మంత్రి చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వడం కోసం కేంద్రం పారదర్శకమైన, జవాబుదారీతో కూడిన పద్ధతిలో ముందుకెళ్లుతుందన్నారు. ఇవాళ రిమకమండేషన్ అవసరం లేకుండా ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో వినూత్నమైన సృజనాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ వంటి ఆధునాతన సాంకేతికను విద్యావిధానంలోకి తీసుకొచ్చిందని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో విద్య, వైద్య, రక్షణ పరిశోధన రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానించడం ద్వార ఆయారంగాల్లో మరింత పురోగతికి కేంద్రం బాటలు వేస్తుందన్నారు. ఇప్పటి వరకు నైపుణ్యాభివృద్ది ద్వార రూ. కోటి 25 లక్షల మందికి స్కిల్ అందించడం జరిగిందన్నారు. స్టార్టప్ ఇండియా స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వార యువతలోని పారిశ్రామిక నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారు ఉపాధి కోసం వెతికే స్థితి నుంచి ఉపాధి కల్పించే దశగా కేంద్రం కృషి చేస్తుందని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు యువత సద్వినియోగ పరుచుకొని తమలో ఉన్న శక్తిని జాగృతం చేసి దేశాభివృద్దిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అజారుద్దీన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు

నిర్వహించే లీగ్ మ్యా చ్‌లో పాల్గొనేందుకు తమను అనుమతించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ 2021లో తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై అప్పట్లో విచారణ జరిపిన న్యాయస్థానం 2021-22 లీగ్ మ్యాచ్‌లకు నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. అదే సమయంలో ఎన్‌డిసిఎ మరో పిటిషన్ దాఖలు చేసింది.

హెచ్‌సిఏకు అనుబంధంగా జట్టుగా ఉన్న తమను భవిష్యత్ లో అన్ని సమావేశాకు మ్యాచ్‌లకు టోర్నమెంట్‌లకు అనుమతించేలా హెచ్‌సిఎ తో పాటు అప్పటి అధ్యక్షుడు అజహరుద్దీన్ బిసిసిఐ కి ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించింది. దీనిపై గత ఏడాది విచారణ జరిపిన న్యాయస్థానం నల్లగొండ క్రికెట్ అసోసియేషన్ కకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో 2023 ప్రారంభంలో నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ హైకోర్టులో ధిక్కరణ పిటీషన్ దాఖలు చేసింది. 2022నాటి హైకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పాటించడంలేదని ఆరోపించింది. అంతేకాదు ఎన్‌డిసిఎ ఆటగాళ్ళ రిజిస్ట్రేషన్‌ను కూడా అజహరుద్దీన్ అనుమతించడంలేదని పేర్కొంది. దీంతో ఈ యేడాది ఏప్రిల్ లో తెలంగాణ హైకోర్టు అజహరుద్దీన్ కు కోర్టుధిక్కరణ నోటిసులు జారీచేసింది. దీనిపై జూన్ 23న కోర్టుకు హాజరై తన స్పందన తెలియజేశారు. కోర్టు ఆదేశాలపై తానొక్కడే ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేనని తెలిపారు. సంతృప్తిచెందని హైకోర్టు ఆగస్టు4న మరోసారి కోర్టుకు హాజరు కావాలని నోటిసులుజారీచేసింది. సుప్రీంకోర్టుకు వెళ్లగా ఆయనకు ఎదురు దెబ్బతగిలింది.

## నిరుద్యోగులపై చైనా చీటర్ల వల

భారత్‌లోని ప్రకాష్ మూల్‌చంద్ భాయ్ ప్రజాపతి, కుమార్ ప్రజాపతి, నాయీముద్దీన్ వహీదుద్దీన్ షేక్, గ గన్ కుమార్ సోని, పర్వేజ్ అలియాస్ గుడ్డు, షమీర్ ఖాన్, మహమ్మద్ మునవర్, షా సుమైర్, అరుల్ దాస్ అనే వ్యక్తులతో కలిసి నిరుద్యోగులను ఒక పథకం ప్రకారం మోసం చేశారు. ఈ ముఠా పక్కాగా వ్యవహరించి నిరుద్యోగులను టార్గెట్ చేసి వారి నుంచి వెయ్యి రూపాయల నుంచి లక్ష, పది లక్షల రూపాయల వరకు పెట్టుబడుల పేరిట స్వీకరించేది. అనంతరం ఈ డబ్బులను అంతకు ముందే దేశ వ్యాప్తంగా గల పలు జాతీయ, ప్రైవేటు బ్యాంకుల్లో గల గోల్‌మాల్ కంపెనీల ఖాతాలలో జమా చే సేవారు. దీని తరువాత ఇందులోని నగదును దుబాయ్ మీదుగా ముగ్గురు చైనీయులు తమ దేశానికి క్రిప్టో కరెన్సీ రూపంలో తరలించే వారు. ఈ మోసగాళ్ల వలలో చి క్కడపల్లికి చెందిన ఓ నిరుద్యోగికి చిక్కుకుని ఏకంగా 28 లక్షల రూపాయలు మునిగాడు. ఇతను మొదట వెయ్యి రూపాయలు వెబ్‌సైట్ ద్వారా ఈ మోసగాళ్లు చెప్పిన ట్లుగా హైదరాబాద్‌కు చెందిన రాధిక మార్కెటింగ్ అనే కంపెనీ ఖాతాకు చెల్లించాడు. ఈ క్రమంలో సదరు నిరుద్యోగితో మాట్లాడిన మోసగాడి సెల్ నంబర్ 8948013209 ఇది. ఈ సెల్ నంబర్ హైదరాబాద్‌కు చెందిన మునవర్ పేరిట వుంది. మోసగాడి మాటలు నమ్మిన నిరుద్యోగి మొదట వెయ్యి రూపాయలు జమా చేయగా అతనికి 866 రూపాయల లాభం వచ్చినట్లు ఆన్‌లైన్ డిసెప్లేలో చూపారు. అయితే ఈ లాభాన్ని నిరుద్యోగి తీసుకునే అవకాశం ఇవ్వలేదు. దీని తరువాత ని రుద్యోగిని మోసం చేసిన వాడితో పాటు ఇంకొందరు చేరి మాయమాటలతో వంచించారు. అనంతరం సదరు నిరుద్యోగి నుంచి 25 వేల రూపాయలు పెట్టుబడిగా స్వీ కరించి 20 వేల రూపాయల లాభం చూపారు. అయితే ఈ లాభాన్ని కూడా మోసగాళ్లు తీసుకోనివ్వకుండా నాలుగు దశల టాస్క్‌ను ఇచ్చారు. ఈ టాస్క్‌లో భాగంగా నిరుద్యోగి పలు విడతలుగా 28 లక్షల రూపాయలను వారికి సమర్పించుకున్నాడు. లాభాల పేరిట మోసగాళ్లు ప్రతీసారి నిరుద్యోగిని వంచిచారు. చివరగా తనకు ఎ లాంటి లాభాలు రాకపోవడంతో సదరు నిరుద్యోగి తాను మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన పోలీసులు దీని వెనుక చైనీయుల భారీ పథకం వున్నట్లు గుర్తించారు. ముగ్గురు చైనీయులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి భారత్‌కు చెందిన మరికొందరితో కలిసి పెట్టుబడుల పేరిట నిరుద్యోగులను వంచించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇందు కోసం టెలిగ్రాప్ యాప్ ద్వారా రేట్ అండ్ రివ్యూ పేరుతో పార్ట్ టైం జాబ్ ఆఫర్ పేరిట నిరు ద్యోగులను పక్కాగా టార్గెట్ చేసి, వారి నుంచి కోట్లాది రూపాయలను దండుకున్నట్లు పోలీసులు తేల్చారు. ఈ క్రమంలో ఈ ముఠా ట్రావెలింగ్ బూస్ట్ 99.కాంతో సహా పలు వెబ్ సైట్లను ఎంచుకుని వాటిద్వారా నిరుద్యోగులను ఎంపిక చేసుకుని వారి నిండా ముంచినట్లు తేలింది. నిరుద్యోగుల నుంచి పెట్టుబడుల పేరిట వచ్చిన డబ్బుల ను గోల్‌మాల్ కంపెనీలకు మళ్లించి, ఆ తరువాత వాటిని దుబాయ్‌కు తరలించి క్రిప్టో కరెన్సీ ద్వారా చైనీయులు తమ దేశానికి తరలించారు. భారత్‌లో తమకు అనుకూ లంగా పనిచేసిన మోసగాళ్లకు రెండు శాతం కమీషన్, గోల్‌మాల్ కంపెనీల ఖాతాలు ఇచ్చిన వారికి ప్రతీ ఖాతాకు రెండు లక్షల రూపాయలు ఇచ్చేవారు. దీనిపై బాధితు డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు కాగా దీని ఆధారంగా ప్రకాష్ మూల్‌చంద్ భాయ్ ప్రజాపతి, కుమార్ ప్రజాపతి, నాయీముద్దీన్ వహీదుద్దీన్ షేక్, గగన్ కుమార్ సోని, పర్వేజ్ అలియాస్ గుడ్డు, షమీర్ ఖాన్, మహమ్మద్ మునవర్, షా సుమైర్, అరుల్ దాస్ అనే నేరగాళ్లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 17 సెల్‌ఫోన్లు, రెండు లాప్‌టాప్‌లు, 22 సిం కార్డులు, నాలుగు డెబిట్ కార్డులు, 33 గోల్‌మాల్ కంపెనీలకు సంబంధించిన పత్రాలు, మూడు బ్యాంకుల చెక్ బుక్‌లు 12 విదేశీ కరెన్సీ నో ట్లు, చైనాకు చెందిన ఆరు కాయిన్స్, ఒక పాస్‌పోర్టును జప్తు చేశారు. దీంతో పాటు దేశ వ్యాప్తంగా పలు బ్యాంకు ల్లో 745 కంపెనీల పేరిట వున్న ఖాతాలలో 10 కోట్ల 53 లక్షల 89 వేల 943 రూపాయలను జప్తు చేశారు. కాగా ఇదే కేసులో చైనీయులను పట్టుకునేందుకు సిద్దమవుతున్నారు. ఈ తరహా మోసాలపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజలు కూడా ఇటువం టి మోసాల విషయంలో అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ కేసులో నిందితులకు ఉగ్రవాద సంస్థలతో వున్న సంబంధాలపై ఆరా తీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), సైబర్ క్రైం డి సిపి స్నేహా మెహ్రా, సైబర్ క్రైం బ్యూరో ఎస్‌పిలు విశ్వజిత్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ గాజులారామారంలో పెద్దచెరువు పొంగడంతో రోడ్లపైనే చేపలు పడుతున్న జనం

## దివ్యాంగుల పెన్షన్1000 పెంపు

తెలిపారు. దేశంలో వేరెక్కడ లేనివిధంగా అత్యధిక పింఛన్లు అందిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. దివ్యాంగుల పింఛన్‌ను పెంచుతూ ఉత్తర్వులు వెలువడిన సందర్భంగా ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ పుష్పగుచ్ఛం అందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

**పెన్షన్ పెంపుదలతో 5.11 లక్షల మంది దివ్యాంగులకు లబ్ధి: మంత్రి ఎర్రబెల్లి**

పెంచిన పెన్షన్ ప్రకారం రాష్ట్రంలో 5,11,656 మంది దివ్యాంగులకు మేలు జరుగుతుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.4,016 చొప్పున నెలకు 205.48 కోట్లు అందనున్నాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2022 వరకు 28,81,222 కొత్త పెన్షన్లు మంజూరు చేసిన ప్రభుత్వం గత 9 ఏళ్లలో 60వేల 562 కోట్ల 40లక్షల రూపాయలను పెన్షన్లుగా అందజేసిందని వివరించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు దివ్యాంగులకు కేవలం రూ.500 మాత్రమే అందేవని గుర్తు చేశారు. సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు రక్షించడానికి, పెరుగుతున్న వయస్సుతో జీవనోపాధిని కోల్పోయిన వారికి ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం నవంబర్ 2014లో ఆసరా పింఛను పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిందని తెలిపారు. ఆసరా ద్వారా వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవి-ఎయిడ్స్ బాధితులు, నేత కార్మికులు, కల్లుగీత కార్మికులకు పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, ఫైలేరియా ప్రభావిత వ్యక్తులకు, డయాలసిస్ బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

## వారం - వర్జ్యం

**23-7-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పంచమి ఉ.07-32; ఉత్తర సా.04-42
వర్జ్యం తె.01-44 ల 03-27
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు అధికం.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనం అవసరం.

**సింహం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**తుల:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**మకరం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. అకారణంగా ఆందోళన చెందుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## తల నరికారు..

వెల్లడి అయింది. ముగ్గురుమహిళలను కిడ్నాప్‌చేసి ఇద్దరిని నగ్నంగా ఊరేగించినసంఘటన తర్వాత మణిపూర్‌లోని తౌబాల్ జిల్లాలో 45 ఏళ్ల మహిళను కూడా వివస్త్రనుచేసి సజీవదహనం చేసినట్లు తేలింది. సోషల్‌మీడియాలో కాలిపోయిన మహిళ మృతదేహం వైరల్ అయింది. మే3వ తేదీనుంచి హింస బయలుదేరిన తర్వాత భారీ ఎత్తున మహిళలపై హింసజరిగినట్లు తెలుస్తోంది. కేంద్రబలగాలున్నప్పటికీ మణిపూర్‌లో హింస అట్టుడికిపోతూనే ఉంది. అరెస్టు చేసిన నిందితుల్లోప్రధాన నిందితుడుగా భావిస్తున్న దుండగుడి ఇంటిని స్థానికులు దగ్ధం చేసారు. మహిళలను విస్త్రలనుచేసి ఊరేగించిన సంఘటన ఇపుడు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. గుజరాత్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో మహిళా సంఘాలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలునిర్వహించాయి. ఇదిలా ఉంటే మణిపూర్‌లోనే మరొక వ్యక్తి తలను నరికి మొండెంను వెదురుతో చేసిన కంచెకు వేలాడదీసిన విడియో వెలుగులోకి వచ్చింది. దీనితో ఆప్రాంత స్థానికులు కోపోద్రిక్తులయి ప్రత్యర్థుల ఇళ్లను తగులబెట్టారు. భారీ ఎత్తున పోలీసు బలగాలున్నప్పటికీ తెగలమధ్య నలుగుతున్న వైరం ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. ప్రతిపక్ష నాయకుడు రాజ్యసభ సభ్యుడు కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ మాట్లాడుతూ మణిపూర్ సిఎంని తొలగించి రాష్ట్రపతి పాలన విధించడం ఒక్కటే మార్గమని వెల్లడించారు. కేరళ సిఎం పినరయి విజయన్ మాట్లాడుతూ మతశక్తుల విద్వేషపూరిత చర్యలే ఈ ఘాతుకానికి తెగబడుతున్నాయని ఆరోపించారు. మణిపూర్‌లో క్రైస్తవులే దాడులకు లోనవుతున్నారని, వారంతా ఇపుడు భయంతో ఇతరప్రాంతాలకు వలసపోతున్నారని పేర్కొన్నారు.

## అలోక్ నేడు ప్రమాణం

రాజ్‌భవన్‌లో జరిగే అనేక అధికార కార్యక్రమాలకు సిఎం కెసిఆర్ దూరం ఉంటూ వచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు ఆమెను ఆహ్వానించేందుకు ఎయిర్‌పోర్టులో కలిసి పలకరించుకోవడం తప్ప మరెక్కడా అధికార కార్యక్రమాల్లో గవర్నర్, సిఎం కెసిఆర్ కలిసి పాల్గొన్న లేదు. తనను అధికార కార్యక్రమాలకు పిలవడం లేదంటూ పలుసార్లు గవర్నర్ మీడియా ముందు వాపోయారు కూడా. ఆదివారం నాడు రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ ఆరాధే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి సిఎం కెసిఆర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పలువురు విపక్షాల నేతలు, హైకోర్టు న్యాయమూర్తులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీసులు సిటీలో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు. రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి వీవీ జంక్షన్ వరకు రాజ్‌భవన్ రహదారిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు భారీ ట్రాఫిక్ ఉంటుందని పోలీసులు తెలిపారు. పంజాగుట్ట రోడ్-రాజ్ భవన్ క్వార్టర్స్ రోడ్(మెట్రో రెసిడెన్సీ) నుంచి ఇరువైపులా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసులు తెలిపారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 984152
2nd Prize Rs.7000/- 22462
3rd Prize Rs.3500/-
01519 43217 52165 59764 59820
76590 79812 83627 90288 91064
4th Prize Rs.200/-
1931 3056 3153 3994 4037 4428 6767
8249 8701 9445
5th Prize Rs.100/-
2171 3461 3505 3761 5645 6945 7424
7850 8285 9827
6th Prize Rs.50/-
0199 1802 2503 3884 6001 7225 8303
0239 1820 2545 3944 6284 7307 8440
0395 1872 2660 4076 6323 7339 8523
0452 1892 2718 4113 6569 7366 9037
0486 1985 2723 4182 6594 7396 9072
0520 2077 3168 4267 6634 7463 9083
0727 2104 3199 4268 6747 7580 9102
1026 2108 3236 4307 6760 7641 9431
1027 2119 3286 4529 6765 7696 9900
1050 2164 3317 4574 6832 7720 9972
1286 2193 3350 4724 6843 7998
1479 2277 3533 5267 7018 8004
1511 2308 3735 5579 7142 8142
1658 2329 3762 5949 7158 8194
1704 2366 3786 5953 7182 8273

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 445399
2nd Prize Rs.7000/- 54593
3rd Prize Rs.3500/-
00527 05148 07346 44594 45466
50892 53234 62743 82853 95852
4th Prize Rs.200/-
1397 2000 2421 3571 4021 4363 6600
7241 8763 9997
5th Prize Rs.100/-
1390 1973 2946 3620 6380 7840 8124
8917 9214 9809
6th Prize Rs.50/-
0112 0853 1964 3847 5662 7177 9048
0136 0870 2070 3916 5748 7270 9073
0143 0983 2236 3997 5822 7400 9158
0220 1188 2291 4074 6289 7639 9186
0346 1231 2543 4142 6424 7660 9248
0360 1264 2977 4573 6425 7791 9400
0395 1382 3053 4609 6519 7964 9529
0421 1452 3265 4796 6583 8002 9860
0477 1557 3287 4811 6603 8029 9865
0482 1599 3417 4951 6739 8152 9885
0553 1714 3427 5060 6817 8186
0581 1718 3442 5313 6989 8454
0591 1802 3483 5368 7042 8843
0685 1803 3561 5556 7062 8897
0728 1805 3636 5605 7095 9047

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 815285
2nd Prize Rs.7000/- 71540
3rd Prize Rs.3500/-
05689 16824 19353 21367 41857
52265 57650 85250 90456 94101
4th Prize Rs.200/-
0325 0783 2424 5736 6020 6977 7549
7713 8206 8543
5th Prize Rs.100/-
2862 3436 4678 4894 5014 5157 5670
7832 7880 9602
6th Prize Rs.50/-
0037 1145 2961 4033 5489 7308 9155
0342 1294 3003 4168 5577 7396 9289
0410 1305 3038 4196 5767 7747 9442
0584 1374 3140 4359 5846 7922 9495
0741 1487 3176 4539 5991 8021 9580
0749 1595 3477 4673 6542 8085 9721
0758 1879 3492 4689 6554 8368 9838
0788 2059 3699 4751 6555 8392 9875
0948 2075 3703 4852 6691 8402 9910
1000 2282 3754 4914 6743 8429 9962
1035 2386 3819 4983 6763 8516
1042 2583 3835 4992 6780 8631
1090 2585 3858 5228 6899 8797
1116 2656 3910 5256 6939 8923
1127 2681 3991 5354 6940 8971

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 132427
2nd Prize Rs.7000/- 18258
3rd Prize Rs.3500/-
07006 15286 16980 20014 23738
45078 49155 78596 84650 89312
4th Prize Rs.200/-
0865 1539 1693 2677 3579 4849 4975
6229 8569 9824
5th Prize Rs.100/-
0627 2393 2527 2687 3180 3248 4357
5514 8048 8936
6th Prize Rs.50/-
0092 2523 4064 5328 6291 7486 8960
0150 2706 4084 5358 6473 7726 9002
0203 2770 4398 5360 6585 7946 9055
0284 2839 4406 5476 6594 7985 9385
0313 3100 4781 5544 6600 8036 9444
0347 3205 4909 5570 6612 8119 9492
0395 3235 4921 5599 6774 8165 9627
0416 3310 4931 5695 6775 8289 9703
1373 3335 4987 5755 6981 8318 9761
1543 3388 5015 5811 7022 8511 9856
1821 3425 5032 5838 7043 8635
1924 3458 5038 5857 7109 8663
2110 3485 5053 6134 7235 8807
2263 3510 5163 6243 7295 8892
2508 3897 5214 6262 7425 8946

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 582256
2nd Prize Rs.7000/- 92974
3rd Prize Rs.3500/-
20632 23934 48431 49621 62180
62730 64909 65562 67256 82085
4th Prize Rs.200/-
0931 1823 2302 2787 4651 4683 4859
8576 9082 9371
5th Prize Rs.100/-
1419 2612 3904 4036 4721 5034 5769
6693 7391 8419
6th Prize Rs.50/-
0046 1837 3617 5285 6198 7911 9010
0270 2010 3639 5300 6221 7981 9034
0403 2018 3742 5319 6383 8050 9100
0496 2161 3922 5329 7028 8074 9222
0527 2402 4092 5331 7036 8191 9249
0604 2466 4169 5358 7265 8253 9341
0731 2674 4188 5417 7274 8336 9375
0774 2733 4296 5688 7293 8380 9377
0791 2735 4331 5689 7330 8659 9683
1032 2800 4384 5751 7408 8716 9903
1202 2935 4396 5871 7477 8732
1382 3007 4489 5944 7494 8891
1391 3187 5010 6151 7528 8951
1713 3313 5036 6165 7835 8986
1821 3337 5220 6181 7854 8993

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 356214
2nd Prize Rs.7000/- 90961
3rd Prize Rs.3500/-
01419 10820 15899 21821 45180
47816 50991 67745 73664 94389
4th Prize Rs.200/-
0430 2186 2680 3585 3751 3807 3854
4262 6399 9341
5th Prize Rs.100/-
0120 1341 1943 3072 3486 3583 3592
4302 7381 8457
6th Prize Rs.50/-
0047 1785 2814 4168 6030 6998 8658
0370 1798 2846 4486 6056 7075 8675
0394 1811 2893 4611 6228 7081 8831
0472 1864 3061 4672 6307 7245 8975
0585 1865 3122 4826 6367 7357 9239
0780 1912 3152 5029 6376 7459 9240
0996 2053 3182 5110 6426 7466 9508
1111 2212 3358 5197 6445 7502 9636
1125 2259 3446 5384 6600 7511 9775
1128 2355 3532 5565 6740 7636 9908
1379 2358 3620 5737 6763 8056
1383 2415 3801 5740 6883 8084
1550 2418 3815 5838 6919 8314
1552 2627 3887 5958 6920 8368
1696 2634 4038 6029 6966 8502

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 999183
2nd Prize Rs.7000/- 36515
3rd Prize Rs.3500/-
18155 30372 35532 58505 72077
74984 84483 90004 90641 93939
4th Prize Rs.200/-
2128 3443 3668 3779 3832 6100 6666
6989 7094 8823
5th Prize Rs.100/-
0508 0900 1000 1349 2202 2716 3203
3487 6902 7407
6th Prize Rs.50/-
0064 1217 3177 4309 5814 7199 9178
0149 1374 3280 4329 5830 7341 9244
0177 1455 3360 4330 5862 7564 9277
0187 1569 3467 4551 6510 7830 9286
0307 1585 3598 4661 6533 7919 9326
0356 1715 3726 4688 6606 7925 9342
0390 1787 3778 4732 6608 8331 9512
0428 1826 3871 4769 6636 8353 9613
0562 1847 3894 5067 6652 8367 9916
0738 2097 3944 5167 6661 8403 9997
0754 2196 4181 5268 6774 8640
0836 2506 4189 5306 6987 8646
0879 2518 4254 5347 7050 9069
1068 2773 4295 5676 7123 9089
1211 2929 4308 5749 7145 9124

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 781977
2nd Prize Rs.7000/- 96900
3rd Prize Rs.3500/-
04195 18877 19345 34010 51991
55975 60890 70489 86609 96687
4th Prize Rs.200/-
0471 2649 2959 3125 4268 4310 4830
5007 5779 7613
5th Prize Rs.100/-
1334 1764 2008 2414 3909 5627 7067
8229 9712 9908
6th Prize Rs.50/-
0020 1716 3668 5106 6335 7717 8779
0276 1737 3735 5151 6357 7735 9320
0282 1768 3819 5174 6556 7845 9478
0291 1933 3832 5232 6831 7856 9543
0699 2112 3846 5241 7019 7931 9598
0749 2194 3897 5295 7124 8057 9650
0811 2638 3984 5652 7405 8090 9790
0875 2821 4013 5764 7437 8182 9836
1031 2879 4204 5784 7486 8203 9862
1089 2971 4308 5789 7495 8357 9922
1149 3072 4462 5920 7498 8360
1347 3227 4546 6039 7595 8490
1437 3382 4721 6041 7626 8643
1602 3469 4825 6086 7695 8705
1678 3517 4902 6328 7700 8741

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 237435
2nd Prize Rs.7000/- 26594
3rd Prize Rs.3500/-
02218 16642 19857 25283 29701
46859 50444 51067 52003 82748
4th Prize Rs.200/-
0633 2036 3136 3152 3498 4292 5050
8529 8679 9429
5th Prize Rs.100/-
0170 1227 2859 4238 5828 5873 6412
7163 8257 8907
6th Prize Rs.50/-
0185 1758 2983 4327 6352 7433 8943
0214 1957 2996 4419 6356 7570 8952
0258 2033 3195 4621 6410 7632 9156
0276 2064 3287 4738 6718 7660 9158
0358 2074 3462 4775 6730 7667 9185
0576 2120 3500 4817 6756 7856 9222
0641 2227 3544 5018 6863 7861 9314
0648 2293 3583 5038 6949 7896 9431
0652 2318 3732 5230 7135 7958 9698
0766 2363 3747 5343 7154 8028 9788
0781 2428 3777 5613 7274 8118
0938 2477 3894 5618 7297 8296
1034 2506 3945 5950 7304 8448
1098 2806 4142 6000 7345 8694
1579 2964 4242 6325 7366 8915

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 945594
2nd Prize Rs.7000/- 57215
3rd Prize Rs.3500/-
13658 30441 32286 34262 36730
45077 68706 74398 87552 93406
4th Prize Rs.200/-
2100 2222 2904 3488 4121 4729 6022
7181 8687 8724
5th Prize Rs.100/-
0034 0116 0337 1822 3424 4127 6797
7099 7405 9143
6th Prize Rs.50/-
0013 2304 3263 4769 6056 8073 9182
0093 2346 3472 4785 6255 8126 9231
0505 2375 3492 4792 6334 8258 9239
0592 2406 3532 4795 6387 8265 9343
0865 2451 3567 5219 6396 8390 9484
0902 2468 3673 5230 6498 8448 9519
0972 2483 3685 5236 6751 8601 9590
1203 2510 3770 5271 6904 8608 9728
1260 2554 3989 5294 7251 8624 9742
1490 2665 4049 5533 7366 8649 9879
1639 2674 4065 5563 7427 8760
1643 2797 4228 5643 7729 8791
1756 2810 4297 5826 7892 8912
1772 3155 4319 5899 7928 9134
2011 3224 4737 5976 7939 9153

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 816340
2nd Prize Rs.7000/- 38944
3rd Prize Rs.3500/-
16979 27414 38640 49807 51805
62433 62691 73239 84585 95707
4th Prize Rs.200/-
1030 2640 2923 5292 6991 7048 7405
7521 9189 9663
5th Prize Rs.100/-
0687 3118 3247 3517 3897 4161 6046
6723 6814 7283
6th Prize Rs.50/-
0044 1192 2730 4406 5398 6642 8794
0095 1242 2775 4464 5402 6748 8869
0221 1450 2794 4493 5428 6752 8904
0250 1609 2857 4511 5460 6822 9002
0327 1844 3082 4651 5761 7389 9064
0361 1880 3157 4935 6084 7399 9256
0448 1906 3178 5035 6180 7431 9406
0557 1971 3321 5045 6294 7483 9768
0570 2000 3644 5058 6295 7520 9808
0647 2045 3689 5110 6345 7708 9875
0760 2153 3781 5116 6366 8071
0851 2347 3865 5195 6405 8200
0890 2427 3881 5262 6538 8368
0984 2449 4188 5265 6596 8571
1121 2633 4221 5396 6612 8594

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 126823
2nd Prize Rs.7000/- 59969
3rd Prize Rs.3500/-
15216 26227 37476 37872 48688
59351 61615 72493 83120 94558
4th Prize Rs.200/-
0591 0849 0950 2622 4298 5616 6025
6475 9148 9647
5th Prize Rs.100/-
0713 1058 1698 1792 5643 6601 7501
8275 9671 9979
6th Prize Rs.50/-
0059 1479 3061 4645 6325 7278 8784
0174 1493 3099 4759 6350 7664 9121
0247 1503 3131 4876 6359 7716 9290
0314 1540 3248 4986 6483 7756 9407
0328 1707 3502 5006 6499 7808 9536
0415 1757 3507 5075 6503 8143 9576
0486 1930 3599 5283 6508 8330 9680
0497 2287 3609 5527 6512 8361 9751
0538 2296 3668 5553 6543 8387 9757
0776 2306 3767 5634 6636 8430 9996
0814 2308 3900 5683 6693 8455
1041 2329 3940 5763 6729 8501
1140 2332 3983 5884 6802 8512
1337 2404 4436 5946 6819 8541
1423 2423 4557 6306 6841 8565

## మెదక్ జిల్లా నార్సింగి సమీపంలో ఘోర ప్రమాదం

# వల్లూరు వద్ద కారును ఢీకొట్టిన కంటైనర్

### తండ్రీ, కొడుకుల దుర్మరణం

**రామాయంపేట మున్సిపాలిటీ (నార్సింగి), జూలై 22, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్ర సమీపంలోని 44వ జాతీయ రహదారి వల్లూరు గ్రామశివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు దుర్మరణం పాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామ పరిధిలోని పెద్దతండాకు చెందిన బీఆర్ఎస్ నేత తౌర్యా నాయక్ తన కుమారుడు అంకిత్‌తో కలిసి కర్ణంపల్లి ఎల్లమ్మ దేవాలయంకు వెళ్తున్నారు. ఇంతలో వారు ప్రయాణిస్తున్న కారు ముందు టైర్ బస్ట్ కావడంతో అదుపుతప్పి డివైడర్ దాటి అటువైపుగా వెళ్లింది. దాంతో హైదరాబాద్ నుండి రామాయంపేట వైపు వస్తున్న కంటైనర్ కారును ఢీకొట్టింది. దీంతో 50 మీటర్లవరకు కారు వెళ్లి చెట్టుకు ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకులు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ డీఎస్పీ యాదగిరి, రామాయంపేట సీఐ లక్ష్మీబాబు, నార్సింగి ఎస్ఐ నర్సింలు, చేగుంట ఎస్ఐ ప్రకాష్‌గౌడ్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను క్రేన్, జేసీబీల సహాయంతో బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మరణించిన తండ్రీ, కొడుకులు (ఫైల్)

**పాడె మోసిన ఎంపి, ఎమ్మెల్యే:** రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని, అక్కడ్నుంచి రామాయంపేట ప్రభుత్వాసు పత్రిలోని మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతే కాకుండా మృతులస్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలలో పాల్గొని, పాడె సైతం మోసారు. కాగా అంత్యక్రియల్లో నార్సింగి జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎంపిపి సబితతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## ప్రధాని తీరు బాధాకరం

### కుకీ,నాగా తెగల నిర్మూలన కోసమే హింస

### ఈశాన్యరాష్ట్రాల మారణహోమం కిషన్‌రెడ్డికి కనపడుటలేదా: పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్ జులై 22 ప్రభాతవార్త:** మణిపూర్‌లో మారణహోమం జరుగుతంటే మరోవైపు మహిళలు లైంగికహింసకు గురై ప్రాణాల పోతూవుంటే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి స్పందించిన తీరు చాలా బాధాకరంగా వుందని కాంగ్రెస్‌అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆమె మాట్లాడుతూ గత 80రోజులుగా మణిపూర్ అట్టుడుకుతుంటే బిజెపి ప్రభుత్వం ఏం చేసోందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి ప్రశ్నించారు. మణిపూర్ సంఘటనపై తీవ్రతను తగ్గించడానికి శాంతిభద్రలు అదుపులో వుండే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ పేర్లను ఉటంకించి మణిపూర్‌లో జరిగిన దారుణ సంఘటన తీవ్రత తగ్గించి ఏమి జరగనట్లు ప్రధానమంత్రి మోడి మాట్లాడినారని ఆమె ఆరోపించారు.రాజస్థాన్‌లో దళిత మహిళపై అత్యాచారం జరిగితే 24గంటలలో నిందితులను పట్టుకున్నారని పట్టుబడి వారంతా బిజెపి అనుబంధ ఎబివిపి విద్యార్ధిసంఘం నాయకులని ఆమె వివరించారు. బిజెపి ఆదివాసి తెగల మధ్య చిచ్చుపెట్టి ముఖ్యంగా కుకి, నాగా తెగల నిర్మూలన కోసం హింసను ప్రోత్సహిస్తుందని ఆమె ఆరోపించారు. మణిపూర్ ముఖ్యమంత్రి కూడా ఎంతో దారుణంగా బాధ్యతారాహిత్యంగా స్పందించారు. ఇలాంటి సంఘటనలు ఒక్కటి కాదు అనేకం జరుగుతున్నాయని తేలికగా ఆయన కొట్టివేసినారని పాల్వాయి స్రవంతి భావోద్వేగానికి గురైనారు.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఈశాన్య రాష్ట్రాల మారణహోమం కనపడటంలేదా అన పాల్వాయి స్రవంతి ప్రశ్నించారు. బిజెపి మహిళా మంత్రులు కనీసం గళం విప్పడంలేదని ఆమె అన్నారు. కవితక్క లిక్కర్ స్కాం విషయంలో ఢిల్లీ వెళ్ళి ధర్నాలు చేసిన బిఆర్ఎస్ మంత్రులు ఎందుకు ప్రశ్నించడంలేదని ఆమె నిలదీశారు. బిఆర్ఎస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని స్రవంతి అన్నారు.

## భారీగా గంజాయి ద్రవపదార్థాల పట్టివేత

### ముగ్గురు నిందితుల అరెస్టు, ఒకరు పరార్



పట్టుబడిన ముగ్గురు నిందితులు, స్విఫ్ట్ కారు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జూలై 22 ప్రభాతవార్త:** నగర శివార్లలో పేట్రేగిపోతున్న గంజాయి ముఠాను పోలీసులు నిఘావేసి పట్టుకుని సుమారు రూ.లు.10లక్షల విలువగల ద్రవరూపంలోగల గంజాయిని స్వాధీనం చేసుకుని కారకులైన ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు శనివారం షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాచుపల్లి, సనత్‌నగర్ పోలీసులతోపాటు బాలానగర్, మాదాపూర్ స్పెషల్ ఆపరేషన్ టీమ్(ఎస్ఓటి) పోలీసు విభాగాలు సంయుక్తంగా నిఘా ఏర్పాటుచేసి గాలింపులు ప్రారంభించగా నిజాంపేట్ చౌరస్తావద్దనుండి గంజాయి సరఫరా అవుతుందనే సమాచారంతో విస్తృత తనిఖీలు నిర్వహించాయి. కారులో సుమారు రూ.లు.10లక్షల విలువైన 300 గంజాయి ద్రవపదార్థాన్ని మూడు వందల బాటిళ్లను నింపి సరఫరా చేస్తున్నముఠాను ఈ క్రమంలో స్వాదీనం చేసుకున్నారు. బాలానగర్ ఎస్ఓటి, బాచుపల్లి పోలీస్ లా ఆర్డర్‌సిబ్బందితో పాటు సనత్‌నగర్ లా అండ్ ఆర్డర్ పోలీసులతోపాటు మాదాపూర్ ఎస్ఓటి సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా షిఫ్టుకారులో తరలిస్తున్న నిషేదిత గంజాయి ద్రవరదార్థాన్ని స్వాదీనం చేసుకున్నారు. కారులో ఉన్న సూరారం వెంకట్‌రామ్‌నగర్‌లో నివసిస్తున్న బుద్‌రాజ్ యుతేష్‌వర్మ(27), సూరారం రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న మామిడి వెంకటహరికృష్ణ (28) , జీడిమెట్ల పరిధిలోని గాంధీనగర్‌లో నివసిస్తున్న ఇమ్రాన్(23)లను అదుపులోకి తీసుకున్నారు.కాగా ప్రవీణ్‌కుమార్, బోరబండ గాంధీనగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్(32),ఆంధ్రప్రదేశ్ పెద్దేరు గ్రామానికి చెందిన గాంధీపరారీలో ఉన్నట్లు బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 230 బాటిళ్లను, సనత్‌నగర్ పరిధిలో మరో 70 బాటిళ్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు బాలానగర్ పోలీస్ డిప్యూటీ కమిషనరేట్ పరిధిలో సుమారు 150 కిలోల గంజాయిని సీజ్ చేయడంతోపాటు కిలో గంజా ద్రవపదార్థాన్ని, వంద గ్రాముల ఎండిఎంఎను సీజ్‌చేసినట్లు తెలిపారు. నగరంలో యువత గంజాయికి బానిసలుగా మారి తమ ఉజ్వల భవిషత్‌ను పాడుచేసుకుంటున్నారని వీటినుండి యువతను, ప్రజల్ని కాపాడేందుకే సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవిద్ర ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు చేసి నేరస్తులను అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు.సమావేశంలో బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావుతోపాటు స్పెషల్ ఆపరేషన్‌టీమ్ డిసిపి అడిషనల్ డిసిపి పి.శోభన్‌కుమార్,బాలానగర్ సహాయ పోలీసుకమిషనర్ ఎ.గంగారామ్, కూకట్‌పల్లి ఎసిపి చంద్రశేఖర్ ,ఎస్ఓటి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్, సనత్‌నగర్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బాల్‌రాజ్, బాచుపల్లి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ సుమన్, స్పెషల్ ఆపరేషన్‌టీమ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు కిశోర్, సాయినాథ్, అర్జున్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ట్రిపుల్ఐటి స్నాతకోత్సవం

### హాజరైన నోబెల్ శాంతిబహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 22 ప్రభాతవార్త:** టెక్నాలజీతో పోటీ పడుతూ, కంప్యూటర్లతో కుస్తీలు పట్టే ట్రిపుల్ఐటి విద్యార్థులు తమ కళాశాల స్నాతకోత్సవ వేడుకలకు అచ్చమైన సాంప్రదాయ వేషదారణతో వచ్చి ఆకట్టుకున్నారు. గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ట్రిపుల్ఐటి) 22వ స్నాతకోత్సవాన్ని శనివారం గచ్చిబౌలి పరిధిలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతిసరోవర్‌లో గల గ్లోబల్‌పీస్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సంవత్సరం మొత్తం 519 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకోగా, ఇనిస్టిట్యూట్ చరిత్రలోనే అత్యధికంగా ఈ సంవత్సరం 25మంది పిహెచ్‌డి పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అకడమిక్ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌ను అందజేశారు. బిటెక్ సిఎస్ఈ విద్యార్థి ప్రత్యాంష పాండే ఈ సంవత్సరం ట్రిపుల్ఐటి గోల్డ్‌మెడల్‌ను అందుకోగా, ఈసిఈ డ్యూయల్ డిగ్రీ విద్యార్థి కందాల సవితా విశ్వనాథ్ బెస్ట్ ఆల్‌రౌండర్ మెడల్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి భారతీయ బాలల హక్కుల ఉద్యమకారుడు, నోబెల్ శాంతిబహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేయడంతో పాటు స్నాతకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ నేటి యువతకు గతంలో కంటే ఎన్నో అపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రిపుల్ఐటిలో చదివిన ఎంతోమంది నేడు వివిధ రంగాల్లో అగ్రభాగాన ఉన్నారని అన్నారు. ట్రిపుల్ఐటిలో చదివిన విద్యార్థుల్లో నుంచి భవిష్యత్తులో నోబెల్ బహుమతిని అందుకునే ఎత్తుకు ఎదగాలని అభిలాషించారు. విద్యార్థులకు ఈ రోజు ఎంతోముఖ్యమని, పట్టాలు అందుకోవడం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల కలలను నేరవేర్చిన రోజు అవుతుందన్నారు. మానవతా విలువలతో జీవిస్తూ, టెక్నాలజీని సామాన్య మానవుడికి ఉపయోగపడే విధంగా ప్రయత్నించాలని సూచించారు. బాలల హక్కుల సాధన కోసం తాను చేసిన పోరాటంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుకున్నారు. ట్రిపుల్ఐటి డైరెక్టర్ పిజె.నారాయణన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ట్రిపుల్ ఐటి క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో మొత్తం 131 కంపెనీలు రిజిస్టర్ చేసుకున్నాయని, 95 సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ఐటి గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ రాజిరెడ్డిలతో పాటు డీన్‌లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలను అందజేస్తున్న కైలాష్ సత్యార్థి తదితరులు

## భారీ వర్షాల దృష్ట్యా పారిశుద్ధ్యంపై

# ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### హైదరాబాద్ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు సూచించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి కమిషనర్ రోనాల్డ్ రోస్‌కి సూచించారు. శనివారం మేయర్ విజయలక్ష్మి ప్రధాన కార్యలయం తన చాంబర్‌లో పలు అంశాలపై కమిషనర్‌తో చర్చించారు. వర్షాకాలంలో డెంగ్యూ కేసులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నివారణకు ముందు జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించే ఐఈసి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని మేయర్ కోరారు. స్లమ్ ఏరియాలో ఎక్కువ దృష్టిసారించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన ముఖ్యంగా ఎస్ఎన్‌డిపి, నిర్వహణ ఇతర సామాజిక పనులపై దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్ రోస్ మాట్లాడుతూ ప్రతి రోజు పారిశుధ్య పనులను మెరుగుపరిచేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయడంపారిశుద్యంపై అధికారులకు, సిబ్బంది ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. జివిపి పాయింట్స్ పై ప్రత్యేక దృష్టి చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, వార్డు కార్యాలయాలను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టినట్లు కమిషనర్ వివరించారు.

## నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉన్నాం

### శిథిలావస్థలో 483 గృహాలు...వాటిలో 97 భవనాలను కూల్చివేశాం

### జిహెచ్ఎంసి కంట్రోల్ రూంను పరిశీలించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** నగరంలో గత నాలుగు రోజులు నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల నేపథ్యంలో నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉన్నామని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నగరవాసుల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారంపై ఆరాతీవారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో నగరవాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జిహెచ్ఎంసి ద్వారా ఏర్పాటు చేసిన 428 మాన్‌సూన్ అత్యవసర బృందాలతో అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని మేయర్ తెలిపారు.

428 మాన్‌సూన్ బృందాలతో పాటు డిఆర్ఎఫ్ 27 బృందాలు కూడా 24గంటల పాటు రాత్రింబవళ్లు తేడా లేకుండా అహర్నిశలు కష్టపడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా విశేష కృషి చేస్తున్నారని మేయర్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైన పనులున్నప్పుడే బయటకు రావాలని మేయర్ కోరారు. నగరంలో గత నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షాలకు మొత్తం 946 నీటి నిల్వలపై వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం అయినట్లు, అదే విధంగా 107 చెట్లు పడిపోయిన చెట్లను తొలగించడం జరిగిందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఐదు గోడలు పడిపోయిన ఫిర్యాదులు, లింగోజీగూడ, హిమాయత్‌నగర్, ఆదర్శ్‌నగర్, ఎన్‌టిఆర్‌నగర్, అల్తాఫ్‌నగర్ కాలనీలలో నీరు రావడం తొలగించడం జరిగిందన్నారు. నగరంలో కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు 483 గృహాలను గుర్తించగా వాటిలో 87 గృహాలను కూల్చినట్లు, గృహ యజమానుల కోరిక మేరకు 92 గృహాలకు మరమత్తులకు అనుమతి ఇచ్చారన్నారు. 135 గృహాలను ఖాళీ చేయించగా, 19 భవనాలను సీజ్ చేశారన్నారు. మరో 150 గృహాలు ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. నగరంలో ఎస్ఎన్‌డిపి ద్వారా ద్వారా చేపట్టిన 780 కోట్ల వ్యయంతో 36 పనులు చేపట్టగా అందులో 30 పనులు పూర్తయ్యాయని, ఎస్ఎన్‌డిపి పూర్తయిన ప్రాంతాలలో ఎలాంటి వరద ముంపు లేకుండా పోయిందన్నారు. మిగిలిన ఆరు పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. గతంలో కొన్ని లోతట్లు ప్రాంతాలు ఎప్పుడు జలమ యయ్యేవని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి 24గంటల పాటు పనిచేస్తుందన్నారు. రోడ్డుపై పడిన గుంతలను, ప్రధాన రహదారిపై సిఆర్ఎంపి కాంట్రాక్టర్, మిగిలిన ప్రాంతాలలో జిహెచ్ ఎంసి పూడుస్తున్నారని మేయర్ విజయలక్ష్మి తెలిపారు.

## నిండుకుండలా హుస్సేన్‌సాగర్

### లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేసిన అధికారులు

### సాగర్‌ను పరిశీలించిన మంత్రి తలసాని



**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** నగరంతో పాటు శివారున ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. గడిచిన రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హుస్సేన్ సాగర్ నిండింది. ఎగువ నుంచి కూడా పెద్ద ఎత్తున నీరు హుస్సేన్‌సాగర్‌లోకి వస్తుంది. దీంతో అధికారులు తూము గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అంతేకాకుండా లోతట్టు ప్రాంతాల ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను సూచించారు. హుస్సేన్‌సాగర్ గరిష్టనీటి మట్టం 514.75మీటర్లు కాగా ప్రస్తుతం నీటిమట్టం 513.41 మీటర్లు ఉంది. కాగా హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాలను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌లు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

## గెస్టు లెక్చరర్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలి

### సీఎంకి లేఖ రాసిన కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్టు లెక్చరర్లను యధావిధిగా కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ ఇప్పటికే కొనసాగుతున్న గెస్ట్ లెక్చరర్లను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శనివారం లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్స్‌గా విధులు కొనసాగిస్తున్నారని వాందరరినీ కొనసాగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండగా.. ఇంటర్ బోర్డు మాత్రం గెస్ట్ లెక్చరర్ల స్థానంలో కొత్తవారి నియామకానికి నోటఫికేషన్ జారీ చేయడం శోచనీయమన్నారు.ఈ విషయంపై హైకోర్టులో పిటిషన్ వేయగా పిటిషన్‌ను విచారించిన హైకోర్టు గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాల్సిందిగా మధ్యంతర ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని కూనంనేని తన లేఖలో పేర్కొన్నారు.గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆ లేఖలో గుర్తు చేశారు.

## ఇంజినీరింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు 77.1 శాతం మంది అర్హత

### పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేవారు 47.5 శాతం మంది

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థుల్లో మొదటి విడతలో సీట్లు పొందిన వారిలో 77.1 శాతం మంది ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత కలిగి ఉన్నారు. అందులో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వారు 47.5 శాతం ఉండగా.. 52.5 శాతం మంది మినిమమ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 35,000 పొందే వారు ఉన్నారు. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ ఏడాది మొదటి విడతలో 70,665 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. వారిలో 54,467 మంది ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హత కలిగిన వారు ఉన్నారు. అంటే మొత్తం సీట్లు కేటాయించబడిన వారిలో 77.1 శాతం మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హత కలిగి ఉన్నారు. వారిలో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వారు 25,869 మంది ఉన్నారు.మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వారిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు 11,555 మంది ఉన్నారు. వారు కాకుండా ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారు 11,822 మంది ఉన్నారు. వీరితోపాటు బీసీల్లో 10వేలలోపు ఇంజనీరింగ్ ర్యాంక్ వచ్చిన వారు 2492 మంది ఉన్నారు. మొత్తం 25,869 మంది ఉన్నారు. వీరు సీటు కేటాయించిన బడిన వారిలో 47.5 శాతం ఉన్నారు. ఇక బీసీల్లో 10వేల కంటే ఎక్కువ ర్యాంక్ ఉండి.. ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న వారు.. అంటే వారి ఫీజులో రూ. 35,000 రీయింబర్స్ చేసే విద్యార్థులు 28,598 మంది ఉన్నారు. వారు మొత్తం సీట్లు కేటాయించబడిన వారిలో 52.5 శాతం మంది ఉన్నారు. అంటే ప్రస్తుతం కాలేజీల్లో మినిమమ్ ఫీజు రూ. 45,000 చేశారు. 10వేల కంటే ఎక్కువ ర్యాంక్ వచ్చి రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న వారిలో ప్రభుత్వం రూ. 35,000 చెల్లిస్తే మిగిలిన రూ. 10,000 విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుంది. మినిమమ్ ఫీజు కంటే ఎంత ఎక్కువ ఫీజు ఉంటే.. వాటిలో రూ. 35,000 ప్రభుత్వం చెల్లిస్తే మిగిల్దిన ఫీజును విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఒక కాలేజీలో ఫీజు రూ. 75,000 ఉంటే.. వాటిలో ప్రభుత్వం నుంచి రూ. 35,000 చెల్లిస్తే.. మిగిలిన రూ. 40,000 విద్యార్థి చెల్లించాల్సి ఉంటుంది.

## మణిపూర్ అల్లర్లను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** మణిపూర్‌లో మైతాహి కుకి వర్గాల అల్లర్లను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒకవైపు సభ్య సమాజం తలదించుకునే రీతిలో సంఘటనలు జరిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. మాటమాటకు డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనే బిజెపి నాయకులు, అక్కడ కేంద్రంలో ఇక్కడ రాష్ట్రంలో ఉంది బిజెపి ప్రభుత్వమే అన్నారు. మరి ఏ ఇంజన్ ఫెయిల్ అయిందో చెప్పాలని కోరుతున్నామన్నారు. మణిపూర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం శాంతియుత కమిటీని మణిపూర్‌కు పంపించారు. అంతేకాకుండా అఖిలపక్ష నాయకులను మణిపూర్‌కు పంపించాలన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన తరువాత ఎక్కువ అల్లర్లు జరుగుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వం

మధిర మున్సిపాలిటీ కార్యాలయం, ఖమ్మం జిల్లా

Roc No.E1/11/2023-24/334, **టెండరు ప్రకటన** తేది: 21.07.2023

1. మధిర మునిసిపాలిటీలో మునిసిపల్ కార్యాలయ భవనం యొక్క ఫర్నీచర్ మరియు మౌళిక సౌకర్యాల ఐటమ్‌లకు కొటేషన్‌లు కోరబడుతున్నవి. 2. అదే మునిసిపాలిటీలో గ్రంధాలయానికి ఫర్నీచర్ మరియు మౌళిక సౌకర్యాలకు కొటేషన్‌లు కోరబడుతున్నవి. ప్రారంభ తేదీ: 22.07.2023. చివరి తేది: 25.07.2023. తదుపరి వివరాలకు మునిసిపల్ ఇంజనీర్ (7995075404) మధిర మునిసిపాలిటీ సంప్రదించండి.

సం/-. కమిషనర్, మధిర మున్సిపాలిటీ.

DIPR.No.4516-PP/CL/Advt/1/2023-24 తేదీ: 22.07.2023



**TIRUPATI SMART CITY CORPORATION LIMITED**
TIRUPATI (A.P)

**e-TENDER NOTICE**
Ref. Number: TSCCL/NIT/65
Dated: 22-07-2023

**NOTICE INVITING TENDER**

Tirupati Smart City Corporation Limited, Tirupati Invites Online bids from interested and eligible bidders to participatte for e-procurement vide IFB No.01/23-24/Smart Ciry/ To Dated: 22-07-2023. Bidders are advised to visit e-procurement market place at https://tender.apeprocurement.gov.in from 27-07-2023 to download the tender document and detailed Instructions. For any assistance regarding participation in the e-tender contact, Superintending Engineer, e-mail: tsccltirupati@gmail.com. The duly completed documents have to submit tender on online and the only be considered.

All other details including any extension, clarifications, amendments, corrigendum, addendum etc., will be uploaded on the above mentioned website only and shall not be published in any other sources.

The TSCCL reserves the right to accept or reject any or all Tender offeres in part or full without assiging any reasons thereof.

**Sd/- Smt.D.Haritha.,** I.A.S.,
Managing Director, Tirupati Smart City Corporation Limited, Tirupati


## గంధం చెట్లు నరికిన ఘటనపై వారం రోజుల్లో రిపోర్టు సమర్పించాలి

### ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్,చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జైస్వాల్



జూపార్కులో గంధం చెట్లను నరికి వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న లోకేష్ జైస్వాల్

**హైదరాబాద్ (చార్మినార్), జూలై 22 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును శనివారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ తెలంగాణ ఫారెస్ట్,(వైల్డ్ లైఫ్) రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జైస్వాల్ పలువురు అధికారులతో కలిసి సందర్శించారు. జూపార్కులోని అన్ని జంతువులకు సంబంధించిన ఎన్‌క్లోజర్‌లను తిలకించారు.వర్షాకాలం సందర్భంగా జూపార్కులోకి వస్తున్న వరద నీరు,జంతువుల సంరక్షణ కోసం తీసుకుంటున్న ఏర్పాట్లపై ఆయన అధికారులతో కలిసి సమావేశంలో చర్చించారు. కాగా ఈ నెల 20వ తేదీ తెల్లవారు జామున కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు జూపార్కులోకి ప్రవేశించి ఏడు గంధం చెట్లను నరికి వేసి చెక్కలను తీసుకెళ్లారు.కొన్ని ముక్కల ను జూపార్కులో విడిచి పెట్టి వెళ్లి పోయారు.కిషన్‌బాగ్ నౌ నెంబర్ ప్రాంతం సమీపంలోని జూపార్కు లోపల ప్రాంతంలో దాదాపు పదిహేను గంధం చెట్లు ఉన్నాయి. వాటిలో ఏడు గంధం చెట్లను ఈ నెల 20వ తెల్లవారు జామున గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లారు. కొన్ని ముక్కలను విడిచి వెళ్లారు.కాగా జూపార్కులో ఏడు గంధం చెట్లను గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన ప్రాంతాన్ని శనివారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ తెలంగాణ ఫారెస్ట్,(వైల్డ్ లైఫ్) రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జైస్వాల్,జూపార్కు డైరెక్టర్ వినయ్ కుమార్,జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజిరావు పాటిల్‌తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ తెలంగాణ ఫారెస్ట్,(వైల్డ్ లైఫ్) రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జైస్వాల్ భవిష్యత్తులో జూపార్కులో ఇలాంటి సంఘటనలు జరగకుండ తగు చర్యలు తీసుకోవాలని,జూపార్కులో జరిగిన గంధం చెట్లు నరికి వేసిన సంఘటనకు సంబంధించి సమగ్రమైన విచారణ జరిపివారం రోజులలో రిపోర్టు సమర్పించాలని ఆయన సంబంధింత అధికారులను ఆదేశించారు. తీసుకెళ్లారు.కొన్ని ముక్కలను జూపార్కులో విడిచి పెట్టి వెళ్లి పోయారు.కిషన్‌బాగ్ నౌ నెంబర్ ప్రాంతం సమీపంలోని జూపార్కు లోపల ప్రాంతంలో దాదాపు పదిహేను గంధం చెట్లు ఉన్నాయి. వాటిలో ఏడు గంధం చెట్లను ఈ నెల 20వ తెల్లవారు జామున గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లారు.కొన్ని ముక్కలను విడిచి వెళ్లారు.కాగా జూపార్కులో ఏడు గంధం చెట్లను గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన ప్రాంతాన్ని శనివారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ తెలంగాణ ఫారెస్ట్,(వైల్డ్ లైఫ్) రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జైస్వాల్,జూపార్కు డైరెక్టర్ వినయ్ కుమార్,జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజిరావు పాటిల్‌తో కలిసి సందర్శించారు.

దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దేశంలో మూడోవంతు భాగంగా సాధారణ వర్షపాతం ఉండగా, 34 ప్రదేశాల్లో తక్కువ వానలు పడ్డాయి. ఇక 32శాతం భూ భాగంలో అసాధారణ స్థాయిలో వర్షపాతం నమోదైంది. మధ్య భారతదేశంలో వచ్చేనాలుగు రోజులు భారీవర్షాలు కురియనుండగా, పశ్చిమ భారతదేశంలోని కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, గుజరాత్‌లలో వచ్చే నాలుగు రోజుల్లో భారీనుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. దక్షిణ భారతదేశం, ఈశాన్య భారతదేశంలో భారీవర్షాలు, తూర్పు భారతదేశంలో భారీనుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రధానంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే వీలుంది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి. ఎపిలోని ఉమ్మడిపశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, నెల్లూరు తదితర జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 26వ తేదీవరకూ కొన్నిప్రాంతాల్లో భారీవర్షాలు, మరికొన్ని చోట్ల ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలో నెల రోజుల వర్షం ఒక్క రోజే గురువారం 34.5 మిలీన మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. మరోపక్క బంగాళాఖాతంలో అల్పపీడనం, నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణలో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు, ఇళ్లు జలదిగ్బంధంలోకొట్టుమిట్టాడుతుండగా, పలుచోట్ల ఇళ్లు కూలిపోయాయి. బస్టాండ్లు, దుకాణాలు, పాఠశాలలు, ఆసుపత్రి ఆవరణలు చెరువులను తలపిస్తున్నాయి.

# భారీ వర్షాలతో జల దిగ్బంధం

**సిహెచ్ వి వి రఘుబాబు**

దేశంలో కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షపాతం కొనసాగుతుంటే, మరి కొన్నిచోట్ల అసాధారణ స్థాయిలో పొడి వాతావరణం నెలకొంది. ఉత్తర, నైరుతి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుంటే, దక్షిణ ప్రాంతంలో పొడి వాతావరణం నెలకొన్నాయి. తెలంగాణలో పూర్తిగాను, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలతోపాటు, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. తెలంగాణలో జూన్ నెలలో 51 శాతం వర్షపాతం లోటు ఉంటే అది ఈ వారంలో కురిసిన వర్షాలతో సాధారణ వర్షపాతాన్ని మించి ఎక్కువ నమోదైంది. అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం జూన్ నుండి ఇప్పటికీ 24 శాతం లోటుతోనే ఉంది. ఇక రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, త్రిపుర, తదితర రాష్ట్రాలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశాతీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలోని పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీనికి తగినట్లుగా ఈ నెల 24వ తేదీన వాయువ్యం, దానిని ఆనుకునిఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమార్థ గోళంలో సంభవించే భౌగోళిక పరిణామాలు అతి చురుగ్గా ఉండటం, వాటికి రుతుపవనాలు తోడవ్వడంతో ఉత్తరాదిని భారీవర్షాలు ముంచెత్తుతున్నాయి. ఉత్తర భారత దేశంలో కుండపోత వర్షాలు కొనసాగుతుండటంతో ఇప్పటి వరకూ దాదాపు 120మంది మరణించారు. గతవారం వర్షం ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్‌ప్రదేశ్‌లోనే దాదాపు 82 మంది ప్రాణాలు కోల్పోగా, 92మంది గాయపడ్డారు. కుండపోత వర్షాల కారణంగా రాష్ట్రంలో 79 ఇళ్లు ధ్వంసం కాగా, మరో 333ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదల కారణంగా రాష్ట్రానికి దాదాపు 1,050కోట్ల రూపాయల మేరనష్టం వాటిల్లింది. పంజాబ్, హర్యానాలలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కారణంగా 20 మంది ప్రాణాలుకోల్పోయారు. ఈ రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేవాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తీవ్రత తగ్గుముఖం పట్టినా, పలు ప్రాంతాలు ఇంకా వరదలోనే ఉన్నాయి. పొరుగునే ఉన్న ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతో 9మంది యాత్రికులు మరణించగా, 13 మంది గాయపడ్డారు. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా తీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలోని పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది. ఈనెల 24వ తేదీన వాయువ్యం, దానిని ఆనుకుని ఉన్నన పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడం ఏర్పడే అవకాశం ఉంది. ఉత్తర భారత దేశంలో వర్ష బీభత్సం



కొనసాగుతోంది. పలురాష్ట్రాల్లోనభారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగ ఉత్తరాఖండ్ గంగోత్రి-యమునోత్రి నేషనల్ హైవేపై భారీగా కొండచరియలు విరిగి పడుతున్నాయి. దీంతో జాతీయ రహదారి మూతపడింది. మనేరి, మెల్గుగాడ్, సయాంజ్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రమాదరకంగ ఉంది. మరోవైపు యమునానదీ ప్రవాహం నిలకడగా ప్రమాదరకరస్థాయికి ఎగువనే కొనసాగుతోంది. ఢిల్లీలో దాదాపు 26వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఢిల్లీలో యమునానది 205.55 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించి నదిఒడ్డున ఉన్న పలు లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. నీటి మట్టం ప్రమాదరకంగా 207.49 మీటర్ల మార్కును తాకింది. ఇది 1978లో నమోదైన అత్యధిక రికార్డును అధిగమించింది. మరోవైపు ఆగ్రాలో యమునా నది 45ఏళ్ల తొలిసారి తాజ్‌మహల్ గోడలను తాకింది. ఈ కట్టడం చుట్టుపక్కల ఉన్న తోటలు పూర్తిగా నీట మునిగాయి. ముంబాయిలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. మహారాష్ట్ర, కర్ణాటక లోని బెళగావిలో భారీ వర్షాల కారణంగా ఆనకట్టలు వేగంగా నిండుతున్నాయి. ముఖ్యంగా కృష్ణానది, దాని ఉపనదుల్లో భారీగా నీరు చేరుతోంది. కర్ణాటకలోని ఉడిపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ జిల్లాల్లో ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. అస్సాంలో పలు నదులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయి. భూటాన్ నుండి ఈ రాష్ట్రంలోని బక్సా, బార్పేట జిల్లాల నుండి ప్రవహించే బెకి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక జూన్ నుండి ఈ నెల రెండో వారం వరకూ 51 శాతం లోటు వర్షపాతం నెలకొన్న తెలంగాణలో వారం రోజుల్లోఎడతెరిపిలేని వర్షాలతో దాన్ని అధికమించి సాధారణం కంటే ఎక్కువనమోదైంది. వర్షాకాలం ప్రారంభమైన జూన్ నుండి ఇప్పటి వరకూ 282.9 మిల్లీమీటర్ల సాధరణ వర్షపాతానికిగాను 20 శాతం ఎక్కువగా 349 మల్లీ మీటర్లు నమోదైంది. అయితే రాష్ట్రంలోని ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం 21 శాతం చొప్పున స్వల్పలోటు నెలకొంది. రాష్ట్రంలోనే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే అత్యధికంగా 70నుండి 82 శాతం వర్షపాతం నమోదైంది. కాగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జన జీవనం అస్తవ్యస్థం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా వాగులు, వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తుండగా, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో పలు గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు, ఛత్తీస్‌గఢ్‌లో పడుతున్న వానలతో రాష్ట్రంలోని ఏజెన్సీ గ్రామాల్లో మారుమూలాగా ఉన్న కొండ వాగులు విరుచుకు పడుతున్నాయి. దీంతో గిరిజన ప్రాంతాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. హైదరాబాద్‌తో సహా వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మురుగు నీటి కాల్వలు సైతం పొంగిపొర్లుతూ జనావాసాలను ముంచెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారు. వివిధ చోట్ల పలు ఇళ్లు కూలిపోయాయి. వరద తాకిడికి రోడ్లు కల్వర్టులు, వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో పలు జిల్లాల్లోని సాధారణ ప్రాంతాలతో పాటు, ఏజెన్సీ ఏరియాలకు సంబంధాలు కట్ అయ్యాయి. రాష్ట్రంలోని పలు చోట్ల ఇళ్లు కూలాయి. చెట్లు, విద్యుత్ స్థంభాలు పడిపోవడంతో కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక హైదరాబాద్‌లో అయితే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో అన్ని శాఖలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి. 40 మంది బృందం సిద్ధంగా ఉంచారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 426 మాన్సూన్ ఎమెర్జెన్సీ బృందాలు, 157 స్టాటిక్ టీంలను ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో ఉన్న 339 నీటి నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల్లో 21.8 నుండి 52.6 శాతం వరకూ లోటు వర్షపాతం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ఇప్పటి వరకూ 207.4 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 157.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. ప్రధానంగా రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో 52.6 శాతం, విశాఖపట్నంలో 28.4 శాతం, కాకినాడలో 24.4 శాతం, కోనసీమలో 40.1 శాతం, పశ్చిమ గోదావరిలో 40.7 శాతం, ఎన్టీఆర్‌లో 27.3 శాతం, పల్నాడులో 25.5 శాతం, నెల్లూరులో 47.8 శాతం, కర్నూలులో 21 శాతం, నంద్యాలలో 21.8 శాతం, అనంతపురంలో 24.1 శాతం, సత్యసాయిలో 33.2 శాతం, వైఎస్సార్‌లో 48.5 శాతం, అన్నమయ్యలో 45.4 శాతం, చిత్తూరు జిల్లాలో 23.6 శాతం చొప్పున లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో సాధారణ వర్షపాతం రికార్డయింది. ●

# సిగ్గు..సిగ్గు!

మణిపూర్

**ఎ.వి.వి ప్రసాద్**

తెగల మధ్య రగులుతున్న సెగలు మానవత్వానికే తలవంపులు తెస్తున్నాయి. అటు కుకీ, ఇటు మైతీ. ఈ రెండు తెగల సంకుల సమరంలో మణిపూర్ మండిపోతోంది. అయినా దేశమంతా చోద్యంచూస్తోంది. కొందరు వ్యక్తులు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడమేమిటి? అసలు పరిస్థితి అంత వరకు రానివ్వడమేమిటి? దాదాపు మూడు నెలలుగా పరిస్థితులు ఎంతో క్షీణించినా, ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నా ఏవో మీడియా ప్రకటనలు చేయడం మినహా ఎవరు పట్టించుకొంటున్నారు? నిజానికి మైతీ తెగవారు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. వారిని గిరిజనుల్లో చేర్చే అంశం పరిశీలించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంతో గత మే నెలలో ఒక్కసారిగా జాతుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. అవి గాలివానలా మారి ఒకరినొకరు చంపుకొనడాలు, ఒకరి ఇల్లు మరొకరు తగలబెట్టడాలు దాకా వెళ్లాయి. అత్యాచారాలు మితిమీరిపోయాయి. మొత్తం రాష్ట్రమంతా అగ్నిగుండంలా మారింది. ఇంతవరకు వచ్చినా, ప్రభుత్వాలు పరిష్కారం కనుగొనలేకపోతున్నాయి. గత బుధవారం (19 జులై) వెలుగులోకి వచ్చిన ఓ విడియో అగ్నిలో మరింత ఆజ్యం పోసింది. ఆ విడియోలో కనిపించిన దృశ్యాలు నిజంగానే అమానుషం. జాతి మొత్తం సిగ్గుపడే దృశ్యాలవి. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పీ అనే జిల్లాలో జరిగిన ఆ సంఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆలస్యానికి కారణం ప్రజలకి ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడం. ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మూడు నెలలుగా కొనసాగుతున్న జాతుల ఘర్షణలో ఎన్నెన్నో అమానవీయ ఘటనలు. మెజారిటీ మైతీలకు, మైనారిటీలైన కుకీ, నాగా, మరికొన్ని జాతులకు మధ్య అవిచ్ఛిన్నంగా ఘర్షణలు చెలరేగడానికి కారణాలు చాలా ఉన్నా, ప్రధానంగా చెప్పవలసింది ఆ తీర్పునే. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొందరు వక్రీకరించడంతో గిరిజన తెగల్లో ఆగ్రహజ్వాలలు పెల్లుబికాయి. కాంగ్‌పోక్పీ జిల్లాలో రెండు తెగల మధ్య మే3వ తేదీన రగిలిన హింస క్రమంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఒక తెగవారు మరోతెగపై నిర్దాక్షిణ్యంగా దాడులు జరిపారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు లక్ష్యంగా ఆ దాడులను కొనసాగించడంతో అది కొద్దిరోజుల్లోనే రాష్ట్రమంతా వ్యాపించింది. బిప. యనోమ్ అనే గ్రామంలోని కొందరు గిరిజనులు వలసపోతుండగా ఓ పెద్దగుంపు ఆ గ్రామంలోకి ప్రవేశించి ఇళ్లను దగ్ధం చేయడం అప్పట్లో తీవ్ర సంచలనం కలిగించింది. కనీసం అప్పుడైనా రాష్ట్రప్రభుత్వం తగినజాగ్రత్తలు తీసుకొని ఉంటే హింసాకాండ ఇంత తీవ్రరూపం దాల్చేది కాదు. ఓఇద్దరు, ముగ్గురు ఆ ఘటనల్లో మరణించారు కూడా. ఒక తెగవారు మరోతెగకు చెందిన కొందరు మహిళలపై అత్యాచారాలు జరిపి ఆ ఊరేగింపు జరపడం అప్పట్లో బయట ప్రపంచానికి తెలియలేదు. ఇంటర్నెట్‌పై విధించిన నిషేధం ఎత్తివేయడంతో ఆ విడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చి ఆ దారుణాలను బహిర్గతంచేసింది. ఇది ఒకచిన్నవిడియో మాత్రమే. దాన్నిబట్టి చూస్తే గత మూడు నెలలుగా ఇంకెన్ని ఘోరాలు జరుగుతున్నాయో అర్థమవుతుంది. కుకీలతో సమానంగా మైతీలకు గిరిజన హోదా ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదేమో! అనిపిస్తుంది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హింసాత్మక ఘటనలపై నిర్లక్ష్యంగా మాట్లాడడం, 'అటువంటి ఘటనలు మామూలే' అన్నట్లుగా వ్యాఖ్యానించడం మరింతగా అశాంతి పెరగడానికి కారణమవుతోందని చెప్పవచ్చు. ఆదివాసీ యువతులు ప్రాణరక్షణ కోసం పారిపోతుండగా పోలీసులే వారిని మరోవర్గం వారికి పట్టుకొని అప్పగించారనే ఆరోపణలు కూడా అతిదారుణం. ఇటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాతనైనా ముఖ్యమంత్రి తగిన విధంగా స్పందించకపోవడం చూస్తే మణిపూర్‌లో అసలు ప్రభుత్వమన్నది ఉన్నదా?అనే సందేహంకూడా కలుగుతుంది. అసలు మణిపూర్‌లో ఏంజరుగుతోంది? అనే ప్రశ్నకు సరైనసమాధానమే అందడం లేదు. నిజంగా రెండు తెగలమధ్య పోరాటమేనా? లేక అంతకంటె రాజకీయం ఏదైనానడుస్తున్నదా? అనేసందేహం కూడా కలుగుతుంది. ఆదివాసీల భూములను హస్తగతం చేసుకొనడానికి రాజకీయ నేతలే ఇటువంటి అశాంతి వాతావరణం సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏదైతేనేం! సాధారణ గిరిజనులు అత్యాచారాలకు గురవుతున్నారు. ప్రాణాలు కోల్పోతున్నారన్నది మాత్రంనిజం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లుతెరచి ఈ దారుణ మారణ కాండను ఆపవలసి ఉంది. సమస్యకు మందువేయకుండా సైనికులను పంపితే మాత్రంప్రయోజనం ఏం ఉంటుంది. మరికొన్ని ప్రాణాలు గాలిలో కలవడంతప్ప! మొదట రెండుతెగల మధ్యపోరుగా మొదలైనా, తర్వాత మతం రంగు కూడా పులుముకొంటోంది. ఒకవర్గం ప్రార్థనా మందిరాలు ధ్వంసంకావడం చూస్తే, వాటివెనుకచాలా రాజకీయంనడుస్తున్నదనే అభిప్రాయమే కలుగుతుంది. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలపై సుప్రీం కోర్టు తక్షణమేస్పందిస్తూ కేసును సుమోటోగా స్వీకరించి 'మీరు తగినచర్యలు తీసుకొంటారా, లేక మమ్మల్నే రంగంలోకి దిగమంటారా' అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించింది. ప్రధాని మోడీకూడా దోషులను కఠినంగా శిక్షిస్తామంటూ ప్రకటన చేశారు. విపక్షాలు కూడా పార్లమెంటులో ధ్వజమెత్తాయి. ఇప్పుడు దేశంలోనే కాదు, ప్రపంచం అందరిదృష్టి కూడా మణిపూర్ పైనే ఉంది. 2003నాటి హింసాకాండలో 120మంది మరణిస్తే, ఇప్పుడు 200దాటారు. అందుకే అటుకుకీ, ఇటుమైతీలు ఇద్దరికి న్యాయం జరిగేలా కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవలసిఉంది. ఇప్పటికేచాలాఆలస్యమైంది. ఇంకా ఆలస్యంచేస్తే మణిపూర్‌లో మంటలే మిగులుతాయి. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే ఏప్రభుత్వానికి ఇది మంచిదికాదన్నది గ్రహించాలి. ●



హింసాకాండ

# రిషి గ్రాఫ్‌కు ఉప ఎన్నికలు బ్రేక్!

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్‌లోని మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండుస్థానాలు లేబర్‌పార్టీ విజయం సాధించుకోవడంతో అధికారంలోని కన్సర్వేటివ్‌లకు కొంత ఝలక్ ఇచ్చినట్లయింది. ప్రజల్లో అధికారంలో ఉన్న టోరీపార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లుతోందా? ఇదే విజయాలు వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటుఎన్నికల్లో కన్సర్వేటివ్ ఓటుబ్యాంకుపై ప్రభావం పడుతుందా అన్నది ఇపుడు అధికార పార్టీలో నలుగుతున్న చర్చ. ఒకవిధంగా చెప్పాలంటే ప్రధాని రిషిసునక్‌కు ఇదొక తలనొప్పి సమస్యేనని చెప్పాలి. రాజకీయంగా బలపడాలంటే సునక్ పార్టీ ఓటుబ్యాంకును ముందు పరిరక్షించుకోవాలి. మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడంద్వారా కన్సర్వేటివ్స్‌కు తిరుగులేదని చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపైనే ఉంది. ఇప్పటికే ముగ్గురుప్రధానులు మారి అస్తవ్యస్త రాజకీయ వ్యవస్థతో నడుస్తున్న బ్రిటన్‌లో ప్రధానిగా రిషి సునక్ వచ్చినప్పటినుంచి ఆర్థిక సుస్థిరత, రాజకీయ సుస్థిరత ఏర్పడుతుందని అందరూ భావించారు. అందుకు తగినట్లుగానే సునక్ తన శక్తిమేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్రెగ్జిట్ తర్వాత స్వతంత్ర బ్రిటన్‌కు సొంత ఆర్థికవ్యవస్థ, విదేశాలతోను, అటు యూరోప్ తోను కొత్తసంబంధాలు పటిష్టం చేసుకోవడం, పెట్టుబడులు, వాణిజ్యపరంగానే కాకుండా కొత్త దౌత్యబంధాలు పెంచుకోవాల్సిన గురుతరబాధ్యత పడింది. డేవిడ్ కామెరూన్, థెరిస్సామే, ఆతర్వాత బోరిస్ జాన్సన్ తర్వాతమరలా లిజ్‌ట్రస్‌లు ప్రధానులుగా పనిచేసారు. రాజకీయ అనిశ్చితితో కొనసాగిన బ్రిటన్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ ఇపుడు తనసమర్థతను చాటిచెప్పే సమయంవచ్చింది. తనదైన సంస్కరణలతో వచ్చే ఎన్నికలకు బాటలువేయాలి. అందుకోసంఇప్పటి నుంచే పనిచేయాల్సిన తరుణంలో ఈఉప ఎన్నికలు కొత్త సునక్ ప్రతిష్టను దెబ్బతీసాయనే చెప్పాలి. మూడింట మూడూకూడా ఇతర పక్షాలకుపోకుండా బోరిస్ జాన్సన్‌సీటును కైవసంచేసుకుని టోరీపార్టీ కొంత వైట్ వాష్‌నుంచి నిలదొక్కుకోగలిగింది. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ముఖ్యంగా బోరిస్‌జాన్సన్ రాజీనామాచేసిన ఉక్స్‌బ్రిడ్స్ స్థానం. ప్రతిపక్ష లేబర్ అభ్యర్థి గెలవాలంటే 7.5శాతంఓట్లు సాధించాలి. అయితే తనపార్టీకి 15 శాతం ఓట్లు లభించడంతో టోరీ అభ్యర్థిగెలిచారు. అదే సమయంలో లేబర్‌పార్టీ సెల్బీ ఐన్‌స్టీ స్థానాన్ని 23.7శాతం ఓట్లతో చేజిక్కించుకుంది. గతంలో కన్సర్వేటివ్స్ చేతిలో ఉన్న ఈ స్థానం ఇపుడు లేబర్‌పార్టీకి వెళ్లిపోయింది. గతంలో జరిగిన ఉపఎన్నికల్లో లేబర్ పార్టీ గెలిచిన సందర్భాలు లేవు. అటువంటిది ఈసారి లేబర్‌పార్టీ అభ్యర్థి గెలిచారు. ఇక సోమర్టన్ అండ్ ఫ్రోమ్ స్థానంలో లిబరల్ డెమొక్రాట్లు 29శాతం ఓట్లు సాధించి గెలిచారు. ఈ ఎన్నికలను బట్టిచూస్తే కన్సర్వేటివ్‌పార్టీకి మిశ్రమ ఫలితాలు వచ్చినట్లే భావించాలి. ఇప్పటివరకూ జరిగిన ఉప ఎన్నికల్లో నార్త్ షాప్‌షైర్, టివర్టన్, హానిటన్ స్థానాల్లో జరిగిన ఉపఎన్నికల్లో కూడా లిబరల్ డెమొక్రాట్లు గెలుపొంది తమ పట్టునిలుపుకున్నారు. ఈ ఉపఎన్నికతో ప్రధాన ప్రతిపక్షం లేబర్ పార్టీకి అధికారపక్షం స్థానం ఇచ్చినట్లయింది. ఇదే టోరీ ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇదే తీరు కొనసాగితే అధికార కన్సర్వేటివ్స్‌కు మరింత కష్టకాలం ఎదురవుతుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. అదే సమయంలో ప్రధానిగా రిషిసునక్‌కు సైతం గట్టిపోటీ ఎదురవుతుంది. అంతేకాకుండా ఓటుబ్యాంకును పరిరక్షించుకోవడం సునక్‌కు అతిపెద్ద సవాలుగా మారుతుంది. తాజాగా ఉపఎన్నికల్లో స్థానిక సమస్యలే ప్రభావంచూపించాయి. లండన్‌మేయర్ సాదిక్‌ఖాన్ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలే దోహదంచేసాయి. మేయర్ తన ప్రతిపాదనల్లో లండన్‌లోని తక్కువ ఉద్గారాల జోన్‌పరిధిని రాజధాని ఔటర్‌వరకూ విస్తరించడం వంటివి కన్సర్వేటివ్స్‌కు మేలుచేసాయి. ఇక సెల్బీ, సోమర్టన్ ఎన్నికల్లో సోమర్టన్‌లో 30శాతం కన్సర్వేటివ్‌పార్టీకి ఓటుబ్యాంకు గండిపడింది. సెల్బీలో అయితే 26 పాయింట్ల తేడా కనిపిస్తోంది. అయితే అంతమాత్రాన టోరీపార్టీకి కష్టకాలం ఉంటుందని చెప్పలేమని కూడా రాజకీయ నిపుణులు చెపుతున్నారు. వాస్తవానికి గత రెండేళ్లలోజరిగిన ఉప ఎన్నికల్లో ఓటర్లు కన్సర్వేటివ్స్ పట్ల అసంతృప్తితో ఉన్నారు. అందువల్లనే ప్రతిపక్షం వైపు మొగ్గుచూపించారు. స్థానిక సమస్యలే ఈ ఉప ఎన్నికల్లో కీలకం అయినట్లు చెప్పాలి. ఉక్స్‌బ్రిడ్, సెల్బీ స్థానాల్లో లిబరల్ డెమొక్రాట్ ఓట్లు భారీగా తగ్గాయి. సోమర్టన్‌లో లేబర్‌పార్టీ ఐదోస్థానానికి పడిపోవడం కన్సర్వేటివ్స్‌కు కొంత కలిసొచ్చింది. ఉక్స్‌బ్రిడ్జ్‌లో లేబర్ అభ్యర్థి సర్‌కౌఐర్ స్టార్మర్ ఎన్నికల వ్యూహం పనిచేయలేదనే చెప్పాలి. ఇక లిబరల్ డెమొక్రాట్లకుమాత్రం నాలుగో ఉపఎన్నిక కూడా తమకే దక్కడంతో పార్టీ చీఫ్ సర్ ఎడ్ డేవీ సంతోషంతో ఉన్నారు. అయితే జాతీయ ఎన్నికల్లో మాత్రం లేబర్‌పార్టీ భారీస్థాయిలో ఎంపిలను దక్కించుకుంటున్నది. లిబరల్ డెమొక్రాట్లకు ఆశించినంతగా ఓటుబ్యాంకు పెరగడంలేదు. మొత్తం ఉపఎన్నికల్లో ఒకే ఒక్కస్థానం గెలుచుకోవడంతో టోరీ నాయకుడికి ఇపుడు కొత్తవ్యూహాలుఅవసరమయ్యాయి. పౌరసేవలు సతమతం, ఆర్థికవృద్ధిలో మందగమనం, జీవన ప్రమాణాలు పడిపోవడంవంటి వాటిని రిషి సునక్ సమర్థవంతంగా ఎదుర్కొనాల్సి ఉంటుంది. సంస్కరణలు, కొత్త విధానాలతో ప్రజలను ఆకట్టుకోగలుగుతామని టోరీ నేతలు భావించడం కూడా కొంత కష్టమే అయినప్పటికీ సంక్షేమ తాయిలాలు అమలు చేయకపోతే బ్రిటన్‌లోకూడా కన్సర్వేటివ్స్‌కు వచ్చే ఎన్నికల్లో కొంత కష్టకాలం తప్పదన్నది నిర్వివాదాంశం. తన అద్వితీయ ఆర్థిక సంస్కరణలతోను, కొవిడ్ ప్యాకేజిలతోను పేరుతెచ్చుకున్న రిషిసునక్ ఈ గ్రేస్ పీరియడ్‌ను దాటుకుని రావాలి. పార్టీగేట్ కుంభకోణంతో రాజీనామా చేసిన బోరిస్ వల్ల కన్సర్వేటివ్స్‌కు వచ్చిన అపప్రదను తొలగించే బాధ్యత కూడా రిషిసునక్ దేనని నిష్కర్షగా చెప్పాల్సిందే. ●



రిషిసునక్

# అసైన్డ్ చట్ట సవరణ సమంజసమేనా?

**బొల్లిముంత సాంబశివరావు**

వైసీపీ ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు చేసి భూముల లబ్ధిదారులకు అన్ని చట్టబద్ధత కలిగిన హక్కులు కల్పిస్తామని, దీనివలన భూముల క్రయవిక్రయాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని మంత్రివర్గ అవసరానికి అసైన్డ్‌దారులు భూములు అమ్ముకోవచ్చని పేర్కొంది. చట్ట సవరణ పేదలకు ఉపకారమా లేక అపకారమా! చట్టబద్ధత కల్పించడం అసైన్డ్ భూములు అమ్ముకోవడానికా, అసలు అసైన్డ్ చట్టం ఏమి చెబుతున్నది అన్నది మరోసారి చూద్దాం. ఆంధ్రప్రదేశ్‌లోని పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో పోరాటం ద్వారా బంజరు భూములు ఆక్రమించుకుని సాగుచేశారు. పట్టాల కోసం మిలిటెంట్ ఆందోళన చేశారు. ఇంకా దేశంలోని అనేక ప్రాంతాల్లో భూ పోరాటాలు ముందుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఆందోళనల ఫలితంగా, వారి స్వాధీనంలో ఉన్న భూములకు మరికొన్ని ప్రభుత్వ భూములకు, ప్రభుత్వం డిఫాపట్టాలు ఇవ్వడం జరిగింది. వీటినే అసైన్డ్‌పట్టా భూములంటారు. పట్టాలు ఇచ్చిన పాలకులు, భూముల సేద్యానికి కావాల్సిన ఆర్థిక సహాయం, నీటిపారుదల సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో సేద్యానికి ఆర్థిక వనరులు లేని పేదలు వాటిని సాగు చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో కుటుంబ అవసరాల కోసం కొందరు లోపాయికారిగా వారి పట్టాలను భూస్వాముల, పెత్తందార్లకి ఇచ్చి, వారిచ్చిన డబ్బులు తీసుకుని భూములు కోల్పోయారు. ఆ విధంగా 25లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనాయి. అన్యాక్రాంతమైన భూములు అత్యధికం భూస్వాముల, సంపన్న వర్గాల చేతుల్లోకి వెళ్లగా, కొద్దిమంది పేద రైతులు కూడా కష్టపడి కూడబెట్టుకొన్న డబ్బులలో భూములు పొందటం జరిగింది. పేదల అసైన్డ్ భూములు కోల్పోవటంపై పాలకులపై తీవ్ర విమర్శలు చెలరేగడంతో పాటు కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వాన సాగిన నక్సల్‌బరి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాల ప్రభావంతో పేదల భూ పోరాటాలు తిరిగి ఉధృతం కావడంతో భయపడి 9/1977 అసైన్డ్ చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం జరిగింది. ఈ చట్టంప్రకారం అసైన్డ్ భూములు అమ్మటం, కొనడంనేరం. భూమి అన్యాక్రాంతమైతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి భూమికోల్పోయిన వానికి ఇవ్వాలి లేదా ఆ అవకాశం లేకపోతే అర్హత కలిగిన మరో వ్యక్తికి ఇవ్వాలి. కాని ఈ చట్టం అలంకారప్రాయంగానే ఉండిపోయింది. అన్యాక్రాంత భూముల స్వాధీనం చేసుకోవడంలో పాలకులు విఫలమయ్యారు. పాలకులు చట్టాన్ని నీరుగార్చే విధా నాలు అనుసరించారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని అసైన్డ్ భూములను సంపన్న వర్గాలకు కట్టపెట్టడానికి సిద్ధమయ్యారు. 2004 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పేదలకు మిగులు భూములు పంచుతానని చెప్పి రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పంపిణీ యోగ్యమైన భూ వివరాల సేకరణ కోసం కోనేరు రంగారావు నేతృత్వంలో భూ కమి షన్‌వేశారు. పంపిణీ యోగ్యమైన భూముల వివరాలతో కమిషన్ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి పేదల భూములను స్వాధీనం చేసుకునేందుకు 2005లో 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. చట్టంలోని సెక్షన్ నాలుగులో సవరణలు చేశారు. అసైన్డ్ భూములు ఆక్రమించుకొన్న వారు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ఉద్యానవనాలు నిర్మించుకుంటే, ఈ సవరణ వాటిని రెగ్యులర్ చేస్తుంది. పేదల భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములను తిరిగి లబ్ధిదారులకు ఇవ్వాలన్నదాన్ని ఈ సవరణ నిరాకరిస్తుంది. తన ఇష్టమైన పద్ధతుల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని వినియోగించవచ్చని సవరణ పేర్కొంది. 2014 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అసైన్డ్ భూముల క్రయవిక్రయాలకు చట్టంలో సవరణలు ప్రతిపాదించినా ఆచరణలో మిన్నకుండిపోయారు. ఎపిలో 63,19,184 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు తెలుపుతున్నాయి. ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా చేసేందుకు చేసిన 9/77 అసైన్డ్ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు 12.7.23న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. చట్టసవరణ ద్వారా 20 సంవత్సరాలుగా అసైన్డ్ భూమి కలిగిన ఒరిజనల్ దరఖాస్తు దారునికి లేదా అతని వారసులకు మాత్రమే భూమిపై చట్టబద్ధ హక్కులు లభిస్తాయి. ఈ సవరణ సుదీర్ఘ కాలంగా అసైన్డ్ భూముల



క్రయవిక్రయాలకు ఉన్న అడ్డును తొలగించింది. 1954 నుండి 1977 వరకు, ఆ తర్వాత ఇటువంటి భూములతోపాటు చుక్కల భూములకు సంబంధించి కూడా ఈ సవరణ వర్తింప చేశారు. క్రయవిక్రయాలకు చట్టంలో అవకాశం లేనప్పుడే పెద్ద ఎత్తున భూములు అన్యాక్రాతమైనాయి. నేటి వ్యవసాయ సంక్షోభం రీత్యా చట్టసవరణ వలన అసైన్డ్ భూములు పేదల నుండి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అసైన్డ్ భూముల లబ్ధిదారులకు చట్టబద్ధత హక్కులు కల్పించడం మంచిదే కాని, ఆది వారు భూములు కోల్పోయే విధంగా ఉండకూడదు. అన్యాక్రాంతమైన భూములపై అసలు లబ్ధిదారులకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం సంపన్న వర్గాలపరమైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోగలుగుతుందా, పేదలు కొనుక్కున్న భూముల సమస్యను ఎలా పరిష్కరిస్తుంది. చట్టసవరణ తర్వాత పేదల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మనది ఇప్పటికీ వ్యవసాయక దేశమే. నూటికి 68శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వ్యవసాయానికి ఆధారమైన భూమి ఇప్పటికీ కొద్దిమంది వద్దే అత్యధికంగా ఉంది. పాలకులు తెచ్చిన భూ సంస్కరణల చట్టాల వలన భూ సంబంధాల్లో వచ్చిన పెద్దమార్పు ఏమీ లేదు. 2020జాతీయ శాంపిల్ ప్రకారం 84.2శాతం ఉన్న చిన్న, సన్నకారు రైతాంగం రెండు హెక్టార్ల కన్నా తక్కువ భూమి కలిగి ఉన్నారు. 13.8 శాతం ఉన్న పెద్ద రైతాంగం పంటభూమిలో 47.3శాతం కలిగి ఉన్నారు. భారత దేశంలో 4.9 శాతం ఉన్న భూస్వాములు 32 శాతం భూమిని తమ ఆధీనంలో పెట్టుకున్నారు. 2018 జాతీయ శాంపిల్ సర్వే దేశంలో ఒక పెద్ద రైతు, ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. గ్రామీణ కుటుంబాల్లో 56.4 శాతం మందికి అసలు భూమే లేదు. దేశంలో పేదలకు భూ పంపిణీ చేయకుండా పారిశ్రామిక, దేశాభివృద్ధి జరగదు. పేదలకు పంచడానికి భూములే లేవని పాలక ప్రభుత్వాలు చెప్పే మాటలు ప్రజ లను మోసం చేయడమే. లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయడానికి యోగ్యమైనవిగా ఉన్నాయి. 1973 భూ సంస్కరణల చట్టం ప్రకారం రాష్ట్రంలో 16,62,881 ఎకరాల మిగులు భూమిగా ప్రభుత్వం ప్రకటించి, దాన్ని 8,62,991 ఎకరాలకు ఎందుకు కుదించింది. ఈ భూమిలో కూడా 5,10,989 ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేసింది. ఈ భూములు కూడా పేదల సాగులో ఉన్న భూములే. ఇంకా పంపిణీ చేయవలసినవి 2,29,338 ఎకరాలు ఉన్నాయి. మొదట ప్రకటించిన దాని ప్రకారం అయితే 11 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రస్తుత మార్పులను గమనించి భూసంస్కరణల సీలింగ్‌ను తగ్గిస్తే ఎన్నోలక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేయవచ్చు. కాఫీ, తేయాకు, పరిశ్రమల పేరుతో బడాపారిశ్రామికవేత్తల వద్ద ఉన్న లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి. ఇవికాక 60 లక్షలపైగా ఉన్న అసైన్డ్ భూముల్లో 25 లక్షల ఎకరాలపైగా భూములు అన్యాక్రాంతమైన భూములను పంపిణీ చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల రికార్డుల ప్రకారం ఆరులక్షల ఎకరాల దేవాలయ భూములున్నాయి. వీటిని పేదలకు పంపిణీ చేస్తే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతోపాటు ఆహార ఉత్పత్తులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఇప్పటికే 41వేల ఎకరాలు ఆక్రమణలకు గురైనాయి. వాటిని స్వాధీనం చేసుకోవాలి. 4,45,511 ఎకరాలు వక్ఫ్‌భూములు ఉన్నాయి. వీటిల్లో 31వేల ఎకరాలు అన్యాక్రాంతమైనాయి. వీటినికూడా స్వాధీనం చేసుకుని మొత్తం భూములను గ్రామీణ పేదలకు పంపిణీచేయాలి. కోనేరు రంగారావు భూ కమిషన్ నివేదికప్రకారం రాష్ట్రంలోని ప్రతిగ్రామీణ పేద కుటుంబానికి ఒక ఎకరం భూమిపంపిణీ చేయవచ్చు. దేవాలయాలకు చర్చీలకు, మసీదుల నిర్వహణ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలి. దేశంలో భూసంస్కరణలు సక్రమంగా అమలు జరగకపోవడానికి, ఇప్పటికీ కొద్దిమంది వద్దే భూమి కేంద్రీకరణ జరగడానికి, సగానికిపైగా గ్రామీణ కుటుంబాలకు సాగు భూమి లేకపోవడానికి ఇప్పటివరకు పాలించిన పాలిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వర్గ స్వభావమే కారణం. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం, తిరిగి అసైన్డ్ భూ ములు అన్యాక్రాంతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలి. ●

# అమెరికాలో బియ్యం కొరత అల్లాడిపోతున్న భారతీయులు

**వాషింగ్టన్, జులై 22:** భారతీయులు ఎక్కడ ఉన్నా ప్రధానంగా తీసుకునే ఆహారం అన్నమే. ముఖ్యంగా దక్షిణ భారతీయులు బియ్యాన్ని ఎక్కువగా తింటారు. అయితే మనదేశంలో బియ్యం నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా ఎక్కువగా బియ్యాన్ని వండుకుని తింటారు. అమెరికాలో ఉన్న దాదాపు 90 శాతం మంది భారతీయులు అన్నమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. అయితే అలాంటి ప్రవాస భారతీయులకిప్పుడు కొత్త కష్టం వచ్చి



పడింది. బియ్యం కోసం సూపర్ మార్కెట్లకు ఎగబడిపోతున్నారు. దొరికిన వారు దొరికినన్ని బస్తాల బియ్యాన్ని తీసుకుని ఇంట్లో పెట్టుకుంటున్నారు. ఇందుకు మన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ప్రధాన కారణం. దేశంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాస్మతి, ఉప్పుడు బియ్యం మినహా మిగతా ఏ రకమైన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవద్దని నిర్ణయించింది. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలను అదుపు చేసేందుకు మోడీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

అయితే ఈ నిర్ణయే ప్రస్తుతం అమెరికాలో ఉన్న భారతీయులకు కొత్త తలనొప్పి తీసుకువచ్చింది. బియ్యం ఎగుమతిపై భారత్ విధించిన నిషేధంతో అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందు జాగ్రత్తగా భారీగా బియ్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వెంటనే సూపర్ మార్కెట్ల బాట పట్టారు. దీంతో అక్కడ గందరగోళం తలెత్తింది. ఒక్కక్కరు నెలలకు సరిపోయే బియ్యాన్ని ఇప్పుడే తీసుకువెళుతున్నారు. దీంతో కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో సూపర్ మార్కెట్ల వద్ద జనం భారీగా బారులు తీరారు. దీంతో సూపర్ మార్కెట్ల యజమానులు ఆంక్షలు విధిస్తున్నారు. ఒక్కొక్కరికి కేవలం 5 బస్తాలే ఇస్తామని కొంత మంది చెబుతున్నారు. మరికొంతమంది మాత్రం ఒక్కరికి ఒకే బ్యాగ్ అని బోర్డులు పెడుతున్నారు. దీంతో ప్రవాస భారతీయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం కొరత ఏర్పడుతుందని భావించి ముందుగానే కొందామని వెళుతున్న ప్రవాస భారతీయులకు సూపర్ మార్కెట్లు షాక్ ఇస్తున్నాయి. ఇదే అదనుగా భావించిన సూపర్ మార్కెట్లు ఎన్నారైల నుంచి వస్తున్న డిమాండ్ ను సద్వినియోగం చేసుకుంటూ బియ్యం ధరలను అమాంతం పెంచేస్తున్నాయి. ఇప్పటివరకు 10 కిలోల బియ్యం ధర 18 డాలర్లు ఉండగా ప్రస్తుతం వాటిని 50 డాలర్లకు పెంచినట్లు కొందరు ట్వీట్లు చేస్తున్నారు. 15 డాలర్ల విలువ గల కిరాణా సామాన్లు కొంటేనే బియ్యం బ్యాగు కొనేందుకు అనుమతి ఇస్తూ కొత్త నిబంధనలు పెడుతున్నాయి. బియ్యం ధరలు, కొనుగోళ్లపై ఆంక్షలు, పెంచుతున్న ధరలపై అమెరికాలో ఉన్న భారతీయులు సోషల్ మీడియా ద్వారా పరిస్థితిని వెల్లడిస్తున్నారు. ఇందుకు సంబంధించి చాలా ట్వీట్లు చేస్తున్నారు.

# మణిపూర్‌లో ఆగని మారణకాండ



## మరో ఇద్దరు యువతులపైనా గ్యాంగ్‌రేప్
## ఇప్పటివరకూ ఆరువేల కేసులు, 40 వేలమంది నిరాశ్రయులు
## 200కు చేరిన మణిపూర్ మృతులు

**ఇంఫాల్, జులై 22:** మణిపూర్ హింసాకాండ రెండోరోజు కూడా యధేచ్ఛగా కొనసాగింది. పోలీసుల కళ్లెదుటే రెండుతెగలకు చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు.ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను విధ్వంసానికి గురిచేస్తున్నారు. మహిళల నగ్న ఊరేగింపు సంఘటనకు తోడుగా మరికొన్ని సంఘటనలు బయటపడుతున్నాయి. మరో ఇద్దరు యువతులను కూడా అత్యాచారంచేసి చంపివేసినట్లు తెలుస్తోంది. కారు ఢీకొట్టిన ప్రమాదానికి సంబంధించిన కేసులో పెద్దసంఖ్యలో వచ్చిన గ్రూపు మహిళలతోపాటే అక్కడకు చేరుకుని ఇద్దరు యువతులపైనా దాడిచేసి ఆపై అత్యాచారంచేసినట్లు ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. కాంగ్‌పోక్పి జిల్లాలో ఈ ఇద్దరు యువతుల సంఘటన వెలుగులోకి వచ్చింది. యువతుల వయసు 21, 24 ఏళ్లుగా ఉంటాయని తెలిసింది. కార్‌వాషింగ్ కేంద్రంలో వారుపనిచేస్తున్నారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో 40 కిలోమీటర్ల దూరంలో కౌంగ్ మమంగ్ ప్రాంతంలో పనిచేస్తున్న వీరిని ఈడ్చుకుంటూ వెళ్లి హింసించి ఆపై అత్యాచారంచేసినట్లు తేలింది. ఈ గుంపులో వచ్చిన మహిళలే ఇద్దరు యువతులను అక్కడినుంచి లాక్కొని గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పురిగొలిపినట్లు కార్‌వాష్ కేంద్రంలో మరో యువకుడు తెలిపారు. గంటన్నరపాటు ఇద్దరు యువతులపైనా సామూహిక అత్యాచారంచేసినట్లు తేలింది. ఆతర్వాత వారిని బయటకు ఈడ్చుకుంటూ వచ్చి పక్కనే ఉన్న సామిల్ ప్రాంతంలో పడేసారు. వారి దుస్తులు చిరిగిపోయాయి. జుట్టుపట్టి లాక్కుంటూ వెళ్లడంతో వారి జుట్టుకూడా రాలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. యువతుల్లో ఒకరి తల్లి సైకుల్ పోలీస్‌స్టేషన్‌లో మే 17వ తేదీనే ఫిర్యాదుచేసినట్లు తేలింది. ఆమెచేసిన ఫిర్యాదునుత ర్వాత పోరోంపట్‌పోలీస్‌స్టేషన్‌కు బదలాయించారు. వారి మృతదేహాలు ఇప్పటికీ కనిపించలేదు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని ఆమె తల్లి వాపోయింది. మణిపూర్ హింసలో ఇప్పటివరకూ మృతిచెందిన వారి సంఖ్య 200కు పెరిగింది. ఇదే పోలీస్‌స్టేషన్‌లోనే ఇద్దరు మహిళలనున నగ్నంగా ఊరేగించిన ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. మణిపూర్ హింసకు సంబంధించి ఇప్పటివరకూ ఆరువేలకేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ పోలీసులు స్టేషన్ల వారీగా విభజించి పరిశీలనచేస్తున్నారు. వివిధ చట్టాలకింద సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. ఆయుధచోరీ, అరాచకం, దోపిడీ, హత్యలు, మహిళలపై హింస వంటివి ఉన్నాయి. మణిపూర్ హింసకారణంగా సుమారు 40 వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 200 మందివరకూ చనిపోయినట్లు తెలుస్తోంది. మైన్మార్‌కు సరిహద్దులోనే రాష్ట్రం ఉంది. కుకీ గిరిజన తెగ గిరిజనేతర తెగతో ఘర్షణలకు దిగుతోంది. మైతీకులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఈ హింస మొదలయింది. 32 లక్షల మంది జనాభా ఉన్న రాష్ట్రంలో హింసను అణిచి వేసేందుకు వేలాది మందిని ఆ ప్రాంతాలకు పంపించి నప్పటికీ ఎక్కడా హింస చల్లారినట్లు కనిపించడం లేదు.



## రూ.2 కోట్లు చెల్లించాలి: పరువు నష్టం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ!

**న్యూఢిల్లీ, జులై22:** పరువు నష్టం కేసులో తెహల్కా పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజ్‌పాల్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెహల్కా పత్రిక, తరుణ్‌తేజ్‌పాల్‌తో పాటు మరో ఇద్దరు పాత్రికేయులు రెండు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. 2002లో మేజర్ జనరల్ ఎంఎస్ అహ్లూవాలియాఈ పరువు నష్టం కేసు వేశారు. రక్షణరంగానికి సంబంధించిన కొనుగోలు ఒప్పందంలో అహ్లూవాలియా మధ్యవర్తిగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారంటూ 2001లో తెహల్కా పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న కోర్టు రూ.రెండు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. అలాగే ఈ తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలతో అహ్లూవాలియా ప్రతిష్ట దారుణంగా దెబ్బతిన్నదని వాఖ్యానించింది. ఆయనపై వచ్చిన వార్తలు తప్పని తేలినప్పటికీ ఆయన అనుభవించిన వేదనను మాత్రం నయం చేయలేమంటూ పేర్కొంది.

# బొగ్గు రవాణా కుంభకోణంలో ఇడి కస్టడీకి మహిళా ఐఎఎస్

**రాయ్‌పూర్, జులై 22:** ఛత్తీస్‌ఘర్ ఐఎఎస్ అధికారిణి రాణు సాహును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టుచేసింది. మనీలాండరింగ్ అభియోగాలపై ఆమను అరెస్టుచేసినట్లు ప్రకటించింది. బొగ్గు సుంకం కుంభకోణంలో ఐఎఎస్ అధికారిణి అవినీతికి పాల్పడ్డారని, నిధులను బదలాయించారన్న అభియోగాలున్నాయి. వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా ప్రస్తుతం ఉన్న ఆమెను అరెస్టుచేసిన ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకోసం ఆమెను మూడురోజులపాటు ఇడి కస్టడీకి కోర్టు అనుమతించింద.ఇ రాష్ట్రంలో వరుసగా కుంభకోణానికి సంబంధించి రెండోఐఎఎస్ అధికారి అరెస్టు అయ్యారు. కేంద్ర దర్యాప్తుసంస్థ ఆమె నివాసాల్లో దాడులుచేసిన తర్వాత ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. శనివారం ఉదయమే ఇడి అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. మూడురోజుల కస్టడీకి ఇచ్చారని ఇడి న్యాయవాది సౌరభ్ పాండే తెలిపారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జిఅజయ్‌సింగ్ రాజ్‌పుత్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాయ్‌ఘర్, కోర్బా కలెక్టర్‌గా ఉన్న కాలంలో బొగ్గుసుంకం వసూళ్లకు సంబధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈసొమ్ముతోనే ఆమె స్థిరాస్తులు 5.52కోట్లమేర కొనుగోలుచేసినట్లు ఇడి గుర్తించింది. ఇడి అధికారులు ఆమను 14రోజుల కస్టడీకి కోరినా కోర్టు మాత్రం కేవలం 25వరకూ మాత్రమే కస్టడీకి అనుమతించింది.



అవాస్తవ ఆరోపణలపై సాహును అరెస్టుచేసారని ఆమె కౌన్సెల్ ఫైజల్ రిజ్వి అన్నారు. దర్యాప్తు ఏజెన్సీకి పూర్తిగా సహ కరించారని, ఆమెకు అక్టోబరు, జనవరిల్లో సమన్లు జారీచేసినపుడల్లా హాజరయ్యారని గుర్తుచేసారు. అయితే సాహు ఆస్తులను జప్తు చేసినవి ఆమె తల్లితండ్రులకు చెందినవని తేలింది. ఈ ఆస్తులను 2019కి ముందునుంచే వారికి ఉన్నాయని, ఇడి మాత్రం అవినీతిసొమ్ముతోకొన్నారని ఆరోపిస్తోందన్నారు. ఆమెపై కేసులు రాజకీయంగా నమోదయినవేనని ఆరోపించారు. అంతేకాకుండా ఇడికస్టడీకి పంపించవద్దని ఆమె కోర్టును అభ్యర్థించారు. 2010 ఛత్తీస్‌ఘర్‌కేడర్ ఐఎఎస్ అధికారి అయిన సాహు ప్రస్తుతం వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఉన్నారు. అంతకుముందు ఆమె బొగ్గు నిల్వలు అధికంగా ఉండే కోర్బా, రాయ్‌ఘర్ జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేసారు. అంతకుముందు సమీర్ విష్ణోయిని కూడా అరెస్టు చేసారు. అక్రమంగా టన్నుకు 25 రూపాయలు సుంకం విధించడంద్వారా భారీ సొమ్ము అవినీతికి పాల్పడ్డారని ఇదొక పెద్ద కుంభకోణం అని ఇడి వాదిస్తోంది. సీనియర్ అధి కారులు, వ్యాపార వేత్తలు, రాజకీయ నాయ కులు, దళా రులు అనేకమంది ఉన్నారని ఇడి చెప తోంది.

ఇప్పటి వరకూ ఈ కేసులో ఇడి 10 మందిని అరెస్టుచేసింది. అలాగే అక్రమ మద్యం కేసును కూడా విచారిస్తోంది. ఈకేసులో రాయ్‌పూర్ మేయర్ ఐజాజ్ ధేబర్ సోదరుడు అన్వర్ ధేబర్, మార్కెటింగ్ కార్పొరేషన్ ఎండి అరుణపతి త్రిపాఠి మరో ముగ్గరినిఅరెస్టుచేసింది. రెండువేల కోట్ల విలువైన లిక్కర్ స్కామ్‌లో మనీలాండరింగ్ జరిగిందని ఇడి ఆరోపిస్తోంది.

# రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసిన ప్రధాని మోడీ



రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్

**జైపూర్, జులై 22:** మణిపూర్ సంఘటనపై వ్యాఖ్యలుచేసిన రాజస్థాన్ మంత్రిని వెంటనే తొలగించిన ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై ఆ ఎమ్మెల్యేకూడా తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గెహ్లోత్ తనవద్ద ఉన్న హోంశాఖను మరొక సమర్థుడైన ఎమ్మెల్యేకు కేటాయించాలంటూ ఎద్దేవాచేసారు. దీనితో ముఖ్యమంత్రి గెహ్లోత్ ఏకంగా ప్రధానిపైనే గురిపెట్టి విమర్శలు సంధించారు. రాష్ట్ర పర్యటనలో రాజస్థాన్‌పై ప్రధానిచేసిన వ్యాఖ్యలు తమ రాష్ట్రప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లయిందని అన్నారు. మణిపూర్‌పై వ్యాఖ్యలుచేసిన ఎమ్మెల్యేలను మంత్రివర్గంనుంచి తొలగించడంతో ఆ మంత్రికూడా ఘాటుగా స్పందించారు. హోంశాఖను ముందు సీఎం వదిలేయాలని డిమాండ్‌చేసారు. దీనిపై సిఎం చేసిన వ్యాఖ్యలకు ధీటుగా కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. కాంగ్రెస్ బాస్, ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై మంత్రివర్గంనుంచి తొలగించిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సాకుగా తీసుకున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి మణిపూర్ ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలో అత్యాచారాలుపెరిగాయని, సుమారు వందకుపైగా సంఘటనలు జరిగాయని అంగీకరించారని, అలాగే నాలుగువేలకుపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లుచెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానినరేంద్రమోడీమాట్లాడుతూ రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, మణిపూర్‌రాష్ట్రాల్లో శాంతిభద్రతలు పరిరక్షణకు గట్టిచర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో ఏంజరుగుతోంది. 140 కోట్ల ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశంగా చెప్పారని ఎన్నికలకోసం రాష్ట్రాల్లో పర్యటిస్తున్న మోడీ హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను మాత్రం సందర్శించడంలేదని, రాజకీయ ప్రయోజనాలకోసమే అల్లర్లను రెచ్చగొడుతున్నారన్నారు. మంత్రివర్గం నుంచి తొలగించిన ఎమ్మెల్యే రాజేంద్రసింగ్ గుఢాఅసెంబ్లీలో మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలను ప్రస్తావిస్తూ రాష్ట్రంలోకూడా మహిళలపై లైంగిక హింస పెరుగుతోందని, ముఖ్యమంత్రి తన హోం శాఖను మరొక సమర్థుడైనవారికి కేటాయించాలని సూచనలుచేసారు. ముఖ్యమంత్రి అసెంబ్లీకి రారని, ప్రశ్నలకు జవాబివ్వరని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో మన ఆడబిడ్డలకు భద్రత లేదని, ముందు వారి భద్రతకు కృషిచేయాలని గెహ్లోత్‌కు సూచించారు. తనను తొలగించినా లేక జైలులోపెట్టినా అదే మాట్లాడతానని చెప్పారు.

# భారీ కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** కాంగ్రెస్ నేతృత్వంలో గల యూపిఎ పాలనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వం స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు.



ఆ కుంభకోణాల కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్యాంకులు మళ్లీ కోలుకున్నాయని ఇప్పుడు ఈ రంగం మరింత బలోపేతమైందని చెప్పారు. రోజ్‌గార్‌మేళలో భాగంగా శనివారం మరో 70 వేలకు మందికి పైగా ప్రధాని మోడీ వర్చువల్‌గా నియామక పత్రాలు అందచేశారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. గత యుపిఎ హయాంలో బ్యాంకింగ్ రంగం తీవ్రంగా నాశనమైంది. గత ప్రభుత్వాలు పాల్పడిన అతిపెద్ద కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి. ఇది బ్యాంకింగ్‌వెన్నుముక విరిచేసింది అని మోడీ విమర్శించారు.

ఫోన్‌బ్యాంకింగ్‌తో ఆ ప్రభుత్వం రూ.వేల కోట్ల రుణాలను వారికి అనుకూలంగా ఉన్న కొందరు శక్తిమంతమైన నేతలు, కుటుంబాలకు మంజూరు చేయించింది. ఆ రుణాలు తిరిగి రాలేదు. దీంత ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయి. నిరర్థక ఆస్తులు విపరీతంగా పెరిగాయి అని మోడీ ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్యాంకింగ్ రంగంలో దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు ఈ సంరద్భంగా తెలిపారు. బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచడంతో ఈ రంగం కోలుకోందన్నారు. తమ ప్రభుత్వం చేపట్టాన చర్యలతో ఇప్పుడు బ్యాంకులు రికార్డు లాభాలు నమోదు చేస్తున్నాయన్నారు. ముద్రా స్కీమ్ వంటి పథకాలతో పేద, అసంఘటిత రంగ కార్మికులకు రుణాలు అందుతున్నాయన్నారు.

# ప్రత్యక్ష సాక్షి లేకపోతే నేరానికి గల కారణమే కీలకం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 22:** ఒకనేరం జరిగితే దాన్ని నిరూపించడానికి ప్రత్యక్ష సాక్షులు లేని సమయంలో కనీసం ఆ ఘటనను ప్రేరేపించడానికి కారణాన్నైనా రుజువు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నాటి హత్య కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తితన శిక్షను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి తన మేనల్లుడిని హత్య చేశారంటూ 2008లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధుల నుంచి ఇంటికి తిరిగివసునతన్న తన మేనల్లుడిని అతడి స్నేహితుడు దాడి చేసి చంపేశాడని తాను ఘటనస్థలికి వెళ్లేసరికి నిందితుడు పారిపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఘటనాస్థలంలో ఆయుధం దొరికింది. కేసు నమోదు చేసి పోలీసులు మృతుడి స్నేహితుడుని అరెస్టు చేశారు. ఆ తర్వాత విచారణ చేపట్టిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అతడిని దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది ఈ కేసులో మృతుడి మామ చెప్పిన వాంగ్మూలాన్ని నమ్మలేం.



నేరారోపణకు అది సరైన ఆధారం కాదు. ఈ కేసులో నేరాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరు. సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు నేరానికి గల కారణం కీలకంగా మారుతుంది. దాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించాలి. ఇక మృతుడికి నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు. అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నిరూపించాలి. ఇక మృతుడికి, నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నివేదికలో తేలినట్లు ధర్మాసనం గుర్తించింది. నిందితుడు ఏ కారణం లేకుండా తన స్నేహితుడిని ఎందుకు చంపుతాడన్నది ప్రాసిక్యూషన్ రుజువు చేయలేదు అని కోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# రాజస్థాన్ రాజకీయాల్లో పెను తుఫానుగా మణిపూర్ ఘటన , మంత్రికి ఉద్వాసన

**జైపూర్, జులై 22:** ఈ యేడాది చివరలో ఎన్నికలు జరగనున్న వేళ రాజస్థాన్‌లో రోజురోజుకు రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే సొంత పార్టీలో సచిల్ పైలట్ వర్గంతో అంతర్గత పోరు ఎదుర్కొంటున్న సిఎం అశోక్ గెహ్లోట్ తాజాగా ఓ మంత్రిని పదవి నుంచి తొలగించారు. మణిపూర్ ఘటనపై రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలిపారు. అదే సమయంలో కలగచేసుకున్న మంత్రి రాజేంద్ర గుడా రాజస్థాన్‌లోనే మహిళలకు రక్షణ లేదని అలాంటి వారు మణిపూర్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మణిపూర్ ఘటనలపై మాట్లాడే కాంగ్రెస్ నేతలు రాజస్థాన్‌లో జరుగుతున్న ఘటనలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని సొంత పార్టీ నేత అనడంతో రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే రాజేంద్రగుడాను మంత్రి పదవి నుంచి సిఎం అశోక్ గెహ్లాట్ తొలగించారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు రాజస్థాన్ ప్రజల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. అదే సమయంలో రెండున్నర నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని స్పందించలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌లో అంత హింస జరిగితే కొన్ని సెకన్లలో మాత్రమే మోడీ మాట్లాడారని అందులో కూడా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పేరు చెబుతూ రాజకీయం చేశారని విమర్శించారు. ఇలాంటి ప్రధానమంత్రిని తానెప్పుడూ చూడలేదని ఆక్షేపించారు.

# సుదీర్ఘకాలం పనిచేసిన మూడో సిఎంగా నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్, జులై 22:** దేశంలో అత్యధిక పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన మూడో ముఖ్యమంత్రిగా ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రికార్డు సాధించారు. వరుసగాఐదోసారి ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకూ సిక్కిం సిఎం పవన్ కుమార్ చామ్లింగ్ అత్యధిక కాలం సిఎంగాపనిచేసారు. అలాగే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు కూడా అత్యధిక పర్యాయాలు సీఎంగాపనిచేసారు. 1994నుంచి సిక్కింకు ముఖ్యమంత్రిగా పవన్‌కుమార్ 2019 వరకూ కొనసాగారు. సిక్కిం డెమక్రటిక్ ఫ్రంట్‌కు అధ్యక్షుడుగా కూడా పవన్‌కుమార్ పనిచేసారు. ఆయనే వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఉన్నారు. అదేవిధంగా శ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రిగామార్క్సిస్టు పార్టీ నాయకుడు కమ్యూనిస్టు కార్యకర్త జ్యోతిబసు సుదీర్ఘకాలం పనిచేసారు. 1977 నుంచి 2000వ సంవత్సరం వరకూ జ్యోతిబసు ఏకధాటిగా ముఖ్యమంత్రిగాపనిచేసారు. భారత కమ్యూనిస్టుపార్టీకి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగాపనిచేసిన జ్యోతిబసు తన వామపక్ష సిద్ధాంతాలతో బెంగాల్‌ను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పాలించారు. ఇపుడు ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా మూడో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఐదుసార్లుముఖ్యమంత్రిగా కొనసాగిన పట్నాయక్ రాష్ట్రంలో బిజెడి ప్రతిష్టను ఇనుమడింపచేసుకుంటూ రాష్ట్రావసరాలకే ప్రాధాన్యం ఇస్తూ కొనసాగారు. ముఖ్యమంత్రిగా పట్నాయక్ 23 ఏళ్ల 138 రోజులపాటు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసును కూడా అధిగమించారు. అయితే సిక్కింనుంచి ఎన్నికైన పవన్ కుమార్ చామ్లింగ్ 24 ఏళ్ల 166 రోజులపాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు. భారత దేశంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ముఖ్యమంత్రుల జాబితాలో ఇపుడు నవీన్‌పట్నాయక్‌కూడా చేరారు. బిజెపితో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూనే నవీన్ అవసరసమయాల్లో బిజెపికి బయటినుంచి మద్దతిస్తూ ప్రాధాన్యం ఇచ్చారు.

# అదుపు తప్పి చెరువులో పడిపోయిన బస్సు 17 మంది మృతి, మరో 12 మందికి తీవ్రగాయాలు


**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని జలఖాతిసదర్ ఉపజిల్లా ప్రాంతంలోని ఛాత్రకాంద ప్రాంతంలో రోడ్డుపై వెళుతున్న బస్సు పక్కనే ఉన్న చెరువులోకి పడిపోవడంతో 17 మంది చనిపోయారు. మరో 12 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు మైనర్లు, ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. బరిషాల్



ప్రాంతానికి చెందిన బస్సు హందారియా ఉపజిల్లానుంచి పిరోజ్‌పూర్‌ప్రాంతానికి వెళుతోంది. మార్గమధ్యంలో బస్సు అదుపు తప్పడంతో చక్రాలు రోడ్డుచివరికి వెళ్లిపోయి బస్సు ఒరిగిపోవడంతో చెరువులో పడిపోయింది. శనివారం ఉదయం 9.55 గంటలకు ఈప్రమాదంజరిగింది. ప్రమాదానికి ముందు ఒక ఆటోరిక్షాకు సైడ్ ఇచ్చేందకు యత్నించాడని, దీనితో అదుపు తప్పి చెరువులోపడిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు గాయాలపాలయ్యారు. వీరందరిని ఝలకాతి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చెరువులోనుంచి మృతదేహాలనుప్రస్తుతం వెలికితీస్తున్నారు. బషర్ స్మృతి పరిభన్‌కు చెందిన ఈ బస్సు 60 నుంచి 70 మందితో వెళుతున్నట్లు తేలింది. ఇప్పటివరకూ 13 మృతదేహాలను వెలికితీసారు. మరో నలుగురు ఆసుపత్రిలో చనిపోయినట్లు జిల్లాసివిల్ సర్జన్ డా.జహీరుల్ ఇస్లామ్ తెలిపారు. ఈప్రమాదంతో ఖుల్నా, జలఖతి హైవేపై ట్రాఫిక్‌ను మూసివేసారు. దీనితో ఇరువైపులా వందలాది వాహనాలు చిక్కుకుపోయాయి.

# కోర్టు అనుమతిలేకుండా మాలిక్‌ను తెచ్చినందుకు నలుగురు సస్పెన్షన్

**న్యూఢిల్లీ,జులై 22:** జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్ ఛైర్మన్ యాసిన్‌మాలిక్‌సుప్రీంకోర్టులో హాజరు అయిన సంఘటనకు సంబంధించి ఢిల్లీ జైళ్లశాఖ నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది. వీరిలో ఒక డిప్యూటి సూపరింటెండెంట్‌కూడా ఉన్నారు. ఢిల్లీలోని తీహార్‌జైలులో జీవితఖైదు శిక్షను మాలిక్ అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. మాలిక్ హటాత్తుగా క్రిక్కిరిసిన కోర్టురూమ్‌లో హాజరుకావడంపై జైలు అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఉగ్రవాదులకు నిధుల సమీకరణ, సాయం కేసులో అత్యంతభద్రత కలిగిన తీహార్‌జైలులో జీవితఖైదుశిక్షను అనుభవిస్తున్నారు. కోర్టు అనుమతి లేకుండా మాలిక్‌ను



జైలు నుంచి బయటకు తీసుకురావడంపై జైలు అధికారులు నలుగురినీ సస్పెండ్‌చేసారు. కోర్టు హాలులోకి ప్రవేశించి మాలిక్ అందరినీ ఆశ్చర్యపరిచారు. డిఎస్‌పితోపాటు ఇద్దరు ఎఎస్‌పిలు, ఒక హెడ్ వార్డర్‌ను అప్పటికప్పుడు సస్పెండ్‌చేసారు. బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించినందుకుగాను వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. డిఐజి రాజీవ్‌సింగ్ ఈ సంఘటనపై విచారణనిర్వహిస్తారని ప్రకటించారు. మూడురోజుల్లో జైళ్లశాఖ డిజిపికినివేదిక అందించాల్సి ఉంటుంది. హైరిస్క్ ఉన్న నిందితులను కోర్టురూమ్‌లోకి అనుమతించేముందు కోర్టు అనుమతులు అవసరమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా వాదించారు. అయితే కోర్టు బెంచ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తాలు మాట్లాడుతూ కోర్టు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అలాగే తనకేసును మాలిక్ వాదించుకునేందుకు కూడా కోర్టు ఎలాంటి ఉత్తర్వులివ్వలేదని వెల్లడించారు. 1989లో కేంద్ర మంత్రిమ ఉఫ్తీ మహ్మాద్‌సయీద్‌కుమార్తె రుబైయా సయీద్‌ను కిడ్నాప్‌చేసిన కేసులో సిబిఐ చేసిన అప్పీలు కేసులో వాదించేందుకు మాలిక్ సుప్రీంకోర్టుకు వచ్చాడని తేలింది.అయితే కోర్టు మాలిక్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని బెంచ్‌స్పష్టంచేసింది. దీనితో బాధ్యతారాహిత్యం కింద ముందు నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసారు.

# ఆహారోత్పత్తుల గిడ్డంగులపై రష్యా బాంబుల వర్షం

**మాస్కో, జులై 22:** ఐక్యరాజ్యసమితిమధ్యవర్తిత్వంతో కుదిరిన ధాన్యం ఒప్పందంనుంచి వైదొలిగిన రష్యా ఉక్రెయిన్‌రేవుపట్టణాలపై విరుచుకుపడింది. ముఖ్యంగా ఒడెసా నగరంలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న



ఆహారధాన్యాల గిడ్డంగులే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. శత్రువు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నదని ఉక్రెయిన్ రక్షణశాఖప్రకటించింది. ధాన్య ఒప్పందానికి సంబంధించిన మౌలిక సదుపాయాలనే లక్ష్యంగాచేసుకుందని ఉక్రెయిన్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధంలో పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని రష్యా సైనికదళాల సమర్థతను ఎప్పటికప్పుడు విమర్శిస్తున్న రిటైర్డ్ భద్రతా అధికారి ఇగోర్‌ను మాస్కో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై ఉగ్రవాద ఆరోపణలు నమోదుచేసారు. ఇగోర్ చెచెన్ వేర్పాటువాదులకు వ్యతిరేకంగా రష్యా గతంలోజరిపిన యుద్ధాల్లో పాల్గొన్నారు. సైన్యం నుంచి రిటైర్ అయిన తర్వాత వాగ్నర్ ముఠా అధినేత ప్రిగోజిన్‌లాగే ప్రత్యేక కిరాయి సైన్యం ఏర్పాటుచేసారు. ఈ ముఠా 2014లో క్రిమియా ఆక్రమణల్లో పాల్గొంది.

# బంగ్లాదేశ్‌లో దుర్గా విగ్రహాలధ్వంసం - నిందితుడి అరెస్టు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని బ్రహ్మాన్‌బరియా జిల్లాలో హిందూ దేవాలయాన్ని ఒక 36 ఏళ్ల వ్యక్తిధ్వంసంచేసాడు. మూడురోజులక్రితమే ఈసంఘటన జరిగినా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనితో స్థానిక హిందూ మతస్థుల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. నియామట్‌పూర్‌దుర్గా మందిరంలోని విగ్రహాలను ధ్వంసంచేసారు. ఖలీల్‌మియాగా నిందితుడిని గుర్తించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు రంగ ప్రవేశం చేసి పోలీసులకు సహకరించి నిందితుడిని వెంటాడిపట్టుకున్నారు. జిల్లా ఎసనఈప వమ్మద్ శకావత్ హుస్సేన్ నిందితుడు మియాను అరెస్టుచేసినట్లు వెల్లడించారు. ఈ దుశ్చర్యకు కారణాలు దర్యాప్తులో వెల్లడి అవుతుందన్నారు. నిమత్‌పూర్ సర్వజనీన్ దుర్గా మందిర అధ్యక్షుడు జగదీష్ దాస్‌మాట్లాడుతూ హటాత్తుగా జరిగిన ఈ విధ్వంసం స్థానికుల్లో తీవ్ర ఉద్రిక్తతలను రేకెత్తించిందని చెప్పారు. నిమట్‌పూర్‌గ్రామంలో తన సోదరి ఇంటికి ఖలీల్‌మియా వచ్చాడని, స్థానికులతో వాగ్వాదం జరిగిందని, క్రమేపీ వివాదంపెరిగి చివరకు విగ్రహాలను ధ్వంసంచేసేస్థాయికి వెళ్లిందని,మందిరంలో విగ్రహాలను ధ్వంసంచేసాడని తెలిపారు.

# ఆరోగ్య మహిళకు విశేష స్పందన

## 20 వారాల్లో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్

### ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. 20 వారాల్లో రాష్ట్రంలో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధారంగా వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గడచిన 20 మంగళవారాల్లో మొత్తం 1,85,492 మంది మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకొని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడం జరిగిందన్నారు. వారానికి సగటు ఓపీ 65 నమోదుకాగా.. క్లినిక్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళలకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవం అయిన మార్చి 8న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్స్ ప్రారంభించగా, జూన్ 14 నుంచి మిగతా 9 జిల్లాల్లోని 172 కేంద్రాల్లో ప్రారంభమైంది. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 272 ఆరోగ్య మహిళా క్లినిక్స్ సేవలందిస్తున్నాయి. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన క్లినిక్స్‌లో పూర్తిగా మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది ఉండి సేవలు అందిస్తారు. 8 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతుంది. వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేయడం, వైద్యం అందించడం జరుగుతంది. వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేయడం, వైద్యం అందించడంతోపాటు ఉన్నతస్థాయి వైద్యం అవసరం ఉన్న వారిని సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తీసుకెళ్లి వైద్యం, సేవలు అందేలా చూస్తున్నారు. మమ్మోగ్రాం, అల్ట్రాసౌండ్, కొలనోస్కోపీ, క్రియోథెరపీ, పాప్ స్మీయర్, బయాప్సీ వంటి పరీక్షలు అవసరమైన వారికి చేస్తున్నారు. మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళా క్లినిక్స్ ప్రారంభించిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్య బారిన పడుతుంటారని అన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక, ఇష్టం లేక కొందరు వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక మరికొందరు ఇబ్బంది పడుతుంటారని అన్నారు. ఇప్పుడు అలాంటి వారు ఆరోగ్య మహిళా కేంద్రాలకు వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పొందుతున్నారని మంత్రి తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని.. మహిళలందరూ ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు.

## మణిపూర్ మారణహోమానికి ప్రధాని, ఆ రాష్ట్ర సిఎం బాధ్యత వహించి రాజీనామాలు చేయాలి

### తెలంగాణ పౌరహక్కుల సంఘం డిమాండ్



శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 22 ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగిన మారణహోమంకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, తక్షణమే ప్రధాని నరేంద్రమోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం డిమాండ్ చేసింది. మణిపూర్‌లో గత రెండు నెలలు జరుగుతున్న అన్ని సంఘటనలపై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని, జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా జోక్యం చేసుకోవాలని సంఘం నాయకులు కోరారు. శనివారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, నాయకుడు పి.ఎం. రాజు మాట్లాడుతూ మణిపూర్ మారణహోమంలో 180 మంది చనిపోయారని, వేలాది మంది నష్టపోయారని, ఆస్తులు ధ్వంసం అయినాయని ఆందోళన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని, నిజనిర్ధారణ కమిటీలో ఉన్న వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో గత మే నెల 4వ తేదీన జరిగిన కుకి మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహికంగా అత్యాచారం చేసి ఒకరిని హత్య చేసిన సంఘటనపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వంపై విమర్శ చేయడంతో ఈ నెల 20 పార్లమెంట్‌లో ప్రధాని నోరువిప్పారని, మారణ కాండ మూడు నెలలుగా జరుగుతుంటే ఏం చేశారని వారు ప్రశ్నించారు. మణిపూర్ సంఘటన విషయంలో ప్రపంచంలో భారతదేశ పరువు ప్రతిష్ట దెబ్బతిన్నాయన్నారు. మణిపూర్‌లో శాంతి భద్రతలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజా సంఘాల నాయకులపై పోలీసులు అరెస్టుల పరంపరను నిలుపుదల చేయాలని వారు కోరారు.

## పంచాయితీ కార్మికుల డిమాండ్లపై లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

### గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఏసి హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 22 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్లపై స్పష్టమైన రాతపూర్వకంగా హామీ ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం హెచ్చరించింది. నేటికి 17వ రోజుకు సమ్మె చేరుకుందని, ఈ నెల 27న అన్ని



శనివారం మంత్రి ఎర్రబెల్లితో మాట్లాడుతున్న జులకంటి రంగారెడ్డి, చిత్రంలో ఎం.డి.యూసఫ్ తదితరులు

జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట కార్మికులు ధర్నాలు నిర్వహించాలని సంఘం జెఏసి పిలుపునిచ్చింది. శనివారం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో గ్రామ పంచాయితీ యూనియన్ల జెఏసి నాయకులు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్, జెఏసి ఛైర్మన్ పాలడుగు భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ డిమాండ్లపై ముఖ్యమంత్రితో చర్చించి సమస్యలను పరిష్కారిస్తామని, అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీ విదేశాలలో ఉన్నందున 4 రోజుల్లో వస్తారని వచ్చిన తరువాత సిఎంతో సమస్యలపై చర్చించి జెఏసి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై జెఏసి అన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసి కార్యాలయంలో సమావేశమై లిఖితపూర్వకంగా ప్రభుత్వం హామీ ఇచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

## అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను జయప్రదం చేయండి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 22, ప్రభాతవార్త:** ఆగస్టు 7వ తేదీన తిరుపతిలో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం దోమలగూడలోని బీసీ భవన్‌లో మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి సారిగా విద్యారంగంలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తున్నట్లు అప్పటి వి.పి.సింగ్ ప్రభుత్వం ప్రకటించిన రోజైన ఆగస్ట్ 7ను బీసీ మండల్ డేగా వ్యవహరిస్తూ ప్రతి సంవత్సరం జరిగే మండల్‌డేను పురస్కరించుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలలో అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసారి అఖిల భారత జాతీయ 8వ మహాసభను తిరుపతిలో నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి అనేక అంశాలపై సమావేశంలో చర్చించటం జరుగుతుందని పేర్కొన్నారు. 29 రాష్ట్రాల నుండి వేలాది మంది బీసీలు ఈ మహాసభకు హాజరవుతారని వెల్లడించారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీకుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏసు దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం, బీసీ జనసైన్యం అధ్యక్షులు సింగం నగేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు రావులకోల్ నరేష్ ప్రజాపతి, నరసింహనాయక్, మాదేశి రాజేందర్, సమతాయాదవ్, తారకేశ్వరి, నాగరాజుగౌడ్, పాలకుర్తి కిరణ్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



శనివారం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్, చిత్రంలో డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తదితరులు

## సిఎం కెసిఆర్ మాట్లాడడం మానేశారు

### లేఖలకు కూడా సమాధానాలు రావడం లేదు: ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 22 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ వివిధ సమస్యల పరిష్కారం విషయంలో తనతో మాట్లాడేవారని, కాని ప్రస్తుతం మాట్లాడడంలేదని, అయినా ప్రజలపక్షాన నిలబడుతానని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం, తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య(టిఎఫ్‌టియు) సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు- స్వీపర్ల కష్టాలు కన్నీళ్ళు' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, గాయనీ విమలక్క, మాజీ ఎంపి మల్లు రవి, స్వీపర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.గట్టన్న, కె.బాలగౌడ్, ముఖ్యసలహాదారు కొండపల్లి శ్రీనివాసరావు, టిఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తాను సిఎం కెసిఆర్‌కు ఉత్తరాలు రాస్తే కూడా సమాధానం లేదని, ఇదే విషయంపై సిఎం కార్యాలయం అధికారులను ప్రశ్నిస్తే మరో విధంగా సమాధానం వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు.

## ములుగు కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** ఇటీవల నూతన జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాశ్, ములుగు ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండబోయిన రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బోయిని రాజు, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లవాగు తూముల మరమ్మతుకు చర్యలు

### నీటిపారుదల శాఖ గోవిందరావుపేట డిఇఇ

**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి వద్ద నిర్మించిన గుండ్లవాగు ప్రాజెక్టు రెండు ప్రధాన కాలువల ద్వారా 4500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తున్నామని నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ వార్త జిల్లా ట్యాబ్లాయిడ్‌లో గుండ్ల వాగు తూములను సందర్శించి బిజెపి నాయకులు ఇచ్చిన వార్త కథనంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన సుధీర్ఘ వివరణ విడుదల చేశారు. గత సీజన్‌లో రైతుల పంటలు కాపాడటానికి గేట్స్‌కి అత్యవసరంగా వెల్డింగ్ చేయించామని నీరు లీకేజీ అనేది అవాస్తవం అని ఆయన అన్నారు. గుండ్లవాగు తూములను రిపేర్ చేయించడం కోసం మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారిని సంప్రదించడం జరిగిందని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెకానికల్ డివిజన్ వారు సిబ్బందితో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గేట్‌లను పరిశీలించిన వారు గేట్‌లను పూర్తిగా రీ డిజైన్ చేయాల్సి ఉందని, వాటికోసం పాత గేట్ డ్రాయింగ్స్ పరిశీలించాల్సి ఉందని తెలియజేశారని పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ రీ ఆర్గనైజేషన్ తర్వాత డ్రాయింగ్స్ కొన్ని వేరే డివిజన్‌లు చేరడం వల్ల వాటిని పరిశీలిస్తున్నామని వివరించారు. గుండ్ల ప్రాజెక్టుకు ఉన్న రెండు కాలువలల్లో ఎడమ కాలువ 3000 ఎకరాల ఆయకట్టుతో 7 కి.మీ దూరం మరియు కుడి కాలువ ద్వారా 1500 ఎకరాల ఆయకట్టుకు 4 కి.మీ దూరం కలదని, మొత్తం రెండు కాలువల ద్వారా 4 వేల 500 ఎకరాల కు సాగునీరు అందిస్తున్నామని డీఈఈ వివరించారు.

## 10న నిర్వహించిన పీజీ జర్నలిజం పరీక్ష రద్దు

### నిర్వహణ తేదీని త్వరలో ప్రకటిస్తాం

### సీపీజీఈటీ-2023 కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7విశ్వవిద్యాలయాల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జూన్ 30నుంచి ఈ నెల 10వరకు కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2023నునిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నెల 10న నిర్వహించిన జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను రద్దు చేస్తున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక కారణాలతో పరీక్షను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. తిరిగి పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. **24 వరకు అభ్యంతరాల స్వీకరణ:** జూన్ 30 నుంచి ఈ నెల 9 వరకు నిర్వహించిన పీజీ ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించి ఏమైనా అభ్యం తరాలు ఉంటే ఈ నెల 24 వరకు నమోదు చేసుకోవాలని పాండురంగారెడ్డి సూచించారు. అభ్యంతరాలను నమోదు చేసే ఫార్మేట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ అంతర్ రాష్ట్ర బదలీలను నిర్వహించాలి: పీఆర్‌టీయూ టీఎస్

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల అంతర్ రాష్ట్ర బదలీలు జరగలేదని.. వెంటనే అంతర్ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదలీలను చేపట్టాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజించబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు బదలీ కోరుకున్న ఉద్యోగులు గత 9 సంవత్సరాల నుంచి అనేక ప్రయత్నాలు చేస్తూ అంతర్ రాష్ట్ర ఉద్యోగ బదలీల కొరకు ఎదురు చూస్తున్నారని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రం విడిపోయి 9 సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు తమకు అంతర్ రాష్ట్ర బదలీలు చేపట్టడం లేదని.. త్వరగా అంతర్ రాష్ట్ర బదలీలను చేపట్టేలా చూడాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నారని వారు తెలిపారు. అంతర్ రాష్ట్ర బదలీలకు సంబంధించి రాష్ట్రం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుతో మాట్లాడి ఉద్యోగులు, ఉపాధ్యాయుల అంతర్ రాష్ట్ర బదలీల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతామని. తప్పకుండా అంతర్ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదలీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బిసిల విద్య, ఉద్యోగ అభివృద్ధికి చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంతిత్వశాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బిసిల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి విద్యా, ఉద్యోగ, శిక్షణ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్ హంసరాజ్ గంగారాంను కోరారు. ఈమేరకు శనివారం ఢిల్లీలోని ఛైర్మన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి 14 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచినా 56శాతం గల బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈసందర్భంగా హంసరాజ్ గంగారం స్పందిస్తూ తమ డిమాండ్లను కేంద్రానికి సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఛైర్మన్‌ను కలిసి వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నందగోపాల్, కర్రి వేణుమాధవ్, రాజ్‌కుమార్, జోషి రాఘవ, భాషయ్య తదితరులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలో ఛైర్మన్ హంసరాజ్ గంగారాంకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, కర్రి వేణుమాధవ్ తదితరులు

## లైసెన్స్ లేకుండా ప్రమాదకర ఔషధాలు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



లైసెన్స్ లేకుండా ప్రమాదకర ఔషధాలు విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితులు.

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** మెడికల్ షాప్‌లలో విక్రయించాల్సిన ప్రమాకర ఔషధాలను ఇద్దరు వ్యక్తులు ఎలాంటి లైసెన్స్ లేకుండా ఒక ఆసుపత్రి సమీపం లో అమ్ముతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 29 లక్షల రూపాయలకు పైబడిన ఔషధాలు జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. కర్మాన్‌ఘాట్‌కు చెందిన పోకల రమేష్ (43) అనే వ్యక్తి రియల్ ఎస్టేట్‌లో మోసపోవడంతో తన బావమరిది అయిన పూర్ణచందర్‌తో కలిసి ప్రమాదకరమైన ఔషధాలను తమకు పరిచయం వున్న వారికి అమ్మాలని నిర్ణయించాడు. గతంలో పూర్ణ చందర్ కల్తీ కల్లులో వాడే అల్ప్రాజోలం అనే మాత్రలను అక్రమంగా విక్రయించిన కేసులో అరెస్టయ్యాడు. ఇతనికి ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో పలు ఔషధ విక్రయ సంస్థలతో పరిచయం వుంది. ఈ పరిచయం ద్వారా రమేష్ తన అనుచరుడైన పెద్ద అంబర్‌పేట్‌కు చెందిన బి.రాఘవ రెడ్డి (55)తో కలిసి మెడికల్ షాప్‌లలో మాత్రమే విక్రయించాల్సిన ఔషధాలను అక్రమంగా తమకు తెలిసిన వారికి అమ్మసాగారు. ఈ క్రమంలో వీరికి హైదరాబాద్‌కు చెందిన లక్ష్మణ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నదీం, ఢిల్లీకి చెందిన అరుణ్ చౌదరిలు సహకరించారు. నదీం, అరుణ్ చౌదరిలు ఉత్తరప్రదేశ్, ఢిల్లీల నుంచి ఎలాంటి అనుమతులు, తగిన పత్రాలు లేకుండానే ప్రమాదకర ఔషధాలను రమేష్ బృందానికి అమ్మేవారు. కాగా వీరి గోల్‌మాల్ కార్యకలాపాలపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ, పశ్చిమ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలోని పోలీసు బృందం, డ్రగ్స్ కంట్రోల్ బోర్డు అధికారులతో కలిసి మలక్‌పేట్‌లోని ఓ ఆసుపత్రి వద్ద నిఘా వుంచగా రమేష్, రాఘవ రెడ్డిలు దొరికిపోయారు. మిగతా వారు పారిపో యారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు నిందితుల నుంచి 29 లక్షల 72 వేల 850 రూపాయల పలు రకాల ఔషధాలను జప్తు చేశారు. ఇందులో కొన్నిరకాల ఔషధాలు ఈఎ స్‌ఐ ఆసుపత్రి కోసం వుండగా ఇంకొన్ని ఔషధాలు విక్రయించేందుకు అనుమతులు లేవు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ కోసం మలక్‌పేట్ పోలీసులకు అప్ప గించారు.

## బిఆర్ ఎస్ పాలనలో కబ్జాలు తప్ప అభివృద్ధి లేదు: సంగిశెట్టి జగదీశ్వర్‌రావు

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త :** బి ఆర్ ఎస్ పాలనలో కబ్జాలు తప్పా డెవలప్‌మెంట్ చేయడంలేదని అందుకే చిన్న వర్షంకు కూడా భాగ్యనగరం ఆగమైపోతుందని తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ఆదాయం ఇచ్చేనగరం జలమయం అయింది, కేసిఆర్ ఏం చేస్తున్నాడో అర్థం కావడంలేదని నిందించారు. ట్విట్టర్ మంత్రి ఎక్కడ వున్నాడో తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ రాజ్‌భవన్ రోడ్లు అన్నీ జలమయం అయినవి, పేదలకు డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వర్షాల వల్ల ఉపాధి కోల్పోయిన రోజువారి కూలీలకు తక్షణమే ఆర్థిక సాయం చేయాలని కోరారు. జిహెచ్ ఎంసి ముందు పదివేల వరద సహాయం చేసిన ప్రభుత్వం ఇపుడు ఎందుకు ఇవ్వడలేదు అని ఆయన ప్రశ్నిం చారు. భాగ్యనగరంను ఇస్తాంబుల్ చేస్తానని చెప్పారే కానీ లోతట్టు ప్రాంతాలు మునుగుతునే వున్నాయి. జివో 111 ఎత్తి వేస్తే లేక్ సిటి అని పేరున్న నగరం ఆగం అవుతుందని ఆయన ఆరోపించారు.

## రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొల్లాపూర్ బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నుంచి భారీగా శనివవారం కాంగ్రెస్‌లోకి నాయకులు కార్యకర్తలు చేరినారు. మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు తరలి వచ్చినారు. జూబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీపనగండ్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యెట్టం కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి, దేవినేనిపల్లి సర్పంచ్ కొండాల్‌రావు, బిఆర్ఎస్ మండల నాయకులు చిదంబర్‌రెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కల్పనపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన నిరుద్యోగులు, ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ తెచ్చుకున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరవీరుల బలిదానాలపై ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన కెసిఆర్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకుంటున్నాడు. రెండోసారి అధికారంలోకి వచ్చినా కుక్కతోక వంకర అన్నట్లుగా కెసిఆర్ తన దుర్బుద్ధిని ప్రదర్శించారు. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాల్లో మట్టికొట్టారు. తెలంగాణ ఏర్పడిన తొలి నాళ్లలో ఇంటికో ఉద్యోగమిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఊదరగొట్టే మాటలు మాట్లాడారన్నారు. తొమ్మిది సంవత్సరాలలో ఇంటికో ఉద్యోగం లేదు, నిరుద్యోగ భృతి లేదన్నారు. పైగా తన కుటుంబానికి మాత్రమే పదవులు అప్పగిస్తూ లెంగాణ తల్లికి తీరని అన్యాయం చేశారన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి లక్ష ఉద్యోగాలు భర్తీచేస్తామని చెబుతూ నిరుద్యోగులను నిండా ముంచుతున్నాడన్నారు. డిగ్రీలు, పీజీలు చదివిన యువతకు కొలువులు రాక, అప్పులు చేసి, ఆస్తులు అమ్మి కోచింగ్ సెంటర్‌లలో శిక్షణ పొందిన నిరుద్యోగులు కూడా లక్షల్లో ఉన్నా రన్నారు. వారందరి జీవితాలను బుగ్గిపాలు చేసిన పాపం కెసిఆర్‌దే అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయరా దొరా? అని ప్రశ్నించిన యువతపై అక్రమ కేసులను బనాయించిన ఘనత కూడా కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. కెసిఆర్ నియమించిన బిశ్వాల్ కమిటీ లక్షా 91వేల ఉద్యోగాలు ఖాళీగాఉన్నాయన్నారు. ఆ రిపోర్టును చెత్తబుట్టలోపడేశారన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు కెసిఆర్ ప్రభుత్వం బర్తీ చేసిన ఉద్యోగాలు 58,240 మాత్రమే అన్నారు. కెసిఆర్, ఆయన కొడుకు మాత్రం లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామంటున్నారన్నారు.

టిఎస్ పిఎస్‌లో ప్రశ్నాపత్రాలు లీకైన సంఘటన నిరుద్యోగుల ఆశయాలను మంటగలిపిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిన ముఖ్య మంత్రి అసలు దోషులను దాచిపెడుతున్నారన్నారు.

## కామారెడ్డిలో పాముకాటుకు తండ్రి కొడుకుల బలి

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త :** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని షేర్‌శంకర్ గ్రామపంచాయతీ మామిళ్ళతండాలో శనివవారం తెల్లవారు జామున విషాదం చోటుచేసుకుంది. తండ్రి కుమారులు ఇద్దరు పాముకాటుకు పసరువైద్యం చేసుకొని అది వికటించడంతో మృత్యువాతపడ్డారు. షేర్‌శంకర్ తండాకు చెందిన రవి(40) వినోద్(12) ఇద్దరు మృతిచెండంతో తండాలో విషాదం నెలకొంది. శుక్రవారంరాత్రి ఇంటో నిద్రిస్తున్న సమయంలో 12 ఏళ్ళ బాలుడు వినోద్‌ను పాము కాటేసింది. వినోద్ కేకలు వేశాడు. పాము వినోద్ శరీరం నుంచి పాకుతూ వెళ్ళింది. ఇది గమనించిన తండ్రి రవి పామును చంపేందుకు ప్రయత్నించాడు.

ఈ క్రమంలో ఆ పాము రవిని కూడా కాటేసింది. బుసకొడుతూ పాము రవిని తీవ్రంగా కాటేసింది. అయితే ఆసుపత్రికి వెళ్ళకుండా ఆకు పసరుతో నాటు వైద్యం చేసుకున్నారు. తమకు ఏమి కాదనే నమ్మకంతో ఉన్నారు. ఇంతలో వినోద్ ప్రాణాలు కోల్పోవడం ఆం దోళనకు గురైన కుటుంబసభ్యులు రవిని హుటాహుటిన కామారెడ్డి ఆసు పత్రకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రవి మృతి చెందారు. ముందే ఆసుపత్రికి తరలించి వుంటే ప్రాణాలు నిలిచేవని అశ్రద్ధ చేయడం వల్లే ఇద్దరు మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు చైతన్యస్ఫూర్తి డా.దాశరథి

### రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మకు దాశరథి పురస్కారం ప్రదానం, వైభవంగా దాశరథి 99వ జయంతి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూలై 22 ప్రభాతవార్త :** డా. దాశరథికి తెలంగాణ ప్రాంతం, ప్రజలపట్ల మమకారం, ఆనాటి నిజాం పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని, నా తెలంగాణ తల్లి కంజాతవల్లి, కోటి అందాల జాణ, తెలంగాణ నేల సౌందర్యసీమ, కోటి రతనాల వీణ అంటూ తనకు జన్మనిచ్చిన గడ్డ, దానిపై ప్రేమమకారంతో రచనలు చేసిన స్వాతంత్య్ర సమరయోధుడని, తెలంగాణ ప్రజలను తన రచనల ద్వారా మేల్కొల్పి, చైతన్యంతుల్ని చేసిన తెలంగాణ స్ఫూర్తి డా. దాశరథి కృష్ణమాచార్య అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ఈ గడ్డకు మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చిన వైతాళికులు, మహనీయులందరినీ అనునిత్యం స్మరించుకొంటూ, విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటూ వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ వారి ఆశయాలను, సూచనలను అనుగుణంగా స్ఫూర్తితో ముందుకుపోతుందని తెలిపారు. జైలును సైతం ఒక వారసత్వ వైభవ సూచికగా మార్చిన సాహిత్యదీపిక దాశరథి అని, నాడు అవమానాలు, అనుమానాలు, గతం అనుభూతులు, ఆనందాలు, వర్తమానం, నాటు నైరాశ్యపు అగ్నిధారలు నేడు అభివృద్ధి అమృతఝురులని చెబుతూ, జైలు గోడలమీద వ్రాసిన దాశరథి కవిత తెలంగాణ రాష్ట్రవ్యాప్త ప్రజల గుండెగోడలమీద కలకాలం పదిలంగా ఉంటాయంటూ దాశరథి సాహితీ పురస్కార స్వీకర్త అయాచితం నటేశ్వరశర్మను ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



డా. దాశరథి సాహితీ పురస్కారంతో డా. అయాచితం నటేశ్వరశర్మను సత్కరిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, కె.వి.రమణాచారి, గోరటివెంకన్న, మామిడిహరికృష్ణ, గౌరీశంకర్ తదితర అతిథులు

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న డా. దాశరథి కృష్ణమాచార్య జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, జూలూరి గౌరీశంకర్, దీపికారెడ్డి, మంత్రి శ్రీదేవి, అయాచితం శ్రీధర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, దాశరథి లక్ష్మణ్ తదితరులు పాల్గొని దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతిప్రకాశనం ఘననివాళులర్పించి దాశరథి 99వ జయంతి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ముందుగా ప్రముఖ సంస్కృతాంధ్ర విద్వత్కవి, అష్టావధాని, పద్య గేయ రచయిత, శిరోమణి డా. అయాచితం నటేశ్వరశర్మను ఘనంగా సత్కరించి తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక డా. దాశరథి సాహితీ పురస్కారాన్ని లక్షా వెయ్యినూటపదహార్ల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ప్రదానం చేశారు. డా. మామిడి హరికృష్ణ స్వాగతోపన్యాసంలో భాషా సాంస్కృతికశాఖ 2015 నుండి ప్రతీసంవత్సరం మహాకవి, ప్రజాకవి, తన కవితల ద్వారా అగ్నిజ్వాలలు కురిపించి, తిమిరంతో సమరం చేయించిన యాత్రాస్మృతికారుడు డా. దాశరథి కృష్ణమాచార్య జయంతి ఉత్సవాలను ఘనంగా ప్రతిష్టాత్మక జాతీయ రవీంద్రభారతి వేదికలో ముఖ్యమంత్రి కెసిఆర్ స్ఫూర్తితో నిర్వహిస్తోందని వివరించారు.

దేశపతి శ్రీనివాస్ దాశరథి తెలంగాణకు అత్యంత ఆత్మీయుడని, తెలంగాణ అస్తిత్వం సమున్నతంగా ప్రకాశించింది ఆయన పద్యాలు, కవిత్వంలోనేనని, ఆయన్ను జైలులోపెట్టినా ఆయన కలం కదవాలే అయ్యిందని, బొగ్గుముక్కతో వ్రాసినవి సమరనినాదాలయ్యాయని, నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నది నేటికీ మకుటాయమానంగా శిరోధార్యంగా నిలిచిపోయిందని కొనియాడారు.

గోరటి వెంకన్న దాశరథి వ్రాసిన ఈ చల్లని సముద్రగర్భం దాచిన బడబాగ్నులెన్నో గీతాన్ని ఆలపించి ఇందులోని ప్రతీఅక్షరం శ్రమన్నారు.తెలుగు,తెలంగాణ భాషకు ఆయనచేసినసేవలుఅజరామరం,అనితరసాధ్యమన్నారు.

దాశరథి సాహితీ పురస్కార స్వీకర్త డా. అయాచితం నటేశ్వరశర్మ తన స్పందనలో ప్రభుత్వం మహాకవి డా. దాశరథి స్మృతిగా ఏర్పాటుచేసిన అత్యున్నతమైన సాహితీ పురస్కారం తనకు అందించడంపట్ల ధన్యవాదాలు తెలిపారు. తాను దాశరథి ఒరవడి, స్ఫూర్తిని స్వీకరించి తెలంగాణ అన్ని జిల్లాల్లో ఉండే సాంస్కృతిక చారిత్రక వైభవాలను ప్రతిబింబించే 42 శ్లోకాల అక్షర సుమాలతో తెలంగాణ సుప్రభాతాన్ని వ్రాసానని, త్వరలోనే ఆవిష్కరణ జరుగుతుందని పెద్దలు చెప్పారని, ఈ సుప్రభాతాన్ని తెలంగాణ భూమాతృకకు అర్పణ చేసుకుంటున్నానని తెలిపారు.

## బియ్యం ధరలు పైపైకి

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మూడు నెలల ముందు తరువాత భారీగా వ్యత్యాసం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా క్వింటాలుకు 1,000 రూపాయల నుండి 1,200 రూపాయల వరకూ ధరలు పెరిగాయి. మొన్నటి వరకు బిపిటి క్వింటాలుకు 4 వేల రూపాయలు ఉండగా, ఇప్పుడు 5 వేల రూపాయలకు పైబడి అమ్ముతున్నారు. అదేవిధంగా జై శ్రీరామ్ రకం క్వింటాలుకు 5,300 రూపాయలు ఉండగా, ఇప్పుడు 6 వేల రూపాయలు పలుకుతున్నాయి. ఇక హెచ్ఎంటీ రకం బియ్యం క్వింటాలుకు 5 వేల రూపాయలు ఉండగా, ఇప్పుడు అది 6 వేల రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. ఈ సారి ప్రతికూల వాతావరణంతో పాటు, దిగుబడి రాకపోవడంతో బియ్యం ధరలు అమాంతం పెరిగేందుకు కారణమయ్యాయి.

## వర్షాలతో లక్ష టన్నులకు పడిపోయిన బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** ఎడతెరిపిలేని వర్షాలతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు వెలికితీతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాలతో ఓపెన్ కాస్ట్ గనుల్లోకి వరద నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా రోజుకు దాదాపు లక్ష టన్నులకు బొగ్గు ఉత్పత్తి పడిపోయింది. సింగరేణి కాలరీస్ పరిధిలో తెలంగాణలోని పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, కొత్తగూడెం జిల్లాల్లోని 11 ఏరియాల్లో 19 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. వీటిలో రోజుకు మూడు షిఫ్టులలో దాదాపు 2 లక్షల టనున్నల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. అయితే వర్షాల కారణంగా రోజురోజుకూ తగ్గుతూ లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తికి పడిపోయింది. ఫలితంగా బొగ్గు ఉత్పత్తి సగానికి పడిపోయిందని సింగరేణి అధికారవర్గాలు వెల్లడించాయి.

## బ్యాంకుల్లో వారానికి 5 రోజుల పని

### కేంద్రానికి ఇండియన్ బ్యాంకింగ్ అసోసియేషన్ ప్రతిపాదన

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** బ్యాంకుల్లో వారానికి 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఇండియన్ బ్యాంకింగ్ అసోసియేషన్ (ఐబిఎ) ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఈ నెల 28వ తేదీన కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. వారానికి 5 రోజుల పని విధానం అమలు చేసినట్లయితే అదనపు సమయం పనిచేయాల్సి ఉంటుంది. రోజుకు అదనంగా 40 నిముషాల పాటు పనిచేయడం తప్పనిసరి కానుంది. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులకు నెలలో రెండు శనివారాలు, నాలుగు ఆదివారాలు సెలవు దినాలుగా ఉన్నాయి. వీటితో పాటు పబ్లిక్ హాలిడేస్ అమలవుతున్నాయి.

## డ్రాగన్ సాగుకై రైతులకు కేంద్ర ఆర్థిక సాయం

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కారుడన కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈ ప్రోత్సాహకానికి అర్హులుగా అందులో పేర్కొంది. నీటి వసతి ఉండటంతో పాటు, పట్టా,ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్ కార్డుతో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి దరికి దరఖాస్తు చేసుకోవచ్చు.

## రికార్డు స్థాయిలో పసుపు ధర

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** పసుపు ధరలు తెలంగాణలో రికార్డు స్థాయిలో పలుకుతున్నాయి. మార్కెట్లలో కాడి రకం అన్ పాలిష్డ్ పసుపునకు రికార్డు స్థాయిలో క్వింటాలుకు 10,301 రూపాయల చొప్పన ధర పలికింది. మార్కెట్లకు రైతులు పసుపు తీసుకరాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ నామ్) విధానంలో నిర్వహించిన వేలంలో గరిష్టంగా 10,301 రూపాయలు, కనిష్టంగా 7,523 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. పదేండ్ల క్రిందట అన్ పాలిష్ట్ పసుపునకు క్వింటాలు 10 వేల రూపాయలు పలుకగా తర్వాత మళ్లీ ఆ రేటు నమోదు కాలేదు. తాజాగా ఇప్పుడు అదే ధర పలకడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

## రాష్ట్రంలో 100 రోజుల కార్యాచరణపై కమలం పార్టీ కసరత్తు

### బిఆర్ఎస్‌తో బిజెపికి ఎలాంటి అవగాహన లేదు,పోరాటం చేయండి

### ఎన్నికల నిర్వహణ కోసం మేనిఫెస్టోతో సహా 22 కమిటీల ఏర్పాటు

### పార్టీ మోర్చాల అధ్యక్షులతో కిషన్‌రెడ్డి,జవేడకర్,సునీల్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై22:** రాష్ట్రంలో అనుసరించాల్సిన 100 రోజుల కార్యచరణపై కమలం పార్టీ నేతలు కసరత్తు ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారం దక్కించుకునేలా పార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి అనుబంధ మోర్చాల అధ్యక్షులతో సమావేశమయ్యారు. బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ప్రకాశ్ జవడేకర్, సహ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు,మాజీ ప్రజాప్రతినిధులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. కాగా, ఈ సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అనుబంధ కమిటీల మార్పు ఉండదని స్పష్టం చేశారు. బిజెపి అనుబంధ మోర్చాల అధ్యక్షులు చెప్పిన దానికి సునీల్ బన్సల్,ప్రకాశ్ జవడేకర్ స్పందిస్తూ... ఇకపై తాము అందుబాటులో ఉంటామని చెప్పారు. ఆగస్ట్ 1వ తేదీ నుంచి ప్రజాక్షేత్రంలో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,మీరు ఏది చెప్పాలని అనుకున్న ముందు మాకు చెప్పండని లేదా కిషన్‌రెడ్డి అందుబాటులో లేని సమయంలో ఇంద్రసేనారెడ్డిని కలువచ్చని ప్రకాశ్ జవడేకర్,సునీల్ బన్సల్ తెలిపారు. విడివిడిగా మోర్చాల అధ్వర్యంలో సమావేశాలు పెట్టుకుని ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు 22 కమిటీలు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మేనిఫెస్టో,చార్జ్‌షీట్, మీడియా ప్రచార కమిటీ,పబ్లిక్ మీటింగ్స్ కమిటీ, టాకింగ్ పాయింట్స్ కమిటీ, స్టాటస్టిక్స్ కమిటీ, ఫీడ్ బ్యాక్ కమిటీ, అదర్ స్టేట్స్ కోఆర్డినేషన్ కమిటీ సహా 22 కమిటీలు వేయాలని నిర్ణయించామన్నారు. వంద రోజుల్లో ఎన్నికల నేపథ్యంలో సీరియస్‌గా వర్క్‌చేయాలని ముఖ్యనేతల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## నేరపరిశోధన దర్యాప్తులో సలహాలు, సాంకేతిక సహకారం అందించేందుకు కొత్త విభాగం ఏర్పాటు: డిజిపి అంజనీ కుమార్ వెల్లడి

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేరాల నమోదు పరిమిత సంఖ్యలోనే వున్నాయని డిజిపి తెలిపారు. నేరాల నమోదుతో పాటు ఫంక్షనల్ వర్టికల్స్‌పై జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరపరిశోధన దర్యాప్తులో సలహాలు, సాంకేతిక సహకారం అందించేందుకు కొత్తగా ఇన్వెస్టిగేషన్ ప్రాసిక్యూషన్ సపోర్ట్ సెంటర్ పేరిట ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిజిపిలు సౌమ్యా మిశ్రా, శిఖా గోయల్, మహేష్ భగవత్, సంజయ్ కుమార్ జైన్ , ఐజి షా నవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

**33 మంది పోలీసులకు రివార్డులు అందజేత:** ఇదిలావుండగా జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన తెలంగాణ పోలీసు విభాగానికి చెందిన 33 మంది పోలీసులకు డిజిపి ఇ దే సందర్భంగా నగదు రివార్డులు అందజేశారు. వీరంతా 2028 నుంచి 2023 వరకు జరిగిన వివిధ పోటీలో గెలుపొందిన వారు.

## సీసీఎస్ బకాయిలపై ఆర్టీసీ యాజాన్యంపై కోర్టు ధిక్కరణ పిటిషన్

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్)కు సంబంధించిన బకాయిలను చెల్లించని సంస్థ యాజమాన్యంపై కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలైంది. సీసీఎస్ బకాయిల సొమ్ము 200 కోట్ల రూపాయలను జమ చేయాలని ఆర్టీసీ యాజమాన్యానికి హైకోర్టు ఈ నెల 21వ తేదీవ వరకూ గడువు విధించింది. అయితే ఈ గడువు శుక్రవారంతో ముగిసినా యాజమాన్యం నిధులు జమ చేయకుండా మిన్నకుండిపోయింది. దీంతో ఆర్టీసీ యాజమాన్యంపై కోర్ట ధిక్కరణ చర్యలు తీసుకోవాలని హైకోర్టులో సీసీఎస్ పిటీషన్ దాఖలు చేసింది. గతంలోనూ సీసీఎస్ బకాయిల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పట్టించుకోకుండా నిధులు విడుదల చేయకపోవడంతో అప్పట్లో సీసీఎస్ ఆర్టీసీ యాజమాన్యంపై కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన ధర్మాసనం యాజమ్యాం వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి నిధుల విడుదలకు నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఈ గడువు శుక్రవారంతో ముగిసింది. తాజాగా వేసిన పిటీషన్‌పై విచారించిన జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం ఆర్టీసీ ఎండి, ఫైనాన్స్ అడ్వయిజర్‌లకు నోటీసులు జారీ చేసింది.

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** తెలంగాణల ఇప్పటికే గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండగా, తాజాగా మరో మూడు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. వాయువ్య బంగాళాఖాతంలోని ఒడిస్సా తీరంలో ఉన్న అల్పపీడన ప్రాంతం శనివారం వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం పక్కన ఉన్న దక్షిణ ఒడిస్సా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ వద్ద కొనసాగుతోంది. ఈ అల్పపీడన ప్రాంతానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుండి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకూ వ్యాపించి ఉంది. ఈ ఆవర్తనం నెమ్మదిగా పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ రాగల రెండు రోజుల్లో దక్షిణ ఒడిస్సా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి వెళ్లే అవకాశం ఉంది. శనివారం మరొక ఆవర్తనం దక్షిణ చత్తీస్‌ఘడ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడి సగటు సముద్ర మట్టం నుండి 2.1 కిలోమీటర్ల ఎత్తు వరకూ కొనసాగుతుంది. దీంతోతెలంగాణలో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్‌వాతావరణకేంద్రం డైరక్టర్‌డాక్టర్ నాగరత్న వెల్లడించారు.


## అక్రమ మద్యం సరఫరా కేసు.. తొలిసారి పీడీ చట్టం ప్రయోగం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై22:** అక్రమంగా మద్యం సరఫరా చేస్తే పీడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. జార్కండ్‌కు చెందిన రాజారాం సింగ్ హారియాణా నుంచి అక్రమ మద్యం తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నందుకు నిందితుడిపై పీడీ చట్టం కింద తొలి కేసు నమోదు చేశామని చెప్పారు. అక్రమ మద్యం విషయంలో తొలిసారి పీడీ చట్టం ప్రయోగించామన్నారు. రాజారాం సింగ్ నగరంలోని ముషీరాబాద్‌లో అక్రమ మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారని, గతంలో ఈ తరహా కేసులు అతనిపై నమోదయ్యాయని పేర్కొన్నారు.అయినప్పటికీ మార్పు రాకపోవడంతో పీడీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## హాష్ ఆయిల్ అమ్ముతున్న టెలికాలర్ అరెస్టు

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** బిటెక్ చదివి మాదకద్రవ్యాలకు అలవాటు పడి చివరకు హాష్ ఆయిల్ స్మగ్లర్‌గా మారిన యువకుడి ఉదంతమిది. హాష్ ఆయిల్ అమ్మి దండిగా డబ్బులు సంపాదించాలని ఆశపడినా చివరకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. దీనికి సంబంధించిన వివరాలను దీనికి సంబంధించ్ది వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని హైదర్‌గూడకు చెందిన ముల్కల భాను ప్రకాష్ అలియాస్ భాను ఊరఫ్ బబ్లు (25) బిటెక్ చదివి ఓ కంపెనీలో టెలికాలర్‌గా పనిచేస్తున్నాడు. అయితే చెడు సావాల వల్ల ఇతను తప్పుడు మార్గంలో వెళ్లి గంజాయి వ్యసనానికి లోనై తన సహచరుడు నరసింహ అనే వ్యక్తితో కలిసి గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా ఆసిఫ్‌నగర్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ కేసులో ఇద్దరు జైలుకు వెళ్లి బెయిలుపై విడుదలల్యాక ఈసారి బోయిన్‌పల్లికి చెందిన విష్ణు అనే వ్యక్తితో కలిసి ఏకంగా హాష్ ఆయిల్‌ను స్మగ్లింగ్ చేయాలని బబ్లూ నిర్ణయించాడు. ఇందులో భాగంగా ఇతను విష్ణు నుంచి కొన్ని రోజు ల క్రితం 450 మిల్లీలీటర్ల హాష్ ఆయిల్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, దానిని తనకు బాగా తెలిసిన వారికి ఎక్కువ ధరకు అమ్మేందుకు నిర్ణయించాడు, కాగా బబ్లు వ్యవహా రంపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ, పశ్చిమ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం రాత్రి గుడిమల్కాపూర్ వద్ద కాపుకాసి అతన్ని పట్టుకున్నారు. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం గుడిమల్కాపూర్ పోలీసులకు అప్పగించారు.

## శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శ్యామ్‌సుందర్ శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి దర్శించు కున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకు న్నారు. టిటిడి అధికారులు వేదాశీ ర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొత్తగా అప్పుపుట్టని తెలంగాణ

### రాష్ట్రానికి 'నో' చెప్పిన రిజర్వ్‌బ్యాంక్

### 11 రాష్ట్రాలకు మాత్రం గ్రీన్‌సిగ్నల్

### ఈ నెల 18న రూ.2 వేల కోట్లు సేకరించిన రాష్ట్రం

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** అప్పు చేసేందుకు తెలంగాణ రాష్ట్రానికి రిజర్వ్ బ్యాంక్ నో చెప్పింది. ఈ నెల 18వ తేదీన 2 వేల కోట్ల రూపాయలు తీసుకోవడంతో ఈ నెల 25న జరిగే వేలానికి అనుమతి ఇవ్వ లేదు. అయితే మరో 11 రాష్ట్రాలకు మాత్రం 19 వేల కోట్ల రూపాయలను సేకరించేందుకు అంగీకారం తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే సెక్యూరిటీ బాండ్ల వేలంలో పాల్గొనేందుకు 11 రాష్ట్రాలకు మాత్రమే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన మంగళవారం రిజర్వ్ బ్యాంక్ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ కుబేర్) విధానంలో వేలం నిర్వహించనుంది. ఇందు కోసం 7 ఏళ్ల నుండి 18 ఏళ్ల కాలానికి ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు బాండ్లను జారీ చేశాయి. ఈ వేలంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్, గోవా, కేరళ, మణిపూర్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు పాల్గొననున్నాయి. ఈ వేలం అనంతరం ఆయా రాష్ట్రాలు జారీ చేసిన బాండ్ల విలువపై రుణం సమకూరనుంది. కాగా ఈ సారి నిర్వహించే బాండ్ల వేలంలో తెలంగాణకు అనుమతి లభించ లేదు. ఈ నెల 18వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన సెక్యూరిటీ బాండ్ల వేలంలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అనుమతించడంతో 2 వేల కోట్ల రూపాయల రుణాన్ని సమీకరించుకుంది. దీని కోసం 21 ఏళ్ల కాలానికి 1,000 కోట్ల రూపాయలు, 23 ఏళ్ల కాలానికి మరో 1,000 కోట్ల రూపాయల చొప్పున సేకరించేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ అప్పట్లో బాండ్లను జారీ చేసింది. తద్వారా 2 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరించింది. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో 12,500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించింది. ఈ రుణాన్ని ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సేకరించింది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను తనఖా పెట్టి ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని తీసుకుంది. తాజాగా రెండో క్వార్టర్‌లోని జూలై నెలలో 2 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరిస్తోంది.ఇక ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 40,615.68 కోట్ల రూపాయల మేర రుణంగా సేకరించాలని తెలంగాణ సర్కార్ 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వెల్లడించింది. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 53,970 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించాలని నిర్ణయించినా, కేంద్ర ఆర్థిక నియంత్రణ కింద విధించిన ఆంక్షల కారణంగా 44,970 కోట్ల రూపాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు కుదించి 40,615.68 కోట్ల రూపాయలకే పరిమితం అవుతోంది.

## 70 శాతం పడిపోయిన టమాటా కొనుగోళ్లు

### వర్షాలతో కుళ్లిపోతున్నాయి

### చెత్త పాలవుతున్న నిల్వలు

### తక్కువ ధరకు అమ్మేందుకు ఇష్టపడని వ్యాపారులు

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** టమాటా ధరలు రికార్డు స్థాయిలో పలుకుతుండటంతో ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చివరకు అవి కుళ్లిపోయి పనికిరాకుండా పోతున్నాయి. ధరలు భారీగా ఉండడంతో 70 శాతం కూడా కొనుగోలు జరగడం లేదు. తక్కువ ధరలకు ఇచ్చేందుకు వ్యాపారులు సుతారమూ ఇష్టపడకపోవడంతో వర్షాలకు పాడై వాటిని పారబోయాల్సి వస్తోంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో కిలో టమాటా గ్రేడును బట్టి 125 నుండి 150 రూపాయల వరకూ ధరల పలుకుతోంది. ఇంత ధర పెట్టి కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం, తక్కువ రేట్లకు అమ్ముకునేందుకు వ్యాపారులు ఏ మాత్రం అంగీకరించడం లేదు. ఎక్కువ రేటు పెట్టి కొనకపోవడం, ఈ లోపున వర్షాలు రావడంతో నిల్వ ఉంచిన టమాటాలన్నీ బాక్సుల్లోనే కుళ్లిపోతున్నాయి. దీంతో కుళ్లిపోతున్న టమాటాలను మున్సిపాలిటీ ట్రాక్టర్లు, చెత్త వేసే ప్రాంతల్లో వ్యాపారులు పారబోస్తున్నారు. కాగా ఈ వేసవిలో కిలో టమాటా మార్కెట్‌లో 15 రూపాయల నుండి 20 రూపాయల మధ్యన ధర పలికింది. అటువంటిది రెండు నెలల్లో రికార్డు స్థాయిలో 10 రెట్లు పెరిగి ఏకంగా కిలో 150 రూపాయలకు చేరింది. ఏప్రిల్, మే నెలల్లో టమాటా ధరలు 20 రూపాయల లోపు ఉండగా, అకాల వర్షాలతో ఈ తోటలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో మే నెలాఖరుకు కిలో టమాటా 40 రూపాయలకు పెరిగింది. మరోపక్క వర్షాలు ఆలస్యం కావడంతో ఉన్న తోటలు ఎండిపోయి మార్కెట్‌లోకి కొత్త పంట రాలేదు. దీంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక జూన్ 15 నుండి 20 తేదీల మధ్య 70 నుండి 80 రూపాయలకు టమాట ధర చేరింది. మరో నెల గడిచే సరికి వీటి ధరలు మళ్లీ రెట్టింపు అయి గత కొంత కాలంంగా టమాటా కిలో 140 నుండి 150 రూపాయల వరకూ వ్యాపారులు అమ్ముతున్నారు. అయితే ఇంత భారీగా పెరిగిన ధరలను చూసి వినియోగదారులు టమాట అంటే ఠారెత్తారు. అయితే కొందరు వారానికి కిలో కొనుగోలు చేసేవారు అర కిలో కంటే తక్కువే కొంటున్నారు. సామాన్యులు ఎవరూ టమాటా వాడకాన్ని పూర్తిగా మానేశారు. దీంతో టమాటాల అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. మార్కెట్‌లో నిత్యం 200 టన్నుల మేర విక్రయాలు జరిపే వ్యాపారులు ధర పెరగడంతో 30 నుండి 40 టన్నులను కూడా అమ్మలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తక్కువ ధరలకు అమ్మేందుకు ఇష్టపడకపోవడంతో అవి బాక్సుల్లోనే రోజుల తరబడి ఉండిపోతున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ టమాటలన్నీ కుళ్లిపోతుండడంతో వాటిని వ్యాపారులు మార్కెట్లలోనే చెత్తలో పారబోస్తున్నారు.



## సాధారణ స్థాయిని మించిన వానలు

### నాలుగు రోజుల్లో మారిన లెక్కలు

### వర్షపాతం అంచనాలన్నీ తారుమారు

### ప్రతికూలం నుండి గట్టెక్కిన తెలంగాణ

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** ప్రతికూల పరిస్థితుల నుండి తెలంగాణ గట్టెక్కింది. లోటు వర్షపాతాన్ని అధికమించి సాధారణం కంటే అధికంగా నమోదైంది. కేవలం వారం రోజుల్లోనే పరిస్థితులన్నీ తారుమారయ్యాయి. ప్రస్తుత వానాకాలం సీజనులో వర్షాభావ పరిస్థితులు తప్పేటట్లు లేవని సర్కార్ ఒక అంచనాకు వచ్చి దాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యమ్నాయ ప్రణాళికలను సైతం సిద్ధం చేసింది. ఈ అంచనాలన్నింటీ కేవలం వారం రోజుల వ్యవధిలో అధికమించి వర్షాలతో రాష్ట్రం కళకళలాడుతోంది. తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించాయి. రుతుపవనాలు వచ్చిన తర్వాత కూడా ఈ నెల 17వ తేదీ వరకూ సుమారు 40 రోజుల వరకూ వాన జాడ లేకుండా పోయింది. ఎన్నడూ లేనంత లోటు వర్షపాతం నమోదైందని, ఇక వర్షాభావ ప్రణాళికను అమలు చేయాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ నిర్ధారణకు వచ్చింది. అయితే అనూహ్యంగా వాతావరణంలో మార్పులు వచ్చి నాలుగు రోజుల్లోనే ఆ లెక్కలన్నీ తారుమారయ్యాయి. నాలుగు రోజుల నుండి కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు లోటు తీరిపోయి సాధారం కంటే మించి అదనపు వర్షపాతం రికార్డవడం విశేషం. జూన్ నెల అయితే దాదాపు వేసవి కాలం లాగానే గడిచిపోయింది. ఈ నెలలో 131.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 65.2 మిల్లీ మీటర్లే నమోదైంది. అంటే ఈ లెక్కన 50 శాతం లోటు వర్షపాతం నెలకొంది. జూన్ నెలలో 96 శాతం వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసినా ఎల్‌నినో ప్రభావంతో పరిస్థితులు అనుకూలించ లేదు. ఇక జూలై నెలలో వానాకాలం ప్రారంభమైన జూన్ 1వ తేదీ నుండి 17వ తేదీ వరకూ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 244.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 196 మిల్లీ మీటర్ల నమోదైంది. అత్యధికంగా రాష్టంలోని ఖమ్మం జిల్లాలో 43 శాతం లోటు వర్షపాతం నెలకొంది. ఈ జిల్లాలో ఇప్పటి వరకూ సాధారణ వర్షపాతం 255 మిల్లీ మీటర్లు కాగా, 145.1 మిల్లీ మీటర్లు రికార్డయింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, సిరిసిల్లా, భువనగిరి, మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, గద్వాల్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట్, ఖమ్మం, ములుగు జిల్లాల్లో లోటు వర్షపాతం నెలకొంది. ఈ పరిస్థితుల్లో గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో కుండపోత వర్షాల నేపథ్యంలో ఆ లోటును అధికమించడమే కాకుండా 23 శాతం ఎక్కువగా వర్షపాతం రికార్డయింది.

అంతేకాకుండా లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రంలోని 22 జిల్లాలు సాధారణాన్ని మించి నమోదైంది. ఈ విధంగా జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ 282.9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 23 శాతం అధికంగా 349 మిల్లీ మీటర్లు రికార్డయింది. రాష్ట్రంలోని వికారాబాద్, సిద్దిపేట్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో సాధారణం కంటే మించి భారీగా 70 నుండి 82 శాతం వర్షపాతం నమోదు అయింది. మరో 16 జిల్లాల్లో 23 నుండి 47 శాతం చొప్పున సాధారణం కంటే మించిన వర్షపాతం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది.

## పది మంది అదనపు ఎస్పీల బదలీ

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** పది మంది అదనపు ఎస్పీలను బదిలీ చేస్తూ సర్కారు శనివారం ఆదేశాలు జారీ చేసంది. వెయిటింగ్‌లో వున్న కోటేశ్వరరావును ఎల్‌బి నగర్ అదనపు డిసిపిగా, సయ్యద్ రఫీక్‌ను రాచకొండ ఎస్‌బి అదనపు డిసిపిగా మహమ్మద్ ఫజ్లూర్ రహమాన్, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు బల్దియాలో వున్న సురేందర్ రెడ్డిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు బదిలీ చేశారు, హైదరాబాద్‌లో వున్న ఇక్బాల్ సిద్దిఖీని మేడ్చల్ అదనపు డిసిపిగా, దక్షిణ మండల అదనపు డిసిపిగా వున్న ఆనంద్, సైబరాబాద్‌లో వున్న శ్యాంబాబులను ట్రాన్స్‌కోలో బదిలీ చేశారు.

# ఘనంగా ‘బ్రో’ ట్రైలర్ రిలీజ్

తెలుగు సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, పవన్‌కళ్యాణ్ , సాయిధరమ్‌తేజ్ ద్వయం మొదటిసారి కలిసి నటిస్తున్న బ్రో చిత్రం కోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది.. సముద్రఖని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు ఈసినిమా ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రోమోలు,టీజర్ కు విశేష స్పందన చూరగొన్నాయి.. విడుదల తేదీ దగ్గరపడటంతో ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఒకేసారి రెండు చోట్ల ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించటం విశేషం.. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో,



హైదరాబాద్‌ని దేవీ థియేటర్‌లో ట్రైలర్ విడుదల కార్యక్రమాలు నిర్వహించారు.. అభిమానుల సమక్షంలో ఎంతో వైభవంగా జరిగిన ఈవేడుకల్లో సాయిధరమ్‌తేజ్, కేతికశర్మ, సముద్రఖని, థమన్, టీజీ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ట్రైలర్ మిమ్మల్ని ఎంతగా అలరించిందో దానికి వందరెట్లు సినిమా అలరిస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా, కూలీగా ( తమ్ముడు చిత్రంలోని లుక్ ఆధారంగా) విభిన్న అవతారాల్లో కన్పిస్తుండగా, సాయిధరమ్‌తేజ్ ఎపుడూ అతని నుంచి పారిపోవటానికి ప్రయత్నిస్తాడు.



పవన్‌కళ్యాణ్ ఎంతో సరదాగా గడుపుతుండగా, సాయిధరమ్‌తేజ్ మాత్రం గందరగోళంగా కలవరపడుతున్నట్టు కన్పిస్తారు. వారు ఎపుడూ కలిసి ఎందుకు కన్పిస్తారని చాలా మంది ఆశ్చర్యపోతారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కేతికశర్మ, ప్రియాప్రకాష్ వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా, తనికెళ్ల భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృథ్వీరాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్ ఇతర కీలకపాత్రల్లో నటస్తున్నారు.



## దసరాకు బాలకృష్ణ ‘భగవంత్ కేసరి’

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ ‘ భగవంత్ కేసరి’.. దసరా సెలవుల్లో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉంది.. మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసినట్టుగా ఈచిత్రం అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.. రిలీజ్, లాంగ్ దసరా హాలిడేస్ సినిమాకు బిగ్ అడ్వాంటేజ్.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో బాలకృష్ణ నడిచే వాల్కనోలా ఉన్నారు. రెండు చేతుల్లో రెండు గన్స్‌తో ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తున్నట్టు కన్పించారు.. యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈసినిమాలో హై యాక్షన్ ఉంటుంది.. అనిల్ రావిపూడి మార్క్ మంచి వినోదం, కుటుంబ భావోద్వేగాలు కూడ ఉంటాయి.. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.. భగవంత్ కేసరలో కాజల్ అగర్వాల్, శ్రీలీల, అర్జున్ రాంపాల్ ప్రధాపాత్రలు పోషిస్తున్నారు.

## ప్రేక్షకులకు ధన్యవాదాలు

యంగ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మించిన హై ఓల్టేజ్ యాక్షన్‌థ్రిల్లర్ హిడింబ.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిం చింది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో ఈనెల 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. బాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈనేపథ్యంలో యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది.. హీరో అశ్విన్‌బాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని విజయం వైపు తీసుకెళ్లిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కొత్తదనం ఉంటే మేం ఉన్నామని ప్రేక్షకులందరూ

‘హిడింబ’ థాంక్స్‌మీట్‌లో టీం



మమ్మల్ని బ్లెస్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రాన్ని ఫ్యామిలీ ఆడియెన్స్ కూడ ఎంజాయ్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.. డిస్ట్రిబ్యూటర్స్ చాలా హ్యాపీగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మకరంద్ దేశ్‌పాండే, హీరోయిన్ నందితా శ్వేత, దర్శకుడు అనిల్ కన్నెగంటి, నిర్మాత గంగపట్నం శ్రీధర్ తదితరులు మాట్లాడారు. ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు.




## 'బేబి' హిట్ అవుతుందని మొదట్నుంచీ నమ్మా...

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కెన్ నిర్మించిన చిత్రం బేబి.. ఈచిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఈసినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈమూవీ ఈనెల 14న రిలీజై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ప్రస్తుతం ఈసినిమా బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షాన్ని కురిపిస్తోంది.. ఈ మూవీ సక్సెస్ సాధించటం పట్ల సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిస్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. హైదరాబాద్‌లోనే ఉండేవాడిని.. కొన్ని రోజులకు కాకినాడకు వెళ్లాను. అక్కడ ఇండిపెండెంట్ మ్యూజిక్ చేస్తుండేవాడిని,. నా మ్యూజిక్ అంటే సాయి రాజేష్‌గారికి ఇష్టం... నాతో పని చేస్తారా? అని ఓ సారి అడిగారు.. ఒకే అన్నాను.. కానీ నాతో పనిచేయటం కష్టంగా ఉంటుంది.. మీకు ఓకేనా అని సాయిరాజేష్‌గారు అడిగారు.. పర్లేదు సర్ అని అన్నాను. ఈ కథను కూడ ఆనల్‌లైన్‌లోనే విన్పించారు.. అలా మా జర్నీ మొదలైంది.. కష్టంగా ఉండే పాటలు ముందు చేద్దామని అన్నాను. ప్రేమిస్తున్నా పాటను ముందు కంప్లీట్ ఏశాం.. ఆ పాట సాయిరాజేష్‌గారికి బాగా నచ్చింది.. ఆ పాటను రెండు మూడు రోజుల్లోనే పూర్తిచేశాను. మెలొడీ పాటను చేయగలిగితే.. ఏ పాటనైనా కంపోజ్ చేయ గలమని నా నమ్మకం.. మాస్ పాటలోనైనా మెలొడీ ఉంటేనే ఎక్కువ రోజులు గుర్తుం టుందని నా ఆభిప్రాయం.. నా మ్యూజిక్



కు అల్లు అరవింద్ గారు, అల్లు అర్జున్‌గారు ఇచ్చిన కాంప్లిమెంట్స్ ఎప్పటికీ గుర్తుండి పోతాయి.. విజయ్ దేవరకొండగారు చెప్పిన మాట లు, నాని గారి మెసేజ్ నాకు స్పెషల్. ప్రతి సినిమాకు నా బెస్ట్ ఇచ్చాను.. కానీ ఈ సినిమా పెద్ద హిట్ అవ్వటంతో నా పేరు ఎక్కువగా విన్పిస్తోంది.. సాంగ్స్ చేస్తున్నపుడే రెండు మూడు ఆఫర్లు వచ్చాయి.. కానీ సినిమా రిలీజ్ అయ్యాక చూద్దామని అన్నాను. ఇపుడు పెద్ద ప్రొడక్షన్ కంపెనీల నుంచి కూడ ఆఫర్లు వస్తున్నాయి.. అల్లు అరవింద్‌లాంటి వాళ్లు కూడా అడుగుతున్నారు. (నవ్వుతూ).. మీరు నన్ను అడగటం ఏంటి.నేనే మీ చుట్టూ తిరగాలి కదా? అని అన్నాను. (మళ్ల నవ్వు). నాకు చదువు ఇంట్రెస్ట్ లేదు. మ్యూజిక్ నేర్చుకుంటాను అని ఇంట్లో చెబితే కాస్త భయపడ్డారు. కానీ బాగా ఎంకరేజ్ చేశారు. నాకు సంగీతంలో ఏఆర్ రెహ్మాన్, ఇళయరాజా, కీరవాణిగారు స్ఫూర్తి.. నేను ఎవ్వరి దగ్గరా అసిస్టెంట్‌గా పనిచేయలేదు.. ఈసినిమా హిట్ అవుతుందని నమ్మకం ఉంది.. అందులోరెండేళ్లుగా ఏ ప్రాజెక్టు కూడ కమిట్ అవ్వలేదు.. సాయిరాజేష్, ఎస్‌కెఎన్, ఆనంద్ తర్వాత ఈసినిమా మీద నాకే ఎక్కువ నమ్మకం ఉండేది.. ఈసినిమాకు ఫస్ట్ హీరో నేనే అని డైరెక్టర్‌గారు, నిర్మాత ఆనంద్, వైష్ణవి ఇలా అందరూ అన్నారు. కానీ నేను కాదు.. సాయి రాజేష్‌గారు అడగకపోతే నేను ఆ మ్యూజిక్ ఇచ్చే వాడిని కాదేమో.. దీనికి కారణం మాత్రం అయనే.. ఇంకా ఏసినిమాకు కమిట్ కాలేదు.. స్క్రిప్టులు వింటున్నాను..

# అపుడు రాజమౌళి... ఇపుడు శేఖర్ గంగనమోని..



తెలుగు చిత్ర పరిశ్రమలో అద్భుత చిత్రాలను అందించిన దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా మారి తన ఆర్‌కె టెలీషో ప్రై.లి బ్యానర్‌పై శాంతి నివాసం సీరియల్‌తో ప్రముఖ దర్శకుడు రాజమౌళిని పరిచయం చేశారు.. ఇపుడు అదే బ్యానర్ 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాఘవేంద్రరావు మొదటిసారి చిత్ర నిర్మాణం చేపట్టే ప్రముఖ గాయని సునీత కుమారుడు ఆకాష్‌ను హీరోగా పరిచయం చేస్తూ సర్కారు నౌకరి.. సినిమాను నిర్మిస్తున్నారు.. ఈ చిత్రానికి గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. భావనా వళపండల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవలే ఈచిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసాంగ్‌లో చూపించిన మూవీ మేకింగ్ చూస్తే నిర్మాతగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు సినిమాలో పూర్తిగా ఇన్వాల్వ్ అయ సూచనలు ఇచ్చినట్టు తెలుస్తోంది.. ప్లెజెంట్ మూవీగా సర్కారు నౌకరి ని రూపొందించారు దర్శకుడు గంగనమోని శేఖర్.. ప్రస్తుతం తుది దశ పనుల్లో ఉన్న సర్కారు నౌకరి.. సినిమా త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈచిత్రంలో ఆకాష్, భావనా వళపండల్, తనికెళ్ల భరణి, మహాదేవ్, మధులత, సాయిశ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, రాజేశ్వరి ముళ్లపూడి, రమ్య పొందూరి, త్రినాధ్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## ఆ విషయాన్ని ‘సామజవరగమన’ రుజువు చేసింది: నిర్మాత రాజేష్ దండా



యంగ్ హీరో శ్రీవిష్ణు హీరోగా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. అనిల్ సుంకర సమర్పణలో హాస్య మూవీస్ బ్యార్‌పై ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మించారు..జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించివిజయం అందుకుంది.. తాజాగా రూ.50 కోట్ల మార్క్‌ను దాటింది.. ఈసందర్భంగా నిర్మాత రాజేష్ దండా మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.. సామజవరగమన.. మూవీ మంచి విజయం సాధించి రూ.50 కోట్ల క్లబ్‌లోకి వెళ్లటం ఆశ్చర్యపరిచింది.. మంచి కంటెంట్‌తో వస్తే చిన్న సిఇమా కూడ పెద్ద విజయాన్ని అందుకుంటుందని ఈచిత్రం రుజువు చేసింది.. వినోదం, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని చేసిన సినిమా ఇది.. నువ్వు నాకు నచ్చావ్, గీత గోవిందం లాంటి స్క్రిప్టు అని నమ్మకం పెట్టుకున్నాం.. మా నమ్మకం నిజమైంది. అన్ని భాషల నుంచి రీమేక్ కోసం అడుగుతున్నారు. తమిళ్‌లో మేమే ప్రొడక్షన్ చేయాలని అనుకుంటున్నాం.. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.. దర్శకుడు బౌండెడ్ స్క్రిప్టుతో 2020లో ఈ కథ చెప్పారు. చెప్పినపుడే చాలా నచ్చింది.. అనిల్‌గారికి కూడ కథ విన్పించాను.. ఆయనకీ నచ్చింది. అలా ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీసన బ్యార్ రెండు కలిసి ఈసినిమాను చేయటం జరిగింది. వాస్తవానికి ఈ కథ సందీప్ కిషన్‌గారితో చేయాలి..

## నారా రోహిత్ 19.. అనౌన్స్‌మెంట్

సినిమాల నుంచి కొంతకాలం విరామం తీసుకున్న హీరో నారా రోహిత్ కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. కెరీర్‌ప్రారంభం నుంచి బాణం, సోలో, ప్రతినిధి,





అప్పట్లో ఒకడుండేవాడు.. వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎంచుకుని చేసిన సినిమాలు, పాత్రల్లో వైవిధ్యం చూపించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు నారా రోహిత్... రోహిత్ తన కమ్‌బ్యాక్ మూవీ ‘నారారోహిత్ 19’ కోసం ఒక యూనిక్ కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు. ఈనెల 24న ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నామి ప్రీలుక్ పోస్టర్ ద్వారా నిర్మాతలు అధికారికంగా అనౌన్స్ చేశారు.. ప్రీ లుక్ పోస్టర్‌లో చేతిలో ఉన్న పేపర్ కట్స్ నుచూపిస్తూ. రాసిన కోట్ సినిమాలో రోహిత్ పాత్రను సూచిస్తోంది.. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ప్రముఖ తెలుగు దిన పత్రికల నుంచి వివిధ ఆర్టికల్స్ ఉన్న నెంబర్2ను కూడ గమనించవచ్చు.. ప్రీలుక్ పోస్టర్ క్యూరియాసిటీని కల్గిస్తోంది..

## హీరో నవదీప్ సమర్పిస్తున్న ‘సగిలేటి కథ’

రవితేజ హాదాస్యం, నిషిక కోట నూతన నటీనటులు జంటగా రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం సగిలేటి కథ.. అందరికీ సుపరిచితుడైన హీరో నవదీప్ సి.-స్పేస్ సమర్పణలో, అశోక్ ఆర్ట్స్, షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా కలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. రాయలసీమ ప్రాంతం నేపథ్యంలో ఒక గ్రామంలోని పాత్రల మధ్య జరిగే నాటకీయ ఘటనల ఆధారంగా ఆయా పాత్రల మనస్తత్వాలకు అద్ధం పడుతూ, అన్ని రకాల భావోద్వేగాలను నిజాయితీగా తెరపై ఆవిష్కరింపజేసే ప్రయత్నం చేశారు.. గతంతో షేడ్ స్టూడియోస్ తమ షేడ్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌లో కనబడుటలేదు చిత్రాన్ని నిర్మించారు. ఎపుడు కొత్తవారికి అండగా ఉండే షేడ్ స్టూడియోస్ మరోకసారి నూతన నటీనటులు, సాంకేతిక బృందంతో కలిసి ఇపుడు రెండవ చిత్రంగా ఈ సగిలేటి కథను చక్కటి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో నిర్మించారు. ఈనెల 31న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయబో తున్నామని మేకర్స్ తెలిపారు.





# పళ్లనీ పట్టించుకోండి ..

అందంలో చిరునవ్వుదీ ప్రధాన పాత్రే! ఆత్మవిశ్వాసాని నవ్వు ప్రతీకే. అది సహజంగా కనిపించాలంటే దంతాలు ఆరోగ్యంగా ఉండాలి కదా? అంతేకాదు ఆరోగ్యంగా లేని నోరు ఎన్నో అనారోగ్యాలకీ దారితీస్తుంది. సంరక్షించుకోవాలా.. అయితే కొన్నింటికి వీలైనంత దూరంగా ఉండమంటున్నారు నిపుణులు. .

**పుల్లటివి:** ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ సి పండ్ల నుంచి పుష్కలంగా లభిస్తుంది. కానీ అందులో ఉండే యాసిడ్ గుణాలతోనే దంతాలకు ఇబ్బంది. ఇవి పిహెచ్ స్థాయులు తగ్గేలా చేస్తాయి. దాంతో ఎనామిల్ పొర దెబ్బతింటుంది. అలాగని తీసుకోకుండానూ ఉండలేం. కాబట్టి, వీటిని తీసుకున్నాక వెంటనే నీటితో పుక్కిలించండి. జ్యూస్‌లైతే స్ట్రాతో తాగితే పళ్లపై ప్రభావం తక్కువ.

**చల్లపదార్థాలు :** వేసవిలోనే కాదు కాలమేదైనా ఐస్‌క్రీమ్ అంటే మనసు పారేసుకుంటారు. అమ్మాయిలు. చల్లటి నీరు సరేసరి! కానీ చల్లదనం పళ్లపై దుష్ప్రభావాలు పడేలా చేయగలదు. చక్కెరలూ పళ్లకు శత్రువులే, క్యారమెల్, టాఫీ, గమ్మీలూ ఈ కోవకే చెందుతాయి. ఎప్పుడో ఒకసారి అయితే సరే తరచూ తీసుకుంటోంటే కళ్లెం వేయడమే మేలు.

**బ్రెడ్, బిస్కెట్లు :** వండుకునే ఓపిక లేకపోతే.. మన చూపు మళ్లేది బ్రెడ్, బిస్కెట్ల వైపే వీటిల్లోని కొన్ని రకాల కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారి, పళ్లకి చేటు చేస్తాయి. బ్యాక్టీరియా ఉత్పత్తికీ కారణమవుతాయి. వీలైనంత దూరంగా ఉండటమే మేలు.

**కార్బొనేటెడ్ పానీయాలు:** విందులు, స్నేహితులతో ముచ్చట్లు. ఏదైనా చేతిలో చల్లగా సోడానో కూల్‌డ్రింకో ఉండాల్సిందే. వీటిల్లోని యాసిడ్లు పళ్లలో పుచ్చు, నోటిఅనారోగ్యాలకీ కారణమవుతాయి. కాఫీ.. ఉదయాన్నే

**తలనొప్పిగా ఉన్నా..** ఏమీ తోచకపోయినా గుర్తొచ్చేది కప్పు కాఫీనే! మనసు ఉత్తేజపరిచే పానీయం దంతాలకు శత్రువే దీనిలోని కెఫిన్, చక్కెరలే కాదు. యాసిడ్ గుణాలు అన్నీ దంతసరికి చేటు చేస్తాయి. వీలైనంత తగ్గించాలి. తాగిన వెంటనే నోరు శుభ్రం చేసుకోవాలి. ❑

# క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించొచ్చు..

మిస్ ఒరెగాన్ యూఎస్ఎ అందాల పోటీల ఫలితాలు ప్రకటిస్తున్నారు! అందరూ అనుకున్నట్లు ఇంగ్లీష్ పేరు కాకుండా మంజు అనే భారతీయ పేరు వినిపించే సరికి అంతటా ఆశ్చర్యం. అంతకంటే ఆసక్తికరం.. ఆమె అంతరిక్ష శాస్త్రవేత్త కావడం. సామాజిక కార్యకర్తగానూ ఎన్నో సేవలందిస్తోందీమె.

మంజుకి నాలుగేళ్లప్పుడు బెంగళూరు నుంచి అమెరికాలోని ఒరెగాన్‌కు వచ్చి స్థిరపడింది ఆమె కుటుంబం. అమ్మ గీత, నాన్న ఫణి, వీళ్ల విత్తన పరిశోధన ల్యాబ్‌ని నిర్వహించేవారక్కడ. చిన్నతనంలో తండ్రితో కలిసి అంతరిక్ష ప్రదర్శనశాల కెళ్లినప్పుడు. కల్పనా చావ్లా కథ వింది. అప్పట్నుంచీ మంజు కలలన్నీ నింగిలోని నక్షత్రాల చుట్టే తిరిగేవి. అంతరిక్షంపై ప్రేమతో ఒరెగాన్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ చేసింది. చేస్తే నాసాలోనే ఇంటర్న్‌షిప్ చేయాలన్నది నా కల. కానీ నాసా నుంచి అనుమతి దొరకలేదు. ఒకటి కాదు వంద సార్లు దరఖాస్తు చేశాక.. సరిగ్గా వందోసారి ఒప్పుకొంది. అలబామాలోని మార్షల్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌లో పనిచేసే అవకాశం వచ్చింది. అది విజయవంతం కావడంతో నాసాకే చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో మరో నాలుగు



అంతరిక్ష పరిశోధనల్లో పనిచేసే అవకాశం వచ్చింది. ఆ అనుభవంతో వైట్‌హౌస్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ విభాగంలో పనిచేశా అనే మంజు బయో ఆస్ట్రోనాటిక్స్‌లో పిజి పూర్తి చేసింది. గతేడాది చంద్రుడిపైకి నాసా పంపిన ఆర్టెమిస్-1కు క్యాప్సుల్ డిజైన్ చేయడంలోనూ కాక్‌పిట్ రూపకల్పనలోనూ కీలకంగా పనిచేసింది. అంతరిక్షంలోకి అడుగుపెట్టడానికి కావాల్సిన శిక్షణా తీసుకుంది.

**మిస్ అమెరికా పోటీలకు...** మంజు ఆసక్తి పరిశోధనల వరకే అనుకుంటే పొరపాటు. టీనేజీ వయసు నుంచే అందాల పోటీల్లోనూ పాల్గొనేది. చాలాసార్లు ఓటమి ఎదురైంది. కానీ ఆ వైఫల్యాలకు భయపడలేదామె. ఆ పోరాటతత్వం ఫలితమే 2017లో మిస్ బెంటన్ కౌంట్ యూఎస్ఎ, మిస్ వరల్డ్ కాలిఫోర్నియా-2019 పోటీల్లో విజేతని చేశాయి. తాజాగా మిస్ ఒరెగాన్ యుఎస్ఎ2023 కిరీటాన్ని అందించాయి. ఈ ఏడాది చివర్లో జరిగే మిస్ అమెరికా-2023 పోటీలకు నుంచి పోటీ చేయడానికి అర్హతను సాధించా. ఆత్మవిశ్వాసం ఉంటే గెలుపు మనదే అవుతుందనే నమ్మకం నాది అనే మంజూ మరోవైపు సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తోంది.

**ఆపరేషన్ పీరియడ్...** కొన్ని దేశాల్లోని జైళ్లలో.. మహిళలకు నెలకు రెండు ప్యాడ్స్ మాత్రమే అందిస్తారట. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పేదపిల్లలు నెలసరి సమయంలో సరైన సదుపాయాల్లేక, ప్యాడ్స్ కొనే స్తోమతలేక చదువుకు దూరమవుతున్నారు. అందరికీ సమానవిద్య ఎలా చేరడం లేదో, నెలసరిలో అందాల్సిన మౌలిక సదుపాయాలు కూడా మహిళలందరికీ సమానంగా చేరడంలేదు. దీనిపై అందరికీ అవగాహన కలిగించాలనిపించింది. అలా 2015లో ఆపరేషన్ పీరియడ్ ప్రారంభించా. దాతల సాయంతో ప్రపంచవ్యాప్తంగా మూడులక్షల నెలసరి ఉత్పత్తు లని అందించా. ఇదింకా విస్తృతం చేయాలన్నది నా కల. నాన్న పార్కిన్‌సన్ వ్యాధికి గురై, స్పర్శ కూడా



కోల్పోయారు. పరిష్కారం కోసం వెతికితే ఆర్ట్ థెరపీ గురించి తెలిసింది. చిత్రలేఖనంతో దీని తీవ్రతను తగ్గించొచ్చని తెలిసింది. నాన్న ఈ కళతో కోలుకున్నారు. ఆ స్ఫూర్తితో 2020లో పెయింటింగ్ విత్ పార్కిన్‌సన్స్ ఎన్జీవో స్థాపించా. ఈ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఏడాదిపాటు 12 కాన్వాస్‌లున్న పెయింటింగ్ కిట్ ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఆన్‌లైన్‌లో మా వాలంటీర్లు సలహాలు, సూచనలిచ్చి పెయింటింగ్స్ వేయడంలో శిక్షణనిస్తారు. దీంతో ఏకాగ్రత పెరిగి క్రమేపీ నరాల పనితీరు మెరుగుపడుతుంది. అనే మంజు.. సిటిజన్ స్కల్ ప్రొడక్షన్స్ సిరీస్‌లో నాలుగేళ్లుగా నటిస్తోంది. 'యు కెన్ బి ఆల్ ది థింగ్స్.. యు వాంట్ టు బీ' అనే పుస్తకం రాసింది. విద్యార్థులకు స్టెమ్. అంతరిక్ష పరిశోధనలపైఉ వర్క్‌షాపుల ద్వారా అవగాహన కలిగిస్తోంది. సమయపాలన, క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించొచ్చు అంటోంది మంజు. ❑

# కొత్త బంధంలోకి అడుగిడుతోంటే..



ఒకసారి పెళ్లయ్యాక ఎన్ని ఇబ్బందులెదురైనా అతనితోనే.. అన్న తత్వం కాదిప్పటి తరానిది. అవతలి వ్యక్తితో సమస్య ఉంటే విడిపోవడానికే మొగ్గు చూపుతున్నారు. మరో వ్యక్తితో కలిసి నడవడానికి సిద్ధమవుతున్నారు. అయితే.. ఈ పొరపాట్లు చేయొద్దు అంటున్నారు నిపుణులు.

❖ గత బంధం చేదు జ్ఞాపకాలను మిగిలిస్తే.. దాన్నుంచి త్వరగా బయటపడటం కష్టం. ఇంట్లో వాళ్ల కోసమో.. సమాజం కోసమో ఒకసారి 'సరే'నన్నాక ధైర్యంగా అడుగు ముందుకు వేయండి. మునుపటి వ్యక్తితో కొత్తవారిని పోల్చడం. అనుమానించడం లాంటివి వద్దు. సందేహాలుంటే లోలోపలే మదన పడొద్దు. ఊహించుకోవద్దు. ధైర్యంగా నివృత్తి చేసుకోండి. పర్లేదు అనుకున్నాకే నిర్ణయం తీసుకోండి.

❖ రెండో పెళ్లి ఇప్పుడు సహజం అని ఎవరెన్ని చెప్పినా.. కొంచెం భిన్నంగా చూడటం ఖాయం. దీనికి మానసికంగా సిద్ధమైపోండి. తప్పు అవతలి వారిదైనా ఆ ప్రభావం ఎంతో కొంత మీమీద తప్పక ఉంటుంది. అలాగని ప్రతి ఒక్కరి చూపునీ, మాటనీ తప్పు పడుతూ కూర్చుంటే మీ మనసే గందరగోళంగా మారుతుంది. ఇలాంటివి సహజం.. పట్టించుకోవద్దు అని మీకు మీరే చెప్పుకొంటూ మనసును స్థిమితపరుచుకోండి. వారి మాటలపై కాక మీ బంధంపై దృష్టి పెట్టండి.

❖ గతం గతః ఇది పాత బంధానికీ వర్తిస్తుంది. 'వద్దు' అనుకున్నాక దాని గురించి ఆలోచించొద్దు. ఆ వ్యక్తి గురించిన ప్రస్తావనా వద్దు. బాధైనా, జ్ఞాపకమైనా అతని గురించి చర్చించొద్దు. ఎంత గొప్ప భావాలున్న వ్యక్తికైనా అది అన్నిసార్లూ మింగుడు పడదు. పాత జీవితాన్ని, మనిషినీ వదిలేశా అని నిర్ణయించుకున్నాకే కొత్త వ్యక్తిని స్వాగతించండి లేదంటే ఇద్దరికీ అశాంతే.

❖ రెండో బంధంలోకి అడుగు పెడదా మనుకోగానే ఎదుటివారిని మెప్పించాలని మిమ్మల్ని మీరు మార్చుకోవడంపై దృష్టి పెట్టొద్దు. అవతలి వ్యక్తిని గమనించండి. మీకు ఎంతవరకూ సరిపోతారో చూసుకోండి. ఎక్కడెక్కడ సర్దుకుపోవాలో అంచనా వేసుకోండి. పర్లేదు. కలిసి నడవొచ్చు అన్నాకే నిర్ణయం తీసుకోండి. దీనికి సమయం పడుతుంది. అది మీకు మీరు కచ్చితంగా ఇచ్చుకోండి. అప్పుడు తర్వాత బాధ పడాల్సిన పనుండదు. ❑

## చెలి చిట్కా

పులిహోర కోసం అన్నం వండుతున్నప్పుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది. ❑

# తరగడం తేలిక !



జ్యూసులు, సలాడ్లు.. ఇతరత్రా వంటకాల్లో అలంకరణ కోసం, రుచికోసం డ్రైఫ్రూట్స్ వాడకం బాగా పెరుగుతోంది. అయితే వీటిని సన్నగా పలుకుల్లా తరగడం అంత సులభం కాదు. చాకుతో తరగాలంటే చాలా ఓపిక ఉండాలి. ఏ మాత్రం అశ్రద్ధగా ఉన్నా వేళ్లు తెగుతాయి. మనకా కష్టం లేకుండా చేసేందుకు మచ్చిన పరికరమే డ్రైఫ్రూట్ స్లైసర్. సన్నగా గొట్టంలా ఉన్న ఈ పరికరంలో బాదం, జీడిపప్పులు వంటి వాటిని వేసి, అటూ ఇటూ తిప్పితే చాలు. సన్నని పలుకులు క్షణాల్లో సిద్ధమవుతాయి. ❑

# చినుకుల్లో పకోడీ రుచులు

వర్షంలో వేడివేడి పకోడీలు ఉంటే? ఆహా ఇంతకు మించిన కాంబినేషన్ ఏముంటుంది చెప్పండి. అలాగని ఎప్పుడూ ఒకేరకం తినలేం కదా. అందుకే కాస్త భిన్నంగా ఆలోచించి, ఇలాంటి వెరైటీ పకోడీలని ప్రయత్నించి చూడండి. రుచి, పోషకాలని సొంతం చేసుకోండి.

## వాక్కా చైనీస్ పకోడా...



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-900గ్రా. షెజువాన్ సాస్-3 చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి- చెంచా, వెల్లుల్లి పలుకులు- రెండు చెంచాలు, తరిగిన ఉల్లికాడలు-రెండు చెంచాలు, సోయాసాస్-రెండు చెంచాలు, ఉప్పు- రుచికి తగినంత, కొత్తిమీర తరుగు-పావుకప్పు, మొక్కజొన్న పిండి-అరకప్పు, మైదా-అరకప్పు, నీళ్లు-కప్పు, బేకింగ్‌సోడా-చెంచా, నూనె తగినంత.

**తయారీ :** శుభ్రం చేసిన చికెన్‌ని చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ఇలా అయితే త్వరగా వేగుతాయి. వీటికి షెజువాన్ సాస్, పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి పలుకులు, ఉల్లికాడలు తరుగు, సోయాసాస్, ఉప్పు, కొత్తిమీర వేసి కలపాలి. సమయం ఉంటే రాత్రంతా మారినేట్ చేసి పెట్టుకోవచ్చు. వేయించడానికి ముందు మొక్కజొన్నపిండి, మైదా తగినన్ని నీళ్లు వేసి కలపాలి. పకోడీలు వేయడానికి ముందు మాత్రమే బేకింగ్ సోడా వేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో చిన్నచిన్న పకోడీల్లా వేయించుకోవడమే ఎంత ఎక్కువ సేపు మారినేట్ చేసి ఉంచితే ముక్కకి ఉప్పు కారం అంతబాగా పట్టి రుచిగా ఉంటాయి.

## కార్న్‌పకోడీ..



**కావాల్సినవి :** స్వీట్‌కార్న్-రెండు కప్పులు, ఉల్లిపాయ, ఒకటి, సెనగపిండి-కప్పు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, పసుపు-పావు చెంచా, కారం-అర చెంచా, అల్లం, వెల్లుల్లి పేస్ట్-అరచెంచా, చాట్ మసాలా-పావు చెంచా, ఇంగువ-చిటికెడు, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత, నూనె-సరిపడ.

**తయారీ :** ఉడికించిన మొక్కజొన్న గింజలు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు. వీటిని మిక్సీలో కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. దీనికి సెనగపిండి, బియ్యప్పిండి, పసుపు, కారం, చాట్‌మసాలా, అల్లంవెల్లుల్లి పేస్ట్, ఇంగువ, ఉప్పు, కరివేపాకు వేసి నీళ్ల వేయకుండా ఈ మిశ్రమాన్ని కలపాలి. పచ్చగా అనిపిస్తే కాస్త సెనగపిండి కలపొచ్చు. తగినంత నూనెలో పకోడీలు వేయించుకోవడమే. ఇవి కరకరలాడుతూ చాలా రుచిగా ఉంటాయి.

## మొలకల పకోడి



**కావాల్సినవి :** మొలకొచ్చిన పెసలు-ఒకటింపావు కప్పు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, పుదీనా తరుగు-రెండు చెంచాలు, వెల్లుల్లిపేస్-పావుచెంచా, అల్లంముద్ద-పావుచెంచా, పచ్చిమిర్చి పేస్ట్-అరచెంచా, ఉప్పు, నూనె- తగినంత, కొత్తిమీర తరుగు-చెంచా, ఉల్లిపాయముక్కలు-పావుకప్పు.

**తయారీ :** పెసలని రాత్రంతా నానబెట్టి.. వస్త్రంలో మూటకడితే సాయంత్రానికి మొలకలొస్తాయి, వీటిని కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి, పుదీనా తరుగు, కొత్తిమీర తరుగు, ఉప్పు, అల్లంవెల్లుల్లి పచ్చిమిర్చి పేస్ట్, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని నీళ్ల ఎక్కువ వేయకుండాకలపాలి. తగినంత నూనెలో వేయించుకుంటే కరకరలాడే మొలకల పకోడీలు సిద్ధం.

## సోయా పకోడా..



**కావాల్సినవి :** సోయాచంక్స్ రెండు కప్పులు, నీళ్లు-2 కప్పులు, పచ్చిమిర్చి-మూడు, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు-ఐదు, కారం-2 చెంచాలు, ధనియాల పొడి-చెంచా, పసుపు-అర చెంచా, గరంమసాలా-అర చెంచా, ఉప్పు-తగినంత, చాట్‌మసాలా-చెంచా, పెరుగు-మూడు చెంచాలు, మొక్కజొన్నపిండి-మూడు చెంచాలు, మైదా-మూడు చెంచాలు, తరిగిన కొత్తిమీర-చెంచా, నూనె-వేయించడానిక సరిపడా.

**తయారీ :** ఒక పాన్‌లో రెండుకప్పుల నీళ్ల తీసుకుని సోయాచంక్స్ వేసి రెండు నిమిషాలపాటు ఉడికించుకోవాలి. చల్లారాక వడకట్టి సోయాచంక్స్‌లోని ఎక్కువగా నీళ్లని పిండేయాలి. పచ్చిమిర్చి, అల్లం, వెల్లులను వేసి కచ్చాపచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని సోయాచంక్స్‌లో వేసి, కారం, ధనియాలపొడి, పసుపు, గరంమసాలా, ఉప్పు, చాట్‌మసాలా, పెరుగు, మొక్కజొన్నపిండి, మైదా, కొత్తిమీర తరుగు వేసి బాగా కలపాలి. చివరిగా కొద్దిగా ఫుడ్‌కలర్ వేసుకోవాలి. స్టౌ వెలిగించి కడాయిలో నూనె పోసి వేడెక్కాక సోయా మిశ్రమాన్ని చిన్న చిన్న పకోడీల్లా వేసుకోవడమే. టొమాటోసాస్‌తో తింటే చాలా బాగుంటాయి.


## మెంతి పకోడీ ...



**కావాల్సినవి :** మెంతాకు-ముప్పావుకప్పు, సెనగపిండి-కప్పు, కొత్తిమీర తరుగు-పావుకప్పు, పచ్చిమిర్చి- మూడు, నిలవునా, సన్నగా తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పసుపు-పావుచెంచా, ఇంగువ -పావుచెంచా, ఉప్పు-రుచికి తగినంత, నూనె-వేయించడానికి సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో కాడల్లేకుండా తరిగిన మెంతికూర, సెనగపిండి, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయలు, పసుపు, ఇంగువ, ఉప్పు అవసరమైతే కొద్దిగా కారం వేసుకుని ఈ మిశ్రమాన్ని నీళ్ల పోసుకుంటూ మరీ జారు కాకుండా కలపాలి. స్టౌ మీద కడాయి పెట్టి నూనె పోసుకుని, వేడెక్కాక అందులో పిండిని కావాల్సిన సైజులో పకోడీల్లా వేసుకోవాలి. వీటిని గ్రీన్ చట్నీతో తింటే రుచి అదిరిపోతుంది. ❑

# దేవుడి శిక్ష నుంచి తప్పించుకోలేరు..



**'అన్యాయము చేయువాడు** ఇంకను అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగాను యుండనిమ్ము, నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము, ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది' (ప్రకటన 22:11,12). గత మేనెల మొదటివారంలో మణిపూర్‌లో ఇద్దరు మహిళలను దిగంబరంగా ఊరేగించి, వారిలో ఒక మహిళపై సామూహిత అత్యాచారానికి పాల్పడ్డారు. అడ్డొచ్చిన మహిళ తండ్రి, సహోదరుడిని సైతం హతమార్చారు. ఈ ఉదంతానికి సంబంధించిన ఒక వీడియో ఇటీవల సోషల్‌మీడియాలో రావడంతో దేశమంతా ఈ సంఘటనపై నిరసనలు జరుగుతున్నాయి. ఆ దారుణానికి పాల్పడిన వారిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వీడియో బయటికి రావడంతో నలుగురిని అరెస్టు చేసినట్లు అక్కడి పోలీసులు చెబుతున్నారు. గత మూడునెలలుగా మణిపూర్‌లో మైతీస్, కుకీస్, నాగాల మధ్య జాతుల విబేధాలతో హింసలు జరుగుతున్నాయి. ఇందులో అధికంగా నష్టపోయింది కుకీస్, నాగాలు. మైతీస్ 53శాతం ప్రజలు ఉండగా, కుకీస్, నాగాలు 40శాతం, మిగిలినవారు ముస్లిములు ఉన్నారు. నాగాలు, కుకీస్‌లు ఎస్టీలకు సంబంధించిన వారుమాత్రమేకాక వీరంతా ఇచ్చుమిచ్చు క్రైస్తవులుగా చలామణి అవుతున్నవారే. మైతీస్‌లను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మణిపూర్ కోర్టులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. దీంతో గొడవలకు ఆజ్యం పోసినట్లుగా అయ్యింది. మైతీస్‌లు కుకీలు, నాగాలపై దాడులకు పాల్పడుతూ, వారి గృహాలను, చర్చిలను తగులబెడుతున్నారు. ఇద్దరు మహిళలపై చేసిన దాడులకు ప్రపంచమే నివ్వెరపోయేలా చేసింది. సిగ్గుతో తలదించుకునే విధంగా ప్రవర్తించిన తీరు, హృదయవిదారకం. దేవుడు ఎందుచేత మౌనంగా ఉన్నాడు అని చాలామంది ప్రశ్న. దేవుడి మౌనం వెనుక గొప్ప సంకల్పం, ప్రణాళికలు ఉన్నాయి. అన్యాయస్తులు, అపవిత్రులకు ఆయన తీర్పు తీర్చనై ఉన్నాడు. ఇలాంటి దారుణాలకు పాల్పడినవారిపై ప్రతీకార చర్యలకు మనం పూనుకోకూడదు. దేశంలో చట్టాలు, న్యాయస్థానాలు ఉన్నాయి. వీటి ద్వారా పోరాడవచ్చు. అంతిమంగా దేవుడే వారికి తీర్పుతీరుస్తాడు. జాతుల అహంకారంతో విర్రవీగేవారిని దేవుడు గమనిస్తున్నాడు. 'కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:21). 'యెహోవా మనకు న్యాయాధిపతి, యెహోవా మన శాసనకర్త, యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును' (యెషయా 33:22) ఇలా చెప్పడం తేలిక, కాని భరించడం మాత్రం చాలాకష్టమే. బాధిత మహిళలకు జరిగిన అన్యాయం చాలా పెద్దది. వారిని నగ్నంగా వీధుల్లో తిప్పి, దాదాపు వందమంది పురుషులు వారిని చుట్టుముట్టి, అవమానించిన తీరు సిగ్గుచేటు. వారెంతటి మానసిక క్షోభకు గురై ఉంటారో ఊహించడం కూడా కష్టమే! తమకు అమ్మలు, అక్కచెల్లెళ్లు ఉన్నారనే వాస్తవాన్ని మర్చిపోయి, ఈ దారుణాలకు పాల్పడ్డారు. దేవుడి ఉగ్రత నుంచి ఎవరూ తప్పించుకోలేరు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# అందానికి మేలు చేసే గుడ్డు

గుడ్డు సంపూర్ణ పోషకాహారమనే విషయం మనకు తెలిసిందే. ఇందులో ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ సంపూర్ణ ఆరోగ్యానికే కాదు. అందానికీ ఎంతో మేలు చేస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు.

- గుడ్డులోని తెల్లసొనను ముఖంపై పూతలా వేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ ముఖ్యంపై వచ్చే ముడతలు, సన్నటి గీతలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది. వారంలో రెండుసార్లు ఈ పూత వేసుకోవడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.
- కళ్ల కింద వాపును తగ్గించాలంటే గుడ్డులోని తెల్లసొనతో కంటి కింది భాగాన్ని నెమ్మదిగా మర్దన చేయాలి. అలా కాసేపు ఉంచి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత అక్కడ కొబ్బరినూనె రాయాలి. ఇలా తరచూ చేయడం వల్ల కంటి కింది వాపు క్రమంగా తగ్గుతుంది.
- గుడ్డులోని తెల్లసొనలో రెండుమూడు చుక్కల టీట్రీ ఆయిల్ వేసి మొటిమలు ఉన్న ప్రాంతంలో నెమ్మదిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, వాటివల్ల వచ్చే మచ్చలు తగ్గిపోతాయి. అంతేకాదు జిడ్డు చర్మం ఉన్న వారు ఇలా చేయడం వల్ల చర్మంపై ఉడే జిడ్డు అదుపులో ఉంటుంది.
- ముందుగా గోరుమెచ్చటి నీటితో ముఖ్యం కడుక్కొని తెల్లసొన రాయాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మరంధ్రాలు శుభ్రపడతాయి. ❑

## కోహ్లీని కలిసి డిసిల్వ తల్లి భావోద్వేగం

**ట్రినిడాడ్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా కోట్లలో ఫ్యాన్స్ ఉన్నారు. కోహ్లీని చూసేందుకే ఫ్యాన్స్ ఎంతోమంది వస్తారు. వెస్టిండీస్‌లోపర్యటిస్తున్న భారత్‌జట్టులో కోహ్లీని కలిసేందుకు వెస్టిండీస్ వికెట్‌కీపర్ తల్లి వచ్చి ఒక్కసారిగా ఉబ్బితబ్బిబ్బయిపోయింది. రెండో రోజు ఆటపూర్తయిన తర్వాత భారత ఆటగాళ్లు హోటల్‌కు వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా డిలిల్వా తల్లి కోహ్లీని కలిసారు. చాలాసేపటినుంచి విరాట్‌ను కలిసేందుకు ఎదురుచూసిన ఆమె కోహ్లీనిచూడగడానే భావోద్వేగానికి లోనయింది.

వికెట్‌కీపర్ డిసిల్వ తల్లి కూడా కోహ్లీకి వీరాభిమాని. డిసిల్వ మాట్లాడుతూ మా అమ్మ విరాట్‌నుచూసేందుకు మ్యాచ్‌కు వస్తున్నానని చెప్పింది. ఒక్కసారిగా షాక్‌అయ్యానని కానీ మా అమ్మ విరాట్‌ను చూసేందుకు వస్తున్నదనిగుర్తించినట్లు డిసిల్వా చెప్పాడు. కోహ్లీ రెండో రోజు మ్యాచ్‌ముగిసిన



తర్వాత హోటల్‌కువెళుతుండగానే డీసిల్వ తల్లికనిపించింది. ఆమెను చూడగానే కోహ్లీ ఆమెను హత్తుకుని ఆత్మీయంగా మాట్లాడాడు. విరాట్‌ను హత్తుకుని డిసిల్వ తల్లి ఒకింత భావోద్వేగానికి గురయింది.

ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. తాను కోహ్లీని చూసేందుకు ఇక్కడకు వచ్చానని, ఆతడిని కలవడం ఇదే మొదటిసారి అని మంచి మనసున్న వ్యక్తి అని నా కొడుకు డిసిల్వ కూడా విరాట్‌నుంచే నేర్చుకుంటాడని ఆమె ఆకాంక్షించింది.




## డ్రాగా ముగిసిన మహిళల వన్డేసిరీస్

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌లోపర్యటిసుప్తన్న భారత మహిళల జట్టు గెలిచే మ్యాచ్‌లో బోల్తాపడింది. సిరీస్‌ను గెలిచేచోట మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో డ్రాగా ముగించింది.ఇ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేక వన్డే సిరీస్‌ను గెలవలేకపోయింది. వంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్ మూడో వన్డేలో స్వల్పలక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. చివరిలో స్వల్ప వ్యవధిలోనే వికెట్లు కోల్పోయి విజయానికి అడుగుదూరంలో నిలిచి మ్యాచ్‌ను టై చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 225 పరుగులుచేసింద.ఇఓపెనర్ ఫర్జానా హక్ 107,మరో ఓపెనర్ షమీమా సుల్తానా 52 అర్థసెంచరీతోరాణించారు. భారత బౌలర్లలో స్నేహారాణా రెండు, దేవికా వైద్య ఒక వికెట్‌తీసారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 32 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయింది. ఈదశలో స్మృతి మంధాన 59, హార్లీన్ డియోల్ 77 పరుగులతో రాణించింది. ఇద్దరూ మూడో వికెట్‌కు 107 పరుగులుజోడించారు.జట్టుస్కోరు 139 వద్ద మూడో వికెట్‌గా మందాన వెనుదిరిగింద.ఇ తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్‌కౌర్ 14పరుగులేచేసి క్రీజును వదిఇంది. అయితే టీమిండియా స్కోరు 171/4గా ఉన్న సమయంలో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. అప్పటికే భారత జట్టు విజయానికి కావాల్సింది 55 పరుగులే. అయితే వర్షం తర్వాత మ్యాచ్‌లో వరుస వికెట్లు నష్టపోయింది. తొమ్మిది ఫోర్లతో 77 పరుగులుచేసిన హార్లీన్ డియోల్ జట్టు స్కోరు 191 వద్ద రనౌట్ అయింది. ఆవెంటనే దీప్తిశర్మ కూడా పెవిలియన్ బాటపట్టింది. 46 ఓవర్లుముగిసేసరికి భారత్ 216/6తో నిలిచింద.ఇ నాలుగు వికెట్లు చేతిలో ఉండటం విజయానికి కావాల్సింది పది పరుగులేకావడం క్రీజులో జెమీమా రోడ్రిగ్స్ ఉండటంతో శిబిరం విజయంపై ధీమా ఉంది. కానీ ఈదశలో బంగ్లాదేశ్ అద్భుతంగా పుంజుకుంది. రబేయా ఖాన్‌వేసిన 47వ చివరి బంతికి అమంజోత్‌కౌర్ పది పరుగులతో ఔట్ అయింది. నహీదా అక్తర్‌వేసిన తర్వాత ఓవర్‌లో స్నేహారాణా, దేవికా వైద్య డకౌట్ అయ్యారు. మ్యాచ్ ఆతిథ్య బంగ్లాదేశ్ చేతికి వెళ్లిపోయింది. 217 పరుగులకు టీమిండియా 9 వికెట్లు నష్టపోయింది. విజయానికి మూడు పరుగులు అవసరం కాగా తొలిరెండు బంతులకు రెండు సింగిల్స్ వచ్చాయి. మూడో బంతికి మేఘనా క్యాచౌట్ కావడంతో బంగ్లాదేశ్‌చేసిన 225 పరుగులవద్దే భారత్ ఆలౌట్ అయింది. 34 పరుగుల వ్యవధిలోనే చివరికి ఆరువికెట్లు నష్టపోయింది. ఈమ్యాచ్‌ను వన్డేసిరీస్‌ను గెలిచే ఛాన్స్ వదులుకోవాల్సి వచ్చింది. సూపర్‌ఓవర్ లేకుండానే అంపైర్లు మ్యాచ్‌ను టైగా ప్రకటించారు. టి20 సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న భారత వమిళాజట్టు వన్డేసిరీస్‌ను 1-1తో డ్రాచేసుకుంది.

### ఎమర్జింగ్ ఆసియా టోర్నీలో

## పాక్ వర్సెస్ భారత్ ఫైనల్స్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియా కప్‌ఓ 2023 సెమీఫైనల్‌లో గెలిచి భారత్‌ఏజట్టు ఫైనల్‌కు వచ్చింది. ఈటోర్నీలో సెమీఫైనల్ మ్యాచ్‌తో కలిసి నాలుగు మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో యుఎఇపై ఎనిమిదివికెట్లు, రెండో మ్యాచ్‌లో నేపాల్‌పై తొమ్మిది వకిఎట్లతేడాతో గెలిచింది. లీగ్‌దశలో చివరిదైన మూడో మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింద.ఇ తాజాగా జరిగినసెమీఫైనల్‌లో బంగ్లా దేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది.ఇపుడు కొలంబో వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన బంగ్లాఏజట్టు భారత్‌ను బ్యాటింగ్‌కు పిలిచింది. గత మ్యాచ్‌లో అజేయ సెంచరీతోమెరిసిన సాయిసుదర్శన్ బ్యాటింగ్‌ను ప్రారంభించి అదే ర్యాలీ కొనసాగించలేక పోయాడు. జట్టుస్కోరు 29పరుగులవద్దనే సాయిఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ 34 పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితే తర్వాత వచ్చిన బ్యాటర్లలో కెప్టెన్‌యశ్‌ధుల్‌మినహా 667 పసరుగులు చేసాడు. ఆతడు మినహా ఎవ్వరూ రాణించలేకపోయారు. లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ జట్టు తనసత్తాఉ చూపించలేకపోయింది. 34.2 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌట్ అయింది. అర్ధసెంచరీతోరాణించిన ఏజట్టు కెప్టెన్ యశ్‌ధుల్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది.



## రీఎంట్రీకి సిద్ధమవుతున్న క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయి రికవరీ అవుతున్న కీలక ఆటగాళ్ల మెడికల్ ఫిట్‌నెస్ అప్‌డేట్‌ను బిసిసిఐ సేకరించింది. జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎల్‌రాహురల్, శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించింది.బుమ్రా, ప్రసిద్‌లు పూర్తిగా కోలుకున్నారని, బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. బెంగళూరులోని ఎన్సీయే మెడికల్ టీమ్ వీరి ఫిట్‌నెస్‌ను నిర్ధారిస్తుందని బిసిసిఐ తెలిపింది. గత ఏడాది డిసెంబరులో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ ప్రస్తుతం రికవరీ అవుతున్నాడు. 8న ఎలలుగా క్రికెట్‌కు దూరం అయిన పంత్ ఇపుడు వేగంగా కోలుకుంటున్నాడు. ఎన్సీయేలోని క్రికెట్ అకాడమీలో ఉన్న 25 ఏళ్ల పంత్ బ్యాటింగ్ వికెట్‌కీపింగ్‌చేస్తున్నట్లు తెలిపింది. ఆతని కోసం ప్రత్యేకంగా సిద్ధంచేసిన స్ట్రెన్త్, ఫ్లెక్సిబిలిటీ, రన్నింగ్‌ప్రోగ్రామ్‌ను పంత్ ఫాలో అవుతున్నాడు. ప్రపంచకప్‌నాటికి మైదానంలోకి రాగలడా అన్నదే సందేహం. ఇక పేస్ హార్స్‌గా పేరున్న బుమ్రా పూర్తిగా కోలుకున్నట్లేనని బిసిసిఐ చెపుతోంది. రోజుకు ఎనిమిదినుంచి పది ఓవర్లుప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. ఐర్లాండ్ సిరీస్‌నాటికి బుమ్రాను సిద్ధంచేయాలనిచూస్తోంది. తొడకండరాలగాయంతో ఐపిఎల్ సీజన్‌నుంచి వెళ్లిపోయిన కెఎల్‌రాహుల్ సర్జరీ తర్వాత ఇపుడు ఎన్సీయేలో ఉన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తున్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో రాహుల్ అవసరం ఎక్కువ ఉన్నందునఆతడి ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టింది. ఇక బుమ్రాతోపాటు ప్రసిద్‌కృష్ణ కూడా పూర్తిస్థాయిలో కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బౌలింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది.

## రెండోటెస్ట్ మూడోరోజు వర్షం అంతరాయం

### 352 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్‌తోజరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్‌మూడో రోజుకు వర్షం అంతరాయం కలిగించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరకుగులకు ఆలౌట్ అయింద.ఇ దీనితో ఆతిథ్య జగ్టు బ్యాటింగ్‌కు దిగింద.ఇ ఓవర్‌నైట్ స్కోరు 86/1తో మూడోరోజు ఆటను కొనసాగించింది. క్రీజులో బ్రాత్‌వైట్(37) మెకంజీ(14)పరుగులతో క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం విండీస్ 352 పరుగుల వెనుకంజలో ఉంది. ఉనద్కత్ బౌలింగ్‌లో విజృంభిస్తున్నాడు. విండీస్ బ్యాటింగ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు 20నిమిషాలు ముందుగానే లంచ్‌బ్రేక్‌ప్రకటించారు. మెకంజీ ఔట్ అయిన సమయంలోనే వర్షం రావడంతో ఆటగాళ్లు మైదానం వీడారు. ప్రస్తుతం ఆతిథ్యజట్టు రెండు వకిఎట్ల నష్టానికి 117 పరుగులుచేసింది. 321 పరుగులు వెనుకంజలో ఉంది. అరంగేట్రం మ్యాచ్‌లోనే ముకేశ్‌కు తొలి వికెట్ దక్కింది. 14 పరుగుల వ్యక్తిగత ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేస్తున్న మెకంజీ 32 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. ముకేష్ వేసిన 52వ ఓవర్‌లో నాలుగోబంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌కు క్యాచౌట్ అయ్యాడు. ముకేష్‌కుమార్ వేసిన 48వ ఓవర్ మెయిడిన్ అయింది.49వ ఓవర్‌లో సిరాజ్‌వేసిన బంతి నోబాల్ కావడంతో అదనంగా నాలుగు పరుగులొచ్చాయి.

## గరిష్టస్థాయికి బియ్యం ధరలు

**న్యూఢిల్లీ, జులై 22:** ప్రపంచంలో అతిపెద్ద బియ్యం సరఫరాదారుగా ఉన్న భారత్ పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచేందుకు ఎగుమతులను నిషేధించింది. ఈ కారణంగా ప్రపంచం లోని చాలా దేశాల్లో బియ్యం ధరలు ఆకాశాన్నంటాయి. ముఖ్యంగా అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఈ ప్రభావానికి గురయ్యాయి. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో 40శాతం వాటా కలిగి ఉన్న ఇండియా ఎగుమతులను నిలిపివేయడంతో ధరలు గరిష్టస్థాయికి చేరాయి. ఒక మెట్రిక్ టన్ను ధరలు కనిష్టంగా 50 డాలర్లు నుంచి 100 డాలర్లు ఎక్కువ ఉండవచ్చని సింగపూర్‌కు చెందిన అంతర్జాతీయ వ్యాపార సంస్థల్లో ఒక వ్యాపారి వెల్లడించారు. కాగా ఈ ధరలు ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది ముున్ముందు తెలియాల్సి ఉందని మరొకరు అభిప్రాయపడ్డారు.

బియ్యం ఎగుమతులను నిషేధించాలని భారతదేశం తీసుకున్న నిర్ణయం ప్రపంచ గోధుమ మార్కెట్‌లో బలమైన లాభాలను తీసుకువస్తోంది. ఈ కారణంగానే గోధుమ ధరలు కూడా ఈ వారంలో 10 శాతం కంటే ఎక్కువ పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలోని దాదాపు 3 మిలియన్‌ల కంటే ఎక్కువ మంది వరి మీద ఆధారపడి జీవిస్తున్నారు. సుమారు 90 శాతం నీటి ఆధారంగా పెరిగే ఈ పంట దాదాపు ఎక్కువ భాగం ఆసియా ఖండంలో ఉత్పత్తవుతుంది. ఇక ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్, కొత్త ఒప్పందాలపై సంతకం చేయడానికి ముందు ధరలను తెలుసుకోవడానికి సరఫరాదారులు వేచి ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా దేశాల్లో బియ్యం ధరలు అమాంతం పెరుగుతున్నాయి. వియాత్నం, సింగపూర్ వంటి దేశాల్లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.



## వాణిజ్యం

## నాలుగో వారంలోనూ పెరిగిన చమురు ధరలు

**న్యూఢిల్లీ, జులై 22:** చమురు ధరలు 2శాతం పెరిగి వరుసగా నాలుగో వారంలో లాభాలను నమోదు చేశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 1.8శాతం పెరిగి బ్యారెల్ 81.07 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో వారానికి 1.2శాతం లాభాన్ని నమోదు చేసింది. అయితే రాబోయే నెలల్లో చమురు సరఫరా పరంగా తీవ్ర కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రైస్ ఫ్యూచర్ గ్రూప్ విశ్లేషకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా సముద్ర కారిడార్ ఒప్పందం నుంచి రష్యా వైదొలిగినప్పటి నుంచి సరఫరా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే ఆహార ఎగుమతుల విషయంలో విపత్కర పరిస్థితులు వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ధాన్యం మార్కెట్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇది చమురు ఉత్పత్తులతో మిళితం చేయబడిన ఇథనాల్, జీవ ఇంధనాల సరఫరాను దెబ్బతీస్తుంది. రష్యా గ్రెయిన్ కారిడార్‌ను మూసివేయడం వల్ల చమురు, ఇతర వస్తువుల ఎగుమతులకు ప్రమాదాలు పెరుగుతాయని కూడా అన్నారు.




## గూగుల్ ఉద్యోగుల జీతాల జాబితా లీక్ !

**వాషింగ్టన్, జులై 22:** ప్రపంచంలో ఎక్కువ శాలరీలు అందిస్తున్న సంస్థల్లో ఒకటి గూగుల్. చాలా మందికి ఈ విషయం తెలిసే ఉంటుంది. అయితే ఇప్పుడు తాజాగా లీక్ అయిన ఒక డేటా ప్రకారం, గూగుల్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్యాకేజ్ వంటి వివరాలు వెల్లడయ్యాయి. దీని గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం. నివేదిక ప్రకారం సంస్థ తన ఉద్యోగుల సగటు వేతనం 2022లో సుమారు 2,79,802 డాలర్లు అని తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఒక్కో ఉద్యోగి సుమారు రూ.2.30 కోట్లు వేతనంగా పొందుతున్నట్లు తెలిసింది. అదే సమయంలో 2022లో గరిష్ట ప్రాథమిక జీతం 7,18,000 డాలర్లుగా ఉంది. ఇండియన్ కరెన్సీ ప్రకారం ఇది సుమారు రూ.5.90 కోట్లు. అంటే ఉద్యోగి గరిష్ట వార్షిక వేతనం సుమారు రూ.6 కోట్లు వరకు ఉంటుంది. గూగుల్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఎక్కువ జీతం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఇంజినీరింగ్ మేనేజర్, డైరెక్ట్ సేల్స్ ఇలా మొదలన వారు ఉన్నారు. ఎక్కువ శాలరీ తీసుకున్న ఉద్యోగులు ఇంజినీరింగ్ మేనేజర్ రూ.3.28 కోట్లు, ఎంటర్‌ప్రైజ్ డైరెక్ట్ సేల్స్ రూ.3.09కోట్లు, లీగల్ కార్పొరేషన్ కౌన్సిల్ రూ.2.62 కోట్లు, సేల్స్ స్ట్రాటజీ రూ.2.62 కోట్లు, యుఎక్స్ డిజైన్ రూ.2.58 కోట్లు, గవర్నమెంట్ అఫైర్స్ అండ్ పబ్లిక్ పాలసీ రూ.2.56 కోట్లు, రీసర్చ్ సైంటిస్ట్ రూ.2.53 కోట్లు, క్లౌడ్ సేల్స్ రూ.2.47కోట్లు, ప్రోగ్రాం మేనేజర్ రూ.2.46 కోట్లుగా ఉన్నాయి.




## భారత్ కంపెనీల్లో తగ్గిన పిఇ పెట్టుబడులు

**ముంబై, జులై 22:** భారత్ కంపెనీల్లో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ కేపిటల్ పెట్టుబడులు (పిఇ, విసి) ప్రస్తుత యేడాది తొలి ఆరు నెలల్లో 23శాతం మేర తగ్గి 27.5 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. విలువపరంగా చూస్తే గతేడాది ద్వితీయ ఆరు నెలల కాలంలోని పెట్టుబడులు 20.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే 33శాతం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది తొలి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడులు 35.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వివరాలను పరిశ్రమ మండలి అయిన ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేటివ్ కేపిటల్ అసోసియేషన్ (ఐవిసిఎ), కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా విడుదల చేశాయి. ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడుల లావాదేవీలు క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే సంఖ్యాపరంగా 44 శాతం తగ్గాయి. మొత్తం 427 లావాదేవీలు నమోదయ్యాయి. మొత్తం మీద పిఇ, విసి పెట్టుబడుల ధోరణి సానుకూలంగానే ఉందని, ముఖ్యంగా స్టార్టప్‌ల్లోకి పెట్టుబడులు తగ్గినట్లు ఇవై పార్ట్‌నర్ వివేక్ సోని తెలిపారు. పిఇ, విసి సంస్థలు ఈయేడాది ఆరు నెలల్లో 10.2 బిలియన్ డాలర్లను సమీకరించాయి. ఇది రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులకు మద్దతుగా నిలుస్తుందని ఈ నివేదిక తెలిపింది. నెలవారీగా చూస్తే పిఇ, విసి పెట్టుబడుల విలువ జూన్‌లో 3.1బిలియన్ డాలర్లుగా ఉందని, మే నెలతో పోలిస్తే 9 శాతం తక్కువని పేర్కొంది.





## ఇన్ఫోసిస్‌పై జీతాలు, లేఆఫ్‌ల ఎఫెక్ట్!

**ముంబై, జులై 22:** కరోనా మహమ్మారి భారతదేశంలో వ్యాపించినప్పటి నుంచి ఐటి పరిశ్రమ ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంది. ఈ ప్రభావం ఇప్పటికి కూడా అలాగే ఉండడం విశేషం. కొన్ని కంపెనీలు ఇప్పటికీ తమ ఉద్యోగుల వేతనాలను పెంచకపోగా, మరికొన్ని సంస్థలు ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. తాజాగా 'ఇన్ఫోసిస్' ఈ ఆర్థిక సంవత్సరం త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఇందులో చాలా మంది ఎంప్లాయీస్ సంస్థను వీడి వెళ్లినట్లు తెలిసింది. నిజానికి కరోనా తగ్గుముఖం పట్టిన తర్వాత ఐటి సంస్థలు కొంత ఊపిరి పీల్చుకోగలుగుతున్నాయి. ఈ కారణంగానే స్వల్ప లాభాలను పొందగలుగుతున్నాయి. ఇన్ఫోసిస్ నికర లాభం, ఆదాయం వంటివి మునుపటి కంటే కూడా కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ 2023 ఏప్రిల్-జూన్ సమయంలో ఏకంగా 6.940 మంది ఉద్యోగులు కంపెనీ నుంచి వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. కాగా ప్రస్తుతం సంస్థలో 3,36,294 మంది ఉన్నట్లు తెలిసింది.

## 30 బీమా కంపెనీలపై ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ దర్యాప్తు

**న్యూఢిల్లీ, జులై 22:** ఇటీవల గుజరాత్‌లో బయటపడిన జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో వేలాదిమంది అక్రమంగా ఐటి రిఫండ్ పొందినట్లు ఆదాయ శాఖ అధికారులు గుర్తించారు. తాజాగా మరో భారీ పన్ను ఎగవేతను గుర్తించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) ప్రకటించింది. దేశంలో ఆపరేట్ చేయపడుతున్న 30 బీమా కంపెనీలపై డిజిజిఐ విచారణ జరుపుతోంది. వాటిలో 15 సంస్థల్లో ఇప్పటికే దర్యాప్తు పూర్తిచేసింది. అయితే ఇటీవల వరకు జరిపిన ఇన్వెస్టిగేషన్లో దాదాపు 3,500 కోట్ల మేర ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ వ్యత్యాసాన్ని గుర్తించినట్లు పేర్కొంది. మిగిలిన 15 కంపెనీలకు నోటీసులు పంపే పనిలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ సహా 15 కంపెనీలు 2,350 కోట్లు జిఎస్‌టి ఎగవేసినట్లు నివేదించింది. వీటి నుంచి 700 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది. ఈ అవకతవకల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థలు కూడా ఉన్నట్లు పేర్కొంది. అయితే వాటి పేరును మాత్రం వెల్లడించలేదు. జిఎస్‌టి ఎగవేత విషయంలో దాదాపు 6 ఆన్‌లైన్ గేమ్ కంపెనీలపైన విచారణ జరుగుతున్నట్లు డిజిజిఐ అధికారి ఒకరు తెలిపారు. ఇవికాక ఇప్పటివరకు సుమారు 11,140 అక్రమ జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ గుర్తించినట్లు, వాటిపై చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. మొత్తం 60వేల




ఎంటిటిలకు ఈ స్కాంలో భాగమైనట్లు చెప్పారు. తమ దర్యాప్తులో 15వేల కోట్ల బోగస్ క్లెయిమ్స్ కూడా గుర్తించినట్లు పేర్కొన్నారు.

## రెండేళ్లలో ఇథనాల్ కలిసిన పెట్రోల్: ప్రధాని



**గోవా, జులై 22:** భారత్ ఈ యేడాది నుంచి 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను విడుదల చేయడం ప్రారంభించిందని, 2025 నాటికి దేశం మొత్తానికి అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యం అని ప్రధాని నరేంద్రమోడీ శనివారం తెలిపారు. గోవాలో జరిగిన జి20 ఎనర్జీ మినిస్టీరియల్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. సాంకేతిక అంతరాలను తగ్గించి, ఇంధన భద్రతను ప్రోత్సహించడంతో పాటు సరఫరా మార్గాలను మరింత మెరుగుపరచాలని మోడీ అన్నారు. గత 9 సంవత్సరాలలో 190 మిలియన్లకు పైగా కుటుంబాలను ఎల్‌పిజితో అనుసంధానం చేశాము. 2015లో ఎల్‌ఇడి లైట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశాం. సౌర, పవన విద్యుత్‌లో గ్లోబల్ లీడర్‌గా భారతదేశం ఉంది అని ప్రధాని మోడీ అన్నారు. ఈ నెల ప్రారంభంలో కేంద్ర పెట్రోలియం మంత్రి హార్‌దీప్ సింగ్ పూరి కూడా 2025 నాటికి దేశం మొత్తం ఈ20 పెట్రోల్‌ను రిటైల్ చేసే ప్రత్యేక ఇంధన స్టేషన్‌లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ20 ఇంధనం అనేది పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలిగి ఉండే మిశ్రమం. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం 2013-14లో 1.53 శాతం నుంచి మార్చి 2023 నాటికి 11.2 శాతానికి పెరిగిందని హార్‌దీప్ సింగ్ అన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.